REGD No. H 18 విడిప్రతి 0-25 పై. 29-7-66 శుక్రవారం

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 30

శుభాకాంక్షలు



పదవుల్లో వున్నవ్యక్తులంటే దేశవ్యాప్తు జన్మదినోత్సవాల పండిలి జరిగితే సంతో షిస్తాము మేము. కాని అవి అధికారంలో వున్నవారికే జరుగుతాయి. అవ్యాసు నవహోషించకుండా వుండలేము. ఏ. సి. కి మంత్రిగానే జన్మదినోత్సవం జరిగింది. అప్పుడు వారిని అభినందించాము. ఇప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి 58-వ జన్మదినోత్సవం జరుగుతున్నది. ఈ సందర్భంలో వారికి మా శుభాకాంక్షలు అందజేస్తున్నాము; వారి అభ్యున్నతిని ఆకాంక్షిస్తున్నాము.

"మీ అందరికీ పిచ్చి ఎక్కిందా ఏమి!"

-తనను కలసుకున్న ఏ. సి. తో కామరాజ్ చిరాకు

ఏ.సి.ముఖ్యమంత్రిని చిక్కులపాల్జేస్తున్నాడటనే!

-మాజీ మంత్రిద్వయంతో ప్రధాని ఇందిరమ్మ



మనరాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల తగవులాట తీరిపోక రావణాసురుని కాష్టంవలె రాజుతూ వుండడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గమే కారణమని భావించవలసి వస్తున్నది.

ఢిల్లీ వెళ్లి వచ్చిన ముఖ్యమంత్రిగారు తిరుగుబాటుదారు మంత్రుల ముఖ్యమైన శాఖలను తొలగించినందున తమనేమాత్రం మందలించకపోగా పూర్తిగా తమని సమర్థిస్తున్నారనీ, ఈ మంత్రులు తమ పదవుల్లో వుండదలుచుకొనకపోతే రాజీనామా పెట్టవచ్చుననీ, పెడితే ఆమోదిస్తామనీ, రాజీనామాలివ్వదలిస్తే కాదనేవారెవరూ లేరనీ, ప్రకటించారు.

ఆ తరువాత ఢిల్లీ వెళ్లి తిరిగివచ్చిన ఏ. సి. సుబ్బారెడ్డి, పిడతల రంగారెడ్డి, పట్టాభిరామారావుగారలేమో కాంగ్రెస్ అధ్యక్షుడు "తొందరపడి పరిస్థితులను విషమింపచేయకండి," అని సలహానిచ్చినందుననే రాజీనామాలివ్వలేదని చెబుతున్నారు.



ఇందులో ఎవరు నిజంచెబుతున్నారో, దాస్తున్నారో దేవునికే ఎరుక. ఒక విషయంమాత్రం స్పష్టం. అధిష్ఠానవర్గం అంటే ప్రధానంగా ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు-రాష్ట్రముఠా తగాయిదాల్లో ఎవరినో ఒకరిని సమర్థిస్తారను కోవడం, తమ మనోగత భావాలను బహిర్గతం చేస్తారను కోవడం శుద్ధతప్పు.

ప్రధానమంత్రి, కామరాజ్‌గారు ఇలా తటస్థంగా వుంటారని భావించిన తర్వాత కాంగ్రెస్ కార్యవర్గంలోను, కేంద్ర ఎన్నికల సంఘంలోను ఎప్పుడైనా చర్చవచ్చినప్పుడు ఎవరిది పైచేయి అవుతుందని ఆలోచిస్తే సంజీవరెడ్డికే అనుకూలమైన వాతావరణ ముంటుందనుకోవచ్చును. ఎస్. కె. పాటిల్, అతుల్యఘోష్, వై. బి. చవాన్ ప్రభృతులు ఆయన్నే సమర్థిస్తారు. అలాగే నిజలింగప్పగారుకూడా. పోతే మొరార్జీదేశాయి, సి. బి. గుప్త కొంత బ్రహ్మానందరెడ్డికి అనుకూలంగా వుండవచ్చును. అలాంటప్పుడు ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంతవరకు తటస్థంగా వుంటారనేది ప్రశ్నగా మిగులుతుంది. ఐతే బ్రహ్మానందరెడ్డికి రాష్ట్రకాంగ్రెస్‌లో బలమున్నంతకాలం ఎవరినీ అంతగా లెక్క చేయవలసిన అవసరముండదు.



సయోధ్యయుల రాయబారత్రయం ఏ. సి., పిడతల రంగారెడ్డి, పట్టాభిరామారావు.

ఈ విషయం బ్రహ్మానందరెడ్డికి బాగా తెలుసు. అలాగే సంజీవరెడ్డి ప్రభృతులకు కూడా తెలుసు. అందుకే ప్రదేశ్ ఎన్నికల సంఘంలోనికాలీస్థానాన్ని ఆక్రమించుకోవడానికి ఉభయవర్గాలు ఘర్షణపడుతున్నాయి. ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని సంజీవరెడ్డి వర్గం కోరుతున్నా, పోటీ జరిగి తాము నెగ్గాలనే వారి అభిలాష కూడా బ్రహ్మానందరెడ్డి వర్గం పోటీనే కాంక్షిస్తూవుండడంలో ఆశ్చర్యమేలేదుకదా.

అగ్రనాయకుల వైఖరిగూర్చి ఎవరేమి చెబుతున్నప్పటికీ, ఆంధ్ర కాంగ్రెస్‌లో పుట్టిన ముసలం ఢిల్లీలో ఎవరికీ సంతోషాన్ని కలిగించలేదని తటస్థవర్గాలద్వారా అందుతున్న సమాచారం. ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి ఏమీ చేయవద్దని తానిచ్చిన సలహాను పాటించనందుకు ముఖ్యమంత్రిపట్ల కామరాజ్‌కు ఆగ్రహం కాకపోయినా అసంతృప్తిమాత్రం కలిగిందని చెప్పవచ్చును. అందుకే "ఏ. సి."ఆయన దగ్గరకువెళ్ళి కొన్ని ఉత్తరాలు (రాజీనామాలు?) ఇస్తూవుంటే- మీ అందరికి పిచ్చిఎక్కిందాఏమి అని ఆకాగితాలు విప్పి కూడా చూడక తిరిగి యిచ్చేశారనీ, "నేను తిరిగివచ్చినతరువాత యీ విషయాన్నంతా పరిశీలిస్తా"నని చెప్పారనీ తెలుస్తున్నది. పట్టాభిరామారావు, పిడతల రంగారెడ్డి, ప్రధానమంత్రిని కలుసుకున్నప్పుడు, "ఏ. సి." ముఖ్యమంత్రిని యిబ్బందుల పాల్జేస్తున్నాడటనే అన్నారట. దానినిబట్టి "ఏ. సి." ప్రవర్తనపట్ల ప్రధానంగా ముఖ్యమంత్రి ఫిర్యాదు చేశారని భావిస్తున్నారు. ఐతే ఆయన "ఏ. సి." కంటే నూకల వారినే అధికంగా అవమానించజూశారు. "ఏ. సి." స్వాధీనంలోనున్న రెండు ముఖ్యమైన శాఖల్లో ఒకదాన్నే తొలగిస్తే, నూకలవారినుండి రెవెన్యూ, వాణిజ్య పన్నులు, రెంటినీ తొలగించారు.

అధికార దుర్వినియోగం జరగకుండా నిరోధించడానికే శాఖల పునర్విభజన చేస్తున్నామని ముఖ్యమంత్రి చేసినప్రకటన తిరుగుబాటు మంత్రులను బాధించింది. "ఏ. సి.", "నూకల" ఇద్దరుకూడా గత నాలుగైదు నెలలనుంచి ఏముఖ్యమైన విషయం పైనను తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చక వాటిని ముఖ్యమంత్రి నిర్ణయానికే వదిలివేస్తూ వచ్చామని చెప్పారు. విభేదాలు ఏర్పడిన ఈ కాలంలోనేకాక అంతకు పూర్వం కూడా తమ శాఖల్లో ఏమైనా అవకతవకలు జరిగివుంటే, యాలు తీసుకోవడం మానేసి ఆనంద నిలయంవైపు జూస్తున్నారు. ఎంతశ్రమించగలిగినా మానవమాత్రుల శక్తి సమర్థతలకు పరిమితి వుంటుందని వేరే చెప్పనక్కరలేదు. పైగా ముఖ్యమంత్రివర్గంలో ఒక బ్రహ్మానందరెడ్డిగారే రాష్ట్రమంతా అన్ని వర్గాలవారితోను కాంగ్రెస్ వాదులతోను దీర్ఘ పరిచయం కలవారు కావడంవల్ల, వారిని తమ వైపుకు త్రిప్పుకునే కార్యభారాన్ని ఆయనే వహించగలరు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సమావేశం రెండుమూడు వారాల్లో జరగక తప్పదు.

ప్రదేశ్‌కాంగ్రెస్ ఎన్నికలలో ఉభయ వర్గాల భవిష్యత్తును నిర్ణయించేవి శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి

ముఖ్యంగా అవినీతికి పాల్పడిన ఉద్యోగుల విషయంలో, వాటికి బాధ్యతపూర్తిగా ముఖ్యమంత్రిదేనని వీరు చెబుతున్నారు. ఏమైనా ప్రదేశ్ కాంగ్రెస్‌లో బలాన్ని చేకూర్చుకొనడానికి ప్రస్తుతం జరుగుతున్న అధికార దుర్వినియోగం ఏమంత తక్కువ కాదనికూడా వారుచెబుతున్నారు. ఇందులో కొంత నిజంలేకపోలేదు. ముఖ్యమంత్రి నివాసంలో అదివరకు కనిపించని కాంగ్రెసు వాదులు పలువురు కనిపిస్తున్నారు. వీరిలో పలువురికి పూర్వం ఇంటర్‌వ్యూ లభించడం దుస్తరంగా వుండేది. ఇప్పుడా దుస్థితిలేదు. సమయం వచ్చిందికదా అని ప్రతి కాంగ్రెసువాది తన ప్రయోజనాలను సాధించుకో జూస్తున్నారు. వీరి పనులకు సంబంధించిన ఫైళ్ళు ఈరోజుల్లో సెక్రెటరియేటులో కదులుతున్నాయి. ఉన్నతాధికార్లుకూడా ఈ వాతావరణాన్నిజూసి నిర్ణ తేదీ నిర్ణయించడంలో జాగుచేస్తున్నారు అధికార వర్గంవారు. వెంటనే తేదీ నిర్ణయించమని తిరుగుబాటు వర్గం కోరడంలేదు. అంటే ఇరువురికికూడా తమ మెజారిటీపట్ల కొంతైనా అనుమానమున్నట్లు భావించవచ్చును.

ఉభయవర్గాలవారు ప్రదేశ్ కాంగ్రెస్‌లో జిల్లాల వారీగా తమ బలాబలాలు ఈ విధంగా ఉన్నాయని చెబుతున్నారు:-

జిల్లా	మొత్తం సభ్యులు	సంజీవ రెడ్డి వర్గం	ముఖ్య మంత్రి వర్గం
శ్రీకాకుళం	18	15	15
విశాఖపట్టణం	21	20	12
తూర్పుగోదావరి	22	19	15
పశ్చిమగోదావరి	17	14	15
కృష్ణా	20	13	12

—తరువాయి 7 వ పేజీలో

హైదరాబాదులేఖ

One Pair
is enough
for
World Tour

Terylen Banian
Terylen Drawer

available at

City Dress Home
Trunk Road
NELLORE.

PHONE : 444.

★ జమీన్ రైతు ★

శ్రీ పరాభవ అధిక శ్రావణ శుద్ధ ద్వాదశి ✱ శుక్రవారం 29-7-1966

పార్లమెంటులో అరాజకం

ప్రతిపక్షాలవారు – ముఖ్యంగా సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ వారు–పార్లమెంటును అరాజకంపాలు చేస్తున్నారు. వారి వ్యవహారం మరీ శృతి మించిపోతున్నది. దీనికి వెంటనే తగిన చికిత్స చేయకుంటే దేశప్రతిష్ఠ అడుగంటి పోతుంది.

పార్లమెంటు సమావేశం మొదటిరోజు, రెండవరోజుకూడా వీరి ప్రతిఘటనవల్ల జరగడానికి వీలులేకుండా పోయిందంటే, అల్లరిపాలై పోయిందంటే, ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్న ప్రతిఒక్కరికి ఖేదాన్ని కల్గిస్తుంది. పార్లమెంటులో అత్యధిక సంఖ్యాకులు; ఈ కొద్దిమంది అల్లరిచేష్టలకు, విపరీత ధోరణులకు తల ఒగ్గవలసిందేనా? పార్లమెంటు కార్యకలాపాలన్నీ ఆగిపోవలసిందేనా? వీరి ఆటలు ఎంతకాలమైనా ఇట్లనే కొనసాగవలసిందేనా?

మంత్రులనసలే గౌరవించరు; కడకు స్పీకరునుకూడా ధిక్కరించే విపరీత ధోరణికి ప్రతిపక్షాలవారు ఒడిగడుతున్నారు. తమ తీర్మానం అనుమతించకుంటే, అసలు పార్లమెంటే జరగకూడదనే మనస్తత్వం వీరిలో పెంపొందిపోయింది. తాము తలచుకుంటే ఏమైనా చేయగలమనే ధైర్యం వారిలో గట్టిగా ఏర్పడింది. లేకుంటే, పార్లమెంటులో కాల్పులుజరగనిదే బయటకుగెంటలేరని ఒకసభ్యుడు బెదరిస్తాడా? రక్తప్రవాహం జరుగుతుందని హెచ్చరించుటకు సాహసిస్తాడా? కొద్దిమంది దౌర్జన్యధోరణులకు, అధికసంఖ్యాకులు నష్టపడాలనేది ప్రజాస్వామ్య సూత్రానికి విరుద్ధం. మన రాజ్యాంగానికి ప్రాణప్రదంగా యెంచుకున్న ఆ సూత్రానికి భంగపాటు కలిగినపుడు, ఆ ప్రమాదాన్నుండి కాపాడుటకు ప్రభుత్వం తీవ్ర చర్యలుతీసుకోవడం అవసరం. అందులో మొగమోటాలకు, తటపటాయింపులకు, సందేహాలకు, లొంగుబాటులకు అస్కారమేలేదు. ఉపేక్షించవదగని, ఆలస్యం చేయదగని విషయమిది.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సమ్మె పార్లమెంటులో ప్రతిపక్షీయుల రభసకంతా కారణం. దానిమీద ప్రతిపాదించిన తీర్మానాన్ని స్పీకరు అనుమతించక పోవడం వారి కోపోద్రిక్తతకు హేతువు. ఆర్థిక విషయాలమీద చర్చకంటే, అవిశ్వాస తీర్మానంమీద చర్చ ముందు కొనసాగాలని ప్రతిపక్షీయుల పట్టుదల. దానికొరకు మరొక తిరుగుబాటు. ఈ విధంగా పార్లమెంటు, రాజ్యసభలలో ప్రభుత్వాన్ని, సభాధ్యక్షులను, అధికసంఖ్యాక సభ్యులను నోరు ఎత్తనివ్వకుండా, విశృంఖల విహారంచేశారు; గందరగోళం వట్టించారు; నినాదాలకు గురియైనారు; మెడబెట్టి గెంటించుకున్నారు. ఇది వారికీ గౌరవప్రదంగా లేదు; పార్లమెంటుకూ మర్యాదగాలేదు; దేశానికీ ప్రతిష్ఠాకరంగాలేదు. అందరికీ న్యూనత కల్గించే అల్లరి పనులు ఇవి!

పార్లమెంటులో ఏ విషయమైనా చర్చించే హక్కు సభ్యులకున్నది. ఆ హక్కును ఎవ్వరూ సవాల్ చేయరు; దాన్ని తగ్గించదాలని యెవ్వరూ కోరరు. కాని ఆ హక్కును ఈ విధంగా దుర్వినియోగం చేస్తేమాత్రం ప్రజలు సహించలేరు. ప్రతిపక్షీయులకు బయట బలం లేదు. తమ విధానాలతో, సేవతో ప్రజాభిమానం సంపాదించుకోలేక పోతున్నారు. ఆ లోటును పార్లమెంటులో, శాసనసభల్లో ఇలాంటి అల్లరి వ్యవహారం ద్వారా, అరాజకచర్యలద్వారా పూడ్చుకో చూస్తున్నారా అనిపిస్తుంది. లేకుంటే సభ్యతను, సాంప్రదాయాన్ని, పార్లమెంటరీ సూత్రాలను ఇంత నగ్నంగా చెరపడతారా అనికూడా అనిపిస్తుంది. ఇలాంటి చర్యలద్వారా ప్రజాభిమానాన్ని పొందగలమని వారు భావిస్తే, అది శుద్ధ పొరపాటని హెచ్చరిస్తున్నాము. ప్రశాంతంగా, సౌమ్యంగా, సభ్యతగా, నిర్మాణాత్మకంగా, ప్రభుత్వ తప్పులను, పరిపాలనలోని లోటుపాట్లను పరిశీలిస్తే, చర్చిస్తే, విమర్శిస్తే అది ప్రజలదృష్టిని ఆకర్షించగలదని, సానుభూతిని కల్గించగలదని తెలియచెప్తున్నాము. ప్రజల ఓటును, ప్రజల విశ్వాసాన్ని ఈవిధంగా దుర్వినియోగం చేయవద్దని మాత్రం విజ్ఞప్తిచేస్తున్నాము.

అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించైనా పార్లమెంటులోకాని, శాసనసభల్లోకాని ఇలాంటి అసభ్య సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అల్లరిచేసేవారికి, సభాపతులను ధిక్కరించేవారిని, సభామర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించేవారిని సభ్యులుగా అనర్హులనుచేసే నిబంధనేదైనా వుండడంకూడా అవసరమని భావిస్తున్నాము. శాసనసభల్లో యిలాంటి ప్రవృత్తులను యికమాత్రం సహించకూడదు. అసలు చీటికిమాటికి ఏదో సాకుతో పదిమంది కూడాలేని ప్రతిపక్షీయులు, అత్యధిక సంఖ్యాకబలంగలిగిన ప్రభుత్వంమీద అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించేపద్ధతికి స్వస్తిచెరగడంకూడాఅవసరమనిపిస్తుంది. మేమీమాటలు శాసనసభలపట్ల, శాసనకర్తలపట్ల, వారి హక్కు అధికారాలపట్ల పరిపూర్ణగౌరవంతోనే వెలిబుస్తున్నాము.

— —

పెనాల్టీలు రద్దు – ముఖ్యమంత్రి చర్య

అనుమతిలేకుండా సాగుకు నీరు తీసుకున్నందుకు విధించబడిన పెనాల్టీలను రద్దుచేస్తూ ముఖ్యమంత్రి వుత్తరువుచేసినట్లు వార్తలువచ్చాయి. కాని ఆ వుత్తరువు ఇంకా జిల్లాలన్నాయికిరాలేదు.

పత్రికల వార్తలనుబట్టి, ఈ రద్దు అన్నిరకాల పెనాల్టీలకు వర్తించేట్లున్నది అంటే అన్ని పోరంబోకులు, చెరువు తట్టుభూములసాగుకు విధించబడిన పెనాల్టీలు; అనుమతిలేకుండావేసిన రెండవకారుపై విధించబడిన పెనాల్టీలు; బహుశా తీర్వాజాస్తిభూములపై విధించబడినవి ఇందులో చేరవచ్చు. ఉత్తరువులు రానిదే, ఈ రద్దు ఏఏ తరగతివాటికి వర్తించేది ఖచ్చితంగాచెప్పలేము.

ఈ పెనాల్టీలది పెద్దగొడవ. పోరంబోకులసాగు పేదవారికి సంబంధించినది. ఇందులో ఆక్షేపణీయమైన భూములుంటాయి, ఆక్షేపణలేనివీ వుంటాయి. చెరువు గర్భపుభూములు ఆక్షేపణీయమైనవి. కాని భూమిలేని పేదవారికి దొరికేది ఇలాంటివే. ఇతర పోరంబోకులు, అనాదీనాలు సాధ్యమైనంతవరకు పొలంగలిగినరైతులు వగైరాల స్వాధీనంలో వుంటాయి.

చెరువుగర్భపు భూములు, అందులో ఎఫ్. టి. ఎల్. కు లోపలవుండే భూముల సాగు క్రమతోకూడినది, ఫలితం చేతికందేవరకు నమ్మకంలేనిది. అయినా భూమిలేని హరిజనాది వ్యవసాయకూలీ వర్గాలు వీటిని సాగుచేస్తుంటారు. వీటిమీదనే పెనాల్టీలు విధింపబడినవి. మామూలు శిస్తుకు ఐదురెట్లు, పదిరెట్లు కూడా విధింపబడిన సందర్భాలున్నవి. ఎకరాకు వంద, రెండు వందల రూపాయల అపరాధంకూడా వేయబడిన సాధ్యత్యాలున్నవి. అపరాధాలు విధించడమే కాని, వాటిని కట్టేవారుకాని, కట్టగలిగే వారుకాని, వసూలు చేయకలిగినవారు కానిలేరు. డిమాండు మొత్తం పెద్దదిగా కనపడడానికి, వసూలుకాక రివిన్యూ అధికార్లను వేదనపెట్టడానికితప్ప ఈ పెనాల్టీలు ఆక్షేపణీయమైన సాగును అరికట్టలేకున్నవి. ప్రభుత్వానికి మామూలు శిస్తును కూడా సంపాదించలేకున్నవి. పైగా వీటివల్ల ప్రభుత్వానికొస్తున్న ఆదాయం పేద వ్యవసాయకూలీల అసంతృప్తి, కమ్యూనిస్టులకు స్థానం. ఈ పరిస్థితుల్లో పెనాల్టీలను రద్దుచేసినందువల్ల ఎవ్వరికీ ఎలాంటినష్టమూ వాటిల్లదు. ఇలాంటి పెనాల్టీల బకాయిలు నెల్లూరు, కోవూరు తాలూకాల్లోనే కొన్ని లక్షల రూపాయలుండవచ్చు. ఈ పెనాల్టీలను రద్దుచేస్తే వీటిని వసూలు చేయలేక తమ కాలాన్నంతా వ్యర్థం చేసుకుంటున్న రివిన్యూ అధికార్లు అందరికంటే ఎక్కువగా సంతోషిస్తారు.

ఇక అనుమతి లేకుండా సాగుచేసినందుకు రెండవకారుపై విధింపబడిన పెనాల్టీలున్నవి. ఇదీ మరీ అక్రమం. ప్రభుత్వ అధికాహారోత్పత్తి విధానానికి విరుద్ధం. రైతు తంటాలుపడి నీరుపెట్టుకొనిపండిస్తే దానిపై అపరాధం విధించడం తెలిస్తే, మనం ఆహారధాన్యాలకొరకు దేబిరించే దేశాలు నవ్వుతాయి. మామూలుకంటే ఎక్కువగా పండించినందుకు ప్రశంసాపత్రాలు బహూకరించవలసిందిపోయి, పెనాల్టీలు విధించడం ఘోరంగా వుంటుంది. ప్రభుత్వం అస్తవ్యస్తమైన యీ విధానాన్ని విడనాడాలె. బ్రిటిష్ ప్రభుత్వపు రివిన్యూ కోడులు, రూలులు;పాతకాలపు మనస్తత్వాన్ని పీడనం అధికార్ల సలహాలు, సూచనలతో కాకుండా; స్వతంత్ర భారతదేశపు వాతావరణంలో, అధికోత్పత్తి అవసరదృష్ట్యా యిలాంటి నిబంధనలు రూపొందించబడాలె, తదనుగుణంగా అమలు జరపబడాలె. కొత్తసీసాలో పాతసారాయివలె, స్వతంత్ర ప్రభుత్వాలు పాత పాలనా పద్ధతులను వీడకుంటే ప్రయోజనంలేదు.

రివిన్యూశాఖ తీసుకున్నవెంటనే పెనాల్టీలను రద్దుచేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని అభినందిస్తున్నాము. ఇందుకు కృషిచేసిన రైతు పక్షపాతి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడైన శ్రీ తిమ్మారెడ్డినికూడా ప్రశంసిస్తున్నాము. ఈ ఉత్తరువులు వెంటనే అమలు జరిగేటట్లు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము. — —

ఈవారం విశేషాలు

ఏమిటో మన వాళ్లు చేసే పనుల-విందులు తినే వళ్లు తగలకపోతుంది! గత సంవత్సరపుటి టీట్లపేకల దిగుమతికోసం 53 లక్షల విదేశీమారకద్రవ్యం ఖర్చు చేయబడిందట. అంతేకాదు, వందకోట్ల విదేశీమారక ద్రవ్యానికి సంబంధించిన సరి అయిన లెక్కగట్టామే యింతదాక లభించలేదట! ఈ విషయాన్ని సంతానం కమిటీలోని కాంగ్రెస్ సభ్యులొకరు సాక్షాత్తు పార్లమెంటులో చెప్పారు. మన విదేశీ మారక ద్రవ్యపు నిలువలు తరిగిపోతూ దివాలా తీస్తున్నాయహో–అని నానా పెడబొబ్బలు యేస్తే యీ తరుణంలో యిట్లాంటి వినోద, విలాస, జూద వస్తువులమీదనా మనం ఖర్చుచేయాల్సింది!

, , ,

రూపాయ మారకపు విలువ తగ్గింపు అనంతరం దేశంలో టోకుధరల 'ఇండెక్సు' నూటికి 7 వంతులు పెరిగిందని రిజర్వు బ్యాంకువారి నివేదికలు చెప్తున్నాయి. రూపాయవిలువ తగ్గింపుకు 8 రోజుల ముందు, అంటే మే 29 తేదిన యీ ధరల సూచి 181 పాయింట్లువుంటే అదిప్పుడు 188 పాయింట్లున్నదట. మరి మొన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి ప్రభుత్వం యిచ్చిన లెక్కలుచూస్తే, కాతంమాత్రమే పెరిగినట్లు కనబడుతుంది. ఏది నమ్మాలి? నిత్యజీవిత లోసామాన్యునిఅనుభవంచెప్పే దేమిటంటే యీరెండు అంకెలకంటే ధరలు యింకా యెక్కువ పెరిగాయనేది!

, , ,

పార్లమెంటు వర్షఋతువు సమావేశం ప్రారంభమైంది. అనేక దీకాటులమధ్య–ఆర్థికసంక్షోభం, ఆహారసమస్య, నాలుగో ప్రణాళిక అనిశ్చిత ఆర్థికమదింపులు, రూపాయ విలువతగ్గింపు – ఇన్ని చీకాకు కల్గించే సమస్యలమధ్య పార్లమెంటు సమావేశం కొనసాగుతున్నది. త్వరలో ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. ప్రతిపక్షీయుల ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తూ చర్చలలో నానా గలభాకల్గిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. దాదాపు పన్నెండుమందిసభ్యులు పార్లమెంటునుంచి గెంటివేయబడి సస్పెండు చేయబడినారు.

, , ,

ఇక ప్రధాని ఇందిరమ్మ మంత్రివర్గంపై ప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మానమొకటి వుంది. వచ్చేవారంలోగా యిది చర్చకు రానున్నది. ఈ అవిశ్వాస తీర్మానంనెగ్గి తెల్లారుతుందని యెవరూ భావించడంలేదు. ప్రతిపక్షులలోనే ఐక్యత కానరావడంలేదు. అయితే కమ్యూనిస్టు పార్టీ ప్రమేయంతో ప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మానాన్ని తాము బలపర్చబోవడం లేదని, తాము ఎటూ వోటుచేయబోవడం లేదనికూడా స్వతంత్రపార్టీయుడు శ్రీ మసాని అంటున్నారు. చర్చలవేడి, వాడి తప్ప యింకేమీ వొరగబోదనితెల్సు.

, , ,

ముందు విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చ జరిగినతర్వాతనే ఆర్థికమంత్రి తీర్మానంపై చర్చజరగాలని ప్రతిపక్షీయులువట్టిన పట్టు నెగ్గింది.

ఆర్థికపరిస్థితినిగూర్చి శ్రీ శచీంద్ర చౌదరి ప్రవేశపెట్టిన తీర్మానంలో ఆకర్షణీయంగా చిత్రించాలనే తాపత్రయం కన్పించలేదు. ఈ ఏడాది కేంద్ర–రాష్ట్రాల బడ్జెటులో లోటులేకుండా సవరించాలనీ, పరిపాలనా వ్యయాన్ని చాలవరకు తగ్గించుకోవాలని, వీలైతే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వాయిదావేసుకోవాలనీ, వ్యయధనాన్ని ఋణాలద్వారా, నోట్లసృష్టిద్వారాగాక, నిజమైన ఆదాయాన్ని అధికం చేసుకోవడంద్వారానే సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రప్రభుత్వాలు రిజర్వుబ్యాంకునుంచి వోవర్ డ్రాఫ్టులు పొందే పద్ధతిని విడనాడాలనే సూచనకూడావుంది. దీర్ఘకాలిక పథకాలను ప్రాజెక్టులను వీలైనంతవరకు వాయిదావేసి ఇప్పటికే పెట్టిన పెట్టుబడుల నుండి పూర్తిఫలితాలను పొందేటట్లు చూడాలనే దృష్టికూడా వొకటి కనపడు

—కొరత 12 వ పేజీలో

సంక్షిప్త విద్యాకేంద్రము

పై కేంద్రము రూరల్ వెల్‌ఫేర్ అసోసియేషనువారు తడలో ప్రారంభించనున్నారు. ఇందు ప్రవేశించు విద్యార్థులకు విద్యా–భోజనవసతులు సర్వము ఉచితంగా యివ్వబడును. 18 సం॥ పైబడి 3 సం॥ లోబడిన వయస్సుగల మహిళలకు ఇందు ప్రవేశార్హతగలదు. 5-వ తరగతిగాని అందుకు సమానమైన విద్యాజ్ఞానముగాని కలిగి యుండవలెను. దరఖాస్తులు యీ క్రింది అడ్రసుకు 15-8-66 తేదిలోగా చేరవలెను.

ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి,
చేర్మన్ - రూరల్ వెల్‌ఫేర్ సెంటర్,
తడ – నెల్లూరుజిల్లా.

తెనుగువిశారద పరీక్షా
కేంద్రం – నెల్లూరు

ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాదు వారు నిర్వహించు తెనుగు విశారద పరీక్షలు నవంబరునెల నెల్లూరునందు జరుగును. విశారద పూర్తిచేసినవారు హైదరాబాదులో ఆరుమానములు 'పండితశిక్షణ' పొందవచ్చును. విశారదఅర్జీ పత్రములు ఆగష్టు 25-వ తేదికి మాకు చేరవలెను. వివరములకు 15 పై. స్టాంపుపంపవలెను.

సంస్థవ్యవస్థాపకులు:-
నాదెళ్ళ స్వామిశాస్త్రి,
తెనుగుపండితులు-బాలాజీనగర్-నెల్లూరు2

గుడివాడ సబు కోర్టులో

Sc. 292 of 64. E.P. 169 of 65.
నాదెళ్ళ బ్రహ్మానందం —డిక్రీహోల్డరు.
యార్లగడ్డ వాసుదేవరావు వగైరాలు
— జెడ్జిమెంటు డెటర్సు.

ఈ నెంబరులో జె. డెట్టర్సు తాలూకు అప్పికట్ల గ్రామములోని స్థిరాస్తి పైకోర్టు వారి యెదుట 29-8-66 తేదిన బహిరంగముగా యాలము వేయబడును.

షెడ్యూలు:- కృష్ణా డి॥ గుడివాడ సబు రి॥ వారి జిలాకా, అప్పికట్ల గ్రామంలోని జె. డెట్టర్సు తాలూకు యాలం కావలసిన స్థిరాస్తి వివరము:-

(1) రీ సర్వే నెం. 58/4 రు, య 1-86 సెంట్లుకు హద్దులు:- [తూ] వెల్లంకి పట్టాభిరామయ్య [ద] వంటబోదె [ప] యార్లగడ్డ కుటుంబరావు [వు] వంటబోదె.

(2) రీ సర్వే నెం. 54/6 రు, య 1–05 సెంట్లుకు హద్దులు:- [తూ] రోడ్డు [ద] వంటబోదె [ప] వంటబోదె [వు] వంటబోదె.

డిక్రీహోల్డరు వాల్యూ:- 1-వ ఐటం సెక్యూరిటీ రూ. 18,000/- లు. నాజరు రు. 10/- లు. 2-వ ఐటం రు. 1000/-
అమీనా వాల్యూ:- 1-వ ఐటం రూ. 5580/- లు. 2-వ ఐటం రూ. 3150/- లు.

—వి. రామకృష్ణయ్య, అడ్వొకేట్.

నెల్లూరులో నాయిస్‌న్యూసెన్స్ అరికట్టరా?

నెల్లూర్లో 'నాయిస్‌న్యూసెన్స్' హాస్తయిపోతున్నదని, వెరితలలు వేస్తున్నదని యిటీవల రెండుసార్లుగా 'జమీన్ రైతు' హెచ్చరిక చేయడం జరిగింది. ఇన్నిచేసినా ఈ నాయిస్ న్యూసెన్స్ తగ్గనే లేదు. రోజురోజుకు హాస్తయిపోతూ వెరితలలు వేస్తున్న యీ నాయిస్ న్యూ సెన్స్ ను

బం. గో. రె.

పోలీస్ యెట్టనైనానరే అరికట్టగలదనే విశ్వాసం నాలో ఇంకా లేకపోలేదు.

నెల్లూర్లోనే కాదు ప్రతినగరంలోను 'నాయిస్' ఎక్కువవుతున్నది. నాగరికత ప్రసాదించిన యీ మోటారుకార్లు, డీసెల్ ట్రక్కులు, స్కూన్లర్ స్కిడియోలు, సైకిల్ రిక్షాలు, మోటారు సైకిళ్ళు యెక్కువయి పోతున్న యీ రోజుల్లో యే నగరాన్ననయినా నోరు మూసుకోమని, నిశ్శబ్దంగా వడివుండమని ఎవడు శాసించ గలుగుతాడు? అందుకనే నగరంలో ప్రశాంతత అని అరది లాభంలేదు. నగరనివాసమన్న తర్వాత 'నాయిస్'ను కూడా భరించాల్సిందే.

ఇక నెల్లూర్లోని 'నాయిస్ న్యూసెన్స్' ప్రస్తావనకువస్తాం. ఎక్కడైనా పెండ్లో,పిల్లి పురుడో జరగకూడదు, సభజరగకూడదు-లౌడ్‌స్పీకర్లగోల, రికార్డులమోత భరించ రాదుండావుంటున్నది.రాత్రితెల్లార్లూనిద్రకు విడాకులిచ్చుకోవాల్సి వస్తున్నది. ఏమైనా సభ జరుగుతున్నదంటే రెండుమూడు రోజులనుంచి టాక్సీలోనో, బళ్ళండి లోనో లౌడ్‌స్పీకర్ పెట్టుకొని వీధులమ్మట బడి బాకాలూదినట్లు దాటింపు చేయడం జరుగుతున్నది. పోసీ యీ సభలు, పెళ్లిళ్లూ ఎప్పుడోకే జరిగేది అనుకొంటే-ప్రతినిత్యమూ నెల్లూరులోవుండే న్యూసెన్సులు చాలక కొత్త నాయిస్ న్యూసెన్స్ వొకటి వుండనేవుంది.

పైచిత్రం చూడండి. టౌన్‌లోవున్న 11 సినిమాహాళ్ళకు 11 రెండెద్దలబండ్లున్నాయి. ఈ బండ్లచుట్టూ సినిమాహాల్వర్లు ఎత్తుగా తగిలించుకొని మైకు పెట్టుకుని, బాండు మేళాలు పెట్టుకొని, రికార్డుల సరంజామా అమర్చుకొని రోజూ నగరంమీద విహారం బయలుదేరుతాయి. రికార్డులు వేసుకుంటూ, బ్యాండుమేళాలు వాయించుకొంటూ మధ్య మధ్య వీధుల్లో ఆగుతూ ఫలానా తారలు నటించే సినిమా జూడండిహో అని దండోరా వేసుకొంటూ నానా గలభాచేస్తూ చెవులు తూట్లువడేట్లుగా న్యూసెన్సు చేస్తూవుంటాయి. ఈ 11 కర్మాయాలు ఇండ్లలోని జనం చెవులు మూసుకోవాల. షావుల్లో వ్యాపారసంబాషణలు స్తంభించిపోవాల. షావులవాళ్లు, ఇతర్లు ఫోన్‌లో మాట్లాడాలంటే యీ రణగొణధ్వనుల్లో సరిగా వినవడదు. ఇక ట్రంక్‌కాల్‌లో మాట్లాడాలంటే అసలే వినబడదు. ఈ అనాగరిక అరాచక శబ్ద సామ్రాజ్యాన్ని శాసించే నాధుడు నెల్లూరు

—కొరవ 11 వ పేజీలో



నెల్లూరులో వదకొండు సినిమాహాళ్ళున్నాయి. పగలు వదకొండుగంటలసేపు నెల్లూరు నగరవీధుల్లో ఈ సినిమాబండ్ల విహారం, వీటి నాయిస్‌న్యూసెన్సు తప్పనేతప్పదు (ఫోటో: ఎతిరాజ్)

కరసిపాలు.

కాలేజీలు పెట్టడంకాదు— తగిన సౌకర్యాలుకూడా ఒనగూర్చాలె!

విడవలూరు ప్రభుత్వ కాలేజీలో పని చేస్తున్న లెక్చరర్లలో దాదాపు వదిమంది దాక ప్రభుత్వానికి మొరపెట్టుకుంటూ వ్రాసుకున్నారట – మహాప్రభో! మమ్మల్నిక్కడనుండి మరో కాలేజి ఎక్కడికైనా సరే మార్చిపారేయండి, మూ పిడుం పేవు వ్యాగల్లు అమ్ముకొంటాం – అని పిర్దమ్మున పిర్ధంతారలిని ప్రభుత్వ విద్యాశాఖవారికి మహర్జీలు పంపుకున్నారట.

శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డిగారి పుణ్యమా అని విడవలూరులో కాలేజి అయితే వెలిసిందిగాని యింకా కాలేజికి తగిన వసతులుగాని, వాతావరణంగాని యేర్పడలేదు. కాలేజి క్లాసులు వగైరాలకు యెట్టనో కనీసవసతులమంటివి కొత్తగాకట్టిన హైస్కూలు భవనం వుండబట్టి దొరికాయిగాని, లేకుంటే నానాగందరగోళం వడిపోవల్సివచ్చేది.

కాలేజిఅంటేమాటలా? లెక్చరర్లు, ఇతర వుద్యోగసిబ్బంది యెట్టలేదన్నా 20 మంది వైనావుంటారు. ఈ ఇరవై వంసారాలు తలదాచుకొనేందుకు అంతదిన్నవూర్లో ఇళ్లెక్కడ దొరుకుతాయి? పావం గత నంవ

—కొరవ 12 వ పేజీలో

లోకవృత్తం— వారం...వారం...

లోకసుందారి. దేశదిమ్మరి ఈ వారం అనివార్యంగా ఇంటినుండి కదలడానికి వీలులేకపోయింది. అందువల్ల ఆ రెండుశీర్షికలు ఈ వారం శలవుతీసుకున్నవి.

—నం. ఉ. రై.

జి. ప. ఉపాధ్యాయ సంఘసమావేశం

వీరి సమస్యలు సరే—జహ్వర్‌భారతి అధ్యాపకుల కృషిని ఆదర్శంగా తీసుకోండి; స్వయంసహాయకులుకండి!

నెల్లూరు జిల్లాపరిషత్తు హైస్కూళ్ళ వుపాధ్యాయులు, హెడ్మాస్టర్ల సంఘ సమావేశాలని మొన్న రెండురోజులపాటు జరిగాయి. తొలుత చుట్టుప్రక్కల తిల్లాల వారిచే ఛేర్మెన్లు వస్తారని, వచ్చి యీ సమావేశాల్లో వుపన్యాసాలిస్తారని అహ్వాన పత్రాలు పంపారు. తీరా చూడబోతే వాళ్ళెవరూ రాలేదు. అధికారుకు నెల్లూరుజిల్లా కలెక్టరు, జి. వ. ఛేర్మెన్, వైస్‌ఛేర్మెన్‌లతోనే సరిపెట్టుకున్నారు. వాళ్ళ వుపన్యాసాలు అవీ సాగాయి. ఇక పన్నే తీర్మానాలు చర్చలు జరిగాయి. రెండు రోజులపాటు సందడిగా జరిగిన సమావేశాలు కాగానే ఎవరుదారినవారు వెళ్ళిపోయారు. తీర్మానాలు చేయబడిన వాటిల్లో దాలవరకు వుపాధ్యాయ సమస్యలకు సంబంధించినవే వుంటాయి–ప్రావిడెంట్‌ఫండ్‌లోన్లు, లీవ్‌లు, స్కేళ్ళు వగైరాలకు సంబంధించే వుంటాయి. ఇవన్నీ సమావేశం కాగానే దాలవరకు ఖుష్టదాఖలవుతూ వుంటాయి.

మా విలేఖరి

ఈ టీచర్లు అనేవాళ్ళు సంఘాలుగా ఏర్పడి వూరకే ప్రభుత్వం అది చేయలేదు, యిది చేయలేదు, ఆ రూలును యిట్లా మార్చాలి, అట్లామార్చాలి అని తీర్మానాలు పాసుచేయడం బాగానే వుంటుంది కాని యీ సంఘాలు తాముగా యేమి చేయగలిగిందీ, చేయవల్సిందీ యేమి వుండదా? ప్రతిదానికీ ప్రభుత్వాన్ని దేబిరిస్తూ తీర్మానాలు చేసుకోవడంతో సంతృప్తిపడాల్నా? తాముగా తమ సమస్యలు కొన్నిటిని పరిష్కరించుకొనే వొక శాశ్వత పథకాన్ని పీర్చర్చుకోలేరా?

కావలి కాలేజి 'జహ్వర్‌భారతి' అధ్యాపక బృందంవారు యీ మార్గంలో వొక గణనీయమైన కృషిచేశారు. ఒక 'ఇంక్రిమెంటు' తమది కాదనుకున్నారు. తమ వొక 'ఇంక్రిమెంటు'ను శాశ్వత విరాళంగా యిచ్చేసి ఆ వచ్చే మొత్తాన్ని 'టీచర్స్‌వెల్‌ఫేర్‌ఫండ్'గా యేర్పరిచారు. దానితో టీచర్ల సాముదాయక ప్రయోజనాలకు వినియోగించుకొంటున్నారు. ఇది చాలా శ్లాఘనీయమైన ఆలోచన, ప్రశంసనీయమైన ప్రయత్నం.

'జహ్వర్‌భారతి'లో దాదాపు నూరు మంది అధ్యాపకులున్నారు. అందులో వర్కింగ్ మెంబర్ స్టాఫ్‌మెంబర్లు 70 దాకవున్నారు. వీరంతా వొక ఇంక్రిమెంటు తమది కాదనుకొని 'టీచర్స్‌వెల్‌ఫేర్‌ఫండు'కు విరాళం ప్రకటించారు. అంటే యీ 70 మంది వొక 'ఇంక్రిమెంటు' దొవ్వున ప్రతినెలా యీ 'ఫండ్'కు తమ జీతాల్లోనుంది యిచ్చివేస్తున్నారన్నమాట అంటే నగటున రు 20 ల దొవ్వున ప్రతినెలా యీ వెల్‌ఫేర్ ఫండ్‌కు జమ అవుతుందన్నమాట. అంటే ప్రతినెలా 70 × 20 = 1400 రూపాయలు అవుతుంది. సంవత్సరానికి 1400 × 12 = 16,800 రూపాయలు యీ వెల్‌ఫేర్ ఫండ్‌కు జమ అవుతూ వున్నదన్నమాట.

—కొరవ 11 వ పేజీలో

మంచి

మాగాణి భూమి కావాలి

50 లేక 100 ఎకరాల ప్లాటుగా వుండే మంచి మాగాణి భూమి కావాలె. తెల్లనేలగా - ఫిల్టర్ పాయింట్లు పడేదిగా - కేసరి వగైరాలు వేసుకొనుటకు నీటి సౌకర్యం కలదిగా - ఉలవ మున్నగు పైర్లు అయ్యేదిగా వుండవలెను - రోడ్డుప్రక్కగా వుండవలెను.

వివరములకు:-

Advt. Box No. 156.
The Zamin Ryot - NELLORE.

దేవస్థానం భూములు

కౌలుకు వేలం

* * *

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, అల్లూరు గ్రామములో వేంచేసి యున్న శ్రీ చెన్నకేశవస్వామి వగైరావారి దేవాలయములకు అల్లూరు గ్రామం తాలూకు (శిద్దనపాళెందగ్గర) మాగాణి 80 యకరములు - 4 ప్లాట్లుగా 1-8-66 తేది మధ్యాహ్నం 3 గంటలకు పబ్లిక్ యాలంలో ఫసలి 1376 నుండి, ఫసలి 1381 వరకు అగు 6 సంగిలకు కౌలుకు నెల్లూరు H. R & C. E. అసిస్టెంటు కమిషనరువారి సమక్షమున ఇవ్వబడును. ప్లాటు 1-కి రూ. 250/- చు పాటదారులు ధరావతుకట్టి పాటలో పాల్గొనవలెను. మిగత కౌలు షరతులు వేలం సమయములో తెలుసుకొనవచ్చును. పాటదారులు సాల్వెంసీ సర్టిఫికేటు పాట సమయములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువద్ద దాఖలు చేయవలెను.

వి. జయరామిరెడ్డి,
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు - అల్లూరు. 20-7-66.

కాలసర్పం కాటువేసింది

హోరుమంటూ ఈదురుగాలి.

గుడిసె తాటాకులు దడదడ కొట్టు కుంటున్నాయి. అప్పుడప్పుడూ వాళ్ళకి ఎగిరిపోతోంది గాలిదేవుడు గాలివడగ లాడుతున్నట్టు.

ఉండివుండి వాన వ స్తో ంది. అది శంలో మెరుపులతా ఉరుములూ పోటీ వడ్తున్నాయి.

రిజనంవుండే మురికిపేట. దిసరేసి నట్టున్న దిదిపాలు దినుకు దినురు మంటున్నాయి, ఆరిపోటానికి తయా రవుతూ.

వానకి నిలవలేక చూరుకింద దూరిన గబ్బిలిక్క టోటమంటూ గోలపెడ్తోంది. నన్నగా రాగాలుతీస్తూ వీడుస్తోంది. మురికి గుంటల్లో కప్పలు గొంతువిప్పి బెకబెక లాడ్తూ వండగ చేసుకుంటున్నాయి.

గుడిసెలో ప్రమిదలోని దీవం గుడ్డిగా వెలుగుతోంది. కొడిదులిపి నూనేసి వత్తి ఎగదోస్తున్న మాలచ్చిమి మొహంమీద ఆ వెలుగులు వడ్తున్నాయి. క ళ్ళ నుం ది ధారకలుకట్టి పోతున్న సీళ్ళల్లో అది ప్రతి బింబిస్తున్నాయి.

మంచం తు క్కి లో వ డి వు న్న వ సి వా డి లో ప్రా ణం కాలాకు వెలుగు కొట్టుకలాడ్తుంది. కాళ్ళు చేతులు ముడుచుకొని ముద్దలా వడున్నాడువాడు.

మంచంమీద పోరగా కూచుంది మాల చ్చిమి. పిచ్చిదాన్లా పిల్లవాడి మొహంలోకి చూస్తోంది.

వెలువలి ప్రకృతికిభిన్న మాలచ్చిమి గుండెల్లో చేరినట్టుంది. 'ఈడు నా పేణం. నాకు దక్కుతాడోలేదో'-అమె ప్రాణం తహతహ లాడ్తోంది.

''దేవుడు నమ్మినోళ్ళని పరీచ్ఛ చేత్తుం టాడు'' తను తన మావని నమ్ముకుంది. అ డోలి ఇయ్యలేక కట్టవడ్తుంటే తనూ కాయకట్టంచేసి అడికిచ్చి అడినే కట్టుకుంది. ఎన్నాశల్లో చూపిన రాజయ్యవంటివాళ్ళని కన్నెత్తయినా చూల్లేదు. దివరిదాకా తన మావనే నమ్ముకుంది. అడూతనని మోసం సేసెల్డాడు. అడితోనే తన పేణాలు పోవా ల్సింది. పిల్లోణ్ణి చూసుక బతుకుతోంది. మావపోయాక రాజయ్యలాటివోళ్లు ఎంత వెంటపడ్డా అడిని తలుచుకొని అడికి అన్యాయం చెయ్యలేకపోయింది.

ఇప్పుడు తనకొడుకూ తనని మోసం చేసేందుకు తయారయాడు. తనాడిమీద ఎన్ని ంబనుకమేడలు కట్టుకుందో, యెన్ని ఆశల పందిట్లు వేర్చుకుందో అ డి కేం తెలుసు?

వెలుపల ఆకాశం చిల్లులువడి వురుము లను కక్కుతోంది. ఎక్కడో పోపిడుగు వడింది. మెరుపులు తాటాకుల సందుల్లోంది లోవలికి తొంగిచూసిపోతున్నాయి.

ప్రకృతిఅంతా తన కి వ్యతిరేకంగా వున్నట్టుంది. లేకుం టే తనబాధకి అదీ

—కొరవ 8 వ పేజీలో

కథ

శ్రీ ఎస్. ఎల్. నరసింహారావు ఎం. ఏ.

THE

Canara Banking Corporation Ltd.,

Regd. Office : UDIPI. Estd : 1906.

Administrative Office : MANGALORE-1.

HANDLING MONEY IS MORE DIFFICULT THAN EARNING IT:

Money-handling is an art, difficult to acquire

CORPORATION BANK

Has been in the line of handling money since the last over 60 years and can handle your money safely, skilfully & profitably for you, taking your money as a sacred trust. You may safely entrust all your money to its judicious and expert care and be at ease, expecting good return for your hard-earned money:

Ask it to handle your money and see for yourself how your money works for you, day in and day out, to your entire satisfaction.

K. Ramadas Nayak,
General Manager.

ఒకచర్చ

సయోధ్య-సయోధ్యత

శ్రీ పై. ఆదిశేషారెడ్డి.

***

భారత రామాయణాది గ్రంధాల్లోగాని, ప్రబంధ సాహిత్యంలోగాని, ప్ర స్తు త ం ఆంధ్రదేశ దినవత్రికల్లో తరచూ వాడబడే ''నయోధ్య''అనే క్రొత్తమాట ప్రయోగించ బడియుండలేదు. ఈ శబ్దం నిమంటువు లన్నిటిలోకూడా కనపడదు. శబ్దరత్నా కరంలోమాత్రం ''నయోధ్య''కు మౌలిక మైన ''నయ్యోద్ద'' ఉన్నట్టు,దీనినే నంన్కృ రించి చెవులకింపుగాజేసి ప్రయోగించు చున్నట్లు అ ంధ్ర భ్యో తిన నంపాద కీయంలో వ్రాసింది. చాయామాత్రంగా ఉన్న ఒక పదాన్ని వెలికిదీసి దానిదొక రూపాన్నిచ్చి ప్రతోపయోగంలో పెడు తున్న ఆంధ్రభ్యోతిని మనం అభినందించక తప్పదు. కాని, యీ క్రొ త్త మా ట ''నయోధ్య''గాకాక న యో ధ్య త గా నెల్లూరుజిల్లాలో త ర చూ వాడబడుతూ యున్నది. నె ల్లూరు మండలమునకు యీమాట క్రొత్తేమీకాదు. మిగతా ఆంధ్ర దేశంలో యీమాటయొక్క ప్రయోగం భాషావిషయకంగా ఆచరణలోలేదు. ప్రత్యే కింది నెల్లూరుజిల్లా కాలాకాలంలో నెల్లూరు, కోవూరుతాలూకా గ్రామాదులలో ''నయో ధ్యత'' బహుళ ప్రచారములో యున్నది.

''నయోధ్యత'' తెనుగుమాట. ''న-ఒద్దిక'' అనే మాటలోనుండి వుట్టి అనేక విధాలుగా రూపాంతరాలుజెంది కడపటికి 'క' కారము లుప్తమై 'త' కారాంతంగా మారి ''నయోధ్యత'' అయినది. ఒద్దిక అంటే కలయిక, కూటమి, స్నేహితం అని అర్థం. న-ఒద్దిక, నంస్కృత ఉప నర్గమైన న-ఒద్దిక నంధిజేయబడి, ఉద్యా రణ భేదంతో ''నయొద్దిక'' గా రూపొంది వ్యామహారికంగా ''నయోధ్యత'' అయినది. వత్రికల్లోవాడే నయోధ్య శబ్దరత్నాకరం లోని 'నయ్యొద్ద'కు యీవుత్పత్తిని సాధిం చాలంటే కృతకంగా ఉంటుంది. అదీగాక నయ్యొద్ద చక్కని తెలుగుమాట. నయోధ్య నంస్కృత భాషామర్యాదగల పదము. నెల్లూరు పదమై, చాలాకాలంగా విరివిగా వాడబడే ''నయోధ్యత'' యీక్రొత్త పద మైన నయోధ్యతో పోల్చినప్పుడు శ్రవణ పేయంగాయుండి, మ నో ర ంజ కంగా యున్నదని సులభంగా పా ఠకు లు గ్రహించగలరు.

ఏ ప్రాంతంలో ప్రచారంలో వున్నా ఒకపదం వినసొంపుగా రనవంతంగా యుంటే అవదం అన్నిప్రాంతాలవారికీ ప్రయోగార్హమే అవుతుంది. వ్యాకరణం కూడా ఉన్నపదాన్నే వ్యాకరిస్తుందిగాని లేనిపదాన్ని సృష్టించ మనుకోదు.

మ హా క వు లు ప్రయోగించకుండా, నైపుంటికాలు గాకుండా ప్రజలమధ్య బతికే పదాలు కొల్లలుకొల్లలుగాయున్నవి. గ్రంథాలలో లేనంతమాత్రాన అపదాలకు విలువలు తరగవు. ప్రతినిత్యము ప్రజల నోట వినబడుతూనేయుంటవి. ఆకోవకు చెందిన పదమే ''నయోధ్యత''. నయోధ్య క్రొత్తగావుట్టినమాట. నయోధ్యత ప్రాచీనత గలిగి నెల్లూరు మండలాన వాడబడేమాట.

ఆంధ్రదేశంలోగల ప త్రి క ల న్నీ నెల్లూరుపదమైన యీ ''నయోధ్యత'' ను ప్రచురించగలవని నమ్ముతూ, నయోధ్య-నయోధ్యతల బాగోగులను పండితులకు వదిలిపెడుతున్నాను.

——

జనవాణి

విద్యారంగంలో అందరలు:

ఎలిమెంటరీ స్కూలులో 8 తరగతి తప్పిన విద్యార్థికి స్థానంలేదా?

ఈ నంవత్సరం మార్చివరకు మన రాష్ట్రంలో హయ్యర్ ఎలిమెంటరీస్కూళ్ళు వుంటూవుండినాయి. ఆ స్కూళ్ళలో 8-వ తరగతి వరకు చదువు చెప్పేవారు. ఈ స్కూళ్ళలో 8-వ తరగతికి పబ్లిక్ పరీక్ష లుండేవి. గవర్నమెంటు ప రీ క్ష గా బ ట్టి హైస్కూళ్ళలో 8-వతరగతి (III ఫారం) కన్నా కూడా యీ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులో 8-వ తరగతి వరీక్ష కొంచెం కష్టంగానే వుండేది.

ఈ నంవత్సరం మన వ్యవహారంవారికి యెందుకు బుద్ధివుట్టిందో గాని తమ ఆలో చనలను విద్యారంగంమీదకు మళ్ళింది ఆ హయ్యర్ యెలిమెంటరీ పాఠశాలలను తీసేశామన్నారు. వాటినే 7-వ తరగతి వరకు వుంది అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళు అని పిలవమన్నారు. ఇంత దా కా బాగానేవుంది.

పోయిన మార్చిలో హయ్యర్ ఎలిమెం టరీస్కూలు 8వ తరగతివిద్యార్థులు గవర్న మెంటువారి పబ్లిక్ పరీక్షకువెళ్ళి వ్రాశారు. కొందరు వుత్తీర్ణులయ్యారు, మరికొందరు తప్పారు. ఈ వలికాలు జూ ఆఖరుకు వెలికాయి. ప్యానయిన విద్యార్థులు సరాసరి హైస్కూళ్ళలో 9వ తరగతిలో చేర్చుకోండి నారు.

8వ తరగతి తప్పిపోయిన ఈహయ్యర్ ఎలిమెంటరీస్కూలు కాలరుకూడా హైస్కూ ళ్ళకువెళ్ళి మేము 8వ తరగతి తప్పాము గాన 8వ తరగతిలో మళ్లా చేర్చుకొమ్మని అడిగారు. అనలు మీరెవరో, మిమ్మల్ను యే తరగతిలో చేర్చుకోవాల్నో మాకేమి వుత్తర్వులు రాలేదని చెప్పారు. కాని తమ స్కూలులో,అంటేహైస్కూలులో, 8వ తర గతి తప్పినవారిని మాత్రం వారు తప్పిన సబ్జక్టులలో ప్రత్యేక పరీక్షలుపెట్టి, తరం గం జరిపి, ప్యానయినవారిని 9 తరగతి లోను, ఫెయిలైనవారిని 8వ తరగతిలోను చేర్చుకొన్నారు. అందరంగా చే య మ ని మాత్రం వారికి ఆదేశాలున్నవట.

మరి యీ వుత్తర్వు గవర్నమెంటు పరీ క్షలో తప్పిన 8వ తరగతి(హయ్యర్ ఎలి మెంటరీ స్కూలు) కాలుడకేల వర్తింప చేయలేదో అర్థంకాదు. ఫోసీ జరిగిందేదో జరిగింది. 7వ తరగతిలో నన్నాచేర్చుకొని చదువు చెప్పకుండే హైస్కూలువారుగాని అప్పర్ ప్రయిమరీ స్కూలువారుగాని

—కొరవ 10 వ శ్లోకంలో

లబోదిబో నెం. 2:

లబోదిబోమని నెత్తీనోరు బాదుకోవల్సిందేనా?

[గతవారం ఇదే శీర్షికక్రింద వొక పాఠకుని లేఖ ప్రచురించడం జరిగింది. చలానాకట్టి, అన్ని నర్టిఫికేట్లు జతచేసి రిజిస్టరు పోస్టులోవంపిన కాగితాలే మన ఆఫీసులలో గతిలేకపోతే యేమనుకోవాలి? ఇది ఆఫీసులా లేక బందెలదొడ్డా అని విస్తుపోవల్సివస్తుంది. బాధ్యతకలిగిన యే ప్రభుత్వ కార్యాలయంలోనూ యిట్లాంటివి జరగవు. అట్లాంటి బాధ్యతకలిగిన ప్రభుత్వ కార్యాలయం యీ బాధ్యతకల్గిన భారత ప్రజాస్వామ్యంలో వున్నదా అని ప్రశ్నించ వల్సివస్తున్నది. ఇక ఈ రెండవ పాఠ కునిలేఖకూడా చదవండి. -నం. ఉ. రై.]

నేను గుంటూరుజిల్లా నత్తెనవల్లి ల్యాండ్ అక్విజిషన్ యూనిట్ 2 లో హెడ్‌క్లార్కుగా పనిచేస్తుండినాను. మొన్న ఫిబ్రవరి మానంలో నెల్లూరు జిల్లాకు బదలీ అశిస్తూ వుండినాను. 1966 మే నె ల లో జరిగే క్రిమినల్ జుడిషియల్ పెన్‌పార్ట్ I పరీ క్షకు నేను కూ ర్చో వ ల్సి వున్నందున నెల్లూరు సెంటర్ అయితే సౌకర్యంగా వుంటుందని; 24-2-66 తేది 12 రూపా యలు ఫీజు చలానా (నెం. 64) కట్టి అప్లి కేషన్ ఫారంతో బతచేసి హైద్రాబాదులో వుండే మన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ సె క్రి ట రీ వా రి నముకానికి అదే తేది 24-2-66 న రిజిస్టర్ లెటరు నెం. 120 ద్వారా నత్తెనవల్లిపోస్టు ఆఫీసు నుండి ద ర ఖా స్తు పా రా న్ని వంపు కొన్నాను.

పరీక్షలు దగ్గరబడ్డాయి. హాలంటిక్కెటు రాలేదు. ఒకవేళ పరీక్షల చీఫ్‌ఎగ్జామినర్‌కు వచ్చిన లిస్టులోనైనా నాపేరు తెల్సివుంటా రేమో,దానినిబట్టి పరీక్షకు కూర్చొనే దానికి అవకాశమిస్తారేమోనను నెల్లూరుకు వచ్చి చూసుకొంటే అక్కడకూడా నాపేరులేదు, నెంబరూ లేదు. చీఫ్ ఎగ్జామినర్‌గారైన డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ రిజిస్ట్రారుగారు నావద్దనుండి వొక అర్జీతీసుకొని యీవిషయమై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ సెక్రెటరీగారికి నాయెదుటనే వ్రాసివంపారు. నేను హైద్రాబాదుకు వం పిన రిజిస్టరుకవరు యేమైనదని అడుగగా అట్టి అప్లికేషన్‌ఫారం వారలకు చేరలేదని 12-5-66 న వొకటి, 23-5-66 తేదిన మరొకటి జవాబులుయిచ్చారు.

రిజిస్టరు పోస్టులో వంపినవాటికే మన ఆఫీసుల్లో దిక్కులేకపోతే యిక సాధారణంగావంపే వుత్తరాలకుజవాబులెట్లా వస్తా యని భావించి గుంటూరు పోస్టల్ సూప రింటెండెంటుగారికి రిజిస్టరు కవరు నర్వీసుకమిషన్ ఆఫీసులో చేరినది లేనిది విచారించి తెల్పాల్సిందిగా కోరితే తిం తి మాదిరిగా జవాబువచ్చింది. సదరుకవరును తే 25-2-66 దిన సెక్రిటరీగారే తీసు కున్నట్లు ర సీ దు నకలుతోకూడా వంపారు.

ఆ మీదట ఆ హైద్రాబాద్‌లో వుండే సెక్రెటరీగారికి తిరుగ పిటి నకళ్ళుతీసి నా రిజిస్టరుకవరుపైనది, ఇందుకు ఎవరు బాధ్యులు అని తెలుగావ్రాస్తూ రిజిస్టరుపోస్టు అక్నాలడ్జిమెంటుతోవంపి 16-7-1966తేది రసీదుగూడా పొందాను. వారం, వదిరోజు లైనా జవాబులేదు. పిదో జవాబు వచ్చినా నాకు జరిగిన అన్యాయానికి విలువ యెవరు తెల్పుకోగలుగుతారు? పరీక్ష ఎటుతిరిగి పోయింది. నేను చదివిందేమైపు అయిపోయింది! లబో-దిబోమని నెత్తినోరు బాదుకోవల్సిందే! కనీసం ఆ 12 రూపా యలు రీఫండు అయినా వస్తుందా? ఇంత దాక యీ కరస్పాండెన్సు జరిపేదానికి మకా 5 రూపాయలు చేశిది వచ్చింది. యింత హోరమో చూడండి.

కావలి. —ఒక వుద్యోగస్తుడు.

——



⊕ కాళ్లులేని కోవూరు గాంధీవిగ్రహం
⊕ జువ్వలదిన్నెకు పాఠశాల ప్రసాదించిన విడవలూరు కళాశాల దాత
⊕ బోగోలు శిస్తువసూళ్లు-ప్రశంస
⊕ కందుకూరు ఎల్. ఎం. బి. డైరెక్టర్లు
⊕ రాపూరులో కిలో బియ్యం రూ 1-25?

కోవూరు గాంధీబొమ్మ

కోవూరు బజారులో, అంటే వేలమంది ప్రజలు రాకపోకలు జరిగే ట్రంకురోడ్డులో, ఒక గాంధీవిగ్రహంవుంది. దాన్ని ప్రకాశం పంతులుగారు కాబోలు ఆవిష్కరించినట్లు జ్ఞాపకం. దేశంలోని అనేక విగ్రహాలవలె పేరుచెప్తే తప్ప అది గాంధీజీ విగ్రహమని తెలియదు. అన్నిటినీసహించినట్లు దాన్నీ సహిస్తాము. ముక్కు ముఖం సరిగాలేని ఆబొమ్మకు ఇప్పుడు కాళ్ళుకూడాలేకుండా పోయాయి అది సిమెంటుకాంక్రీటువిగ్రహం కాబోలు, పై సిమెంటుపోయి, కమ్మీలు బయటపడి వున్నాయి. ఆ విగ్రహాన్ని ఆవిష్కరింప జేసినవారికికాని, ఆ పౌరులకు కాని అలా వుండడం అసహ్యమనిపించలేదు,అన్యాయం అనిపించలేదు! కాని వచ్చేపోయేవారు చూస్తూ ఎట్లా వూరుకుండగలరు? జాతిపితకు అంత అవమానం జరుగుతుంటే ఎట్లా సహించగలరు?

ఊటుకూరు యువకుడొకరు దీన్ని మా దృష్టికి తీసుకరావడం, మేము స్వయంగా చూడడం జరిగింది. కోవూరుపౌరులారా! కాంగ్రెస్ అభిమానులారా! ఇప్పుడైనా దాన్నిచూచి, వికృతంగావున్న ఆ విగ్రహాన్ని బాగుచేయిస్తారా?

జువ్వలదిన్నె స్కూలు

విడవలూరుకు కళాశాలభాగ్యం కల్గించిన దాత శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డిగారు, జువ్వలదిన్నెకు ప్రాథమికోన్నత పాఠశాలను ప్రసాదించారు; విద్యాదాతగా పేర్కొనదగిన వ్యక్తులలో ఒకరయ్యారు.

జువ్వలదిన్నె కావలి సమితిలోని సముద్రతీరగ్రామం. చుట్టూ 2½ మైళ్ల వలయంలో పద్నాలుగు మజరాగ్రామాలు, పన్నెండువేల జనాభాతో, పది ఎలిమెంటరీ స్కూళ్ళు పనిచేస్తున్నవి. ఇప్పుడు వీటన్నిటికి కలిసి మధ్యన జువ్వలదిన్నెలో శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డిగారి ఔదార్యంతో యీ అప్పర్ ప్రయిమరీ స్కూలు అవతరించడం ఆ ప్రాంతీయులకు మిక్కిలి సౌకర్యం. ఈ విద్యాసంవత్సరంలో కావలి సమితికి యివ్వ అంగీకరించబడ్డ అప్పర్ ప్రయిమరీ స్కూళ్లలో యిదే ప్రథమం.

మొన్న 20 తేది స్కూలు అవతరణ మహోత్సవం వేడుకగా జరిగింది. కావలి ఆర్. డి. ఓ. శ్రీ శ్రీనివాసమూర్తిగారు ప్రారంభోత్సవం చేశారు. దాత శ్రీ రామచంద్రారెడ్డిగారి వదాన్యతనుకొనియాడారు. కావలి సమితి అధ్యక్షుడు శ్రీ వి. అయ్యపరెడ్డి, బి. డి. ఓ. శ్రీ లాజరస్‌గారలుకూడా ప్రసంగించారు.

ఈ స్కూలు అవతరణతో యీగ్రామం యితోధికంగా అభివృద్ధి చెందగలదనే విశ్వాసంవుంది. ఇప్పుడీ సముద్రప్రాంతమున ప్రభుత్వంవారు చమురుకోసం అన్వేషణ జరుపుతున్నారు. ఈ ఆయిల్ అన్వేషణకూడా జయప్రదమైతే యీ ప్రాంత వైభవానికి యిక తిరుగువుండదు.

శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డిగారి చలువవల్ల యేర్పడిన ఈ అప్పర్ ప్రయిమరీస్కూలు క్రమంగా అభివృద్ధిచెంది త్వరలో హైస్కూలుగాకూడా అభివృద్ధి చెందాలని మా అభిలాష. —ఒకపౌరుడు

బోగోలు శిస్తువసూళ్లు

ఈ రోజుల్లో ఏప్రాంతంలోనైనాసరే శిస్తుబాకీలు నూటికి నూరుపాళ్ళు వసూలు అయిందంటే ఆశ్చర్యమేమరి. ఈ పట్టుదల చూపే గ్రామాధికార్లుగాని, శ్రద్ధ కనపరిచే రివెన్యూ అధికారులుగాని అరుదుగాకాని కనపడరు. నక్షత్రకుంపటివారైనాసరే ఈరోజుల్లో గ్రామాల్లో శిస్తుబాకీలను పేబాకీగా వసూలుచేయడం దుస్సాధ్యమైపోతున్నది.

మరి కావలితాలూకా బోగోలుఫిర్కా విషయం విన్నవారికి ఆశ్చర్యమేకల్గుతుంది. బోగోలుఫిర్కాలోని 15 గ్రామాలకు 1375 ఫసలీ శిస్తు డిమాండు 2 లక్షల 10 వేల

—తరువాత 11 వ పేజీలో



డాక్టరు
పి. జె. రావు
బి. బి. ఎస్‌సి., పి. హెచ్‌డి.

బుచ్చిరెడ్డిపాళెం, డాక్టరు పి. సీతారామారావుగారి సోదరుడైన డాక్టరు పి. జె. రావు. పశువైద్యంలో వున్నతశిక్షణ పొందినవారు. వీరు కాలిఫోర్నియా (అమెరికా) లోని పాలో ఆల్టో స్టాఫర్డ్ మెడికల్ సెంటర్‌లో పనిచేస్తూ, ఇటీవలనే ఇచ్చటకువచ్చారు.

గూడూరు వార్తలు

50 మైళ్ల రైలు ప్రయాణానికి 40 రోజులు!

(మా విలేఖరి)

గుమ్మడిపూడి నుండి గూడూరుకు - అంటే 50 మైళ్ళు-రైల్లో ప్రయాణం చేయడానికి 40 రోజులు, అక్షరాలా నలభై రోజులు, పట్టిందంటే అతిశయోక్తి క్రింద మీరు త్రోసివేస్తారని మాకుతెలుసు. కాని ఇది అతిశయోక్తి కాదు, వాస్తవంగా జరిగిన సంగతి.

సదరన్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీవారు తమ గూడూరు ఏజంటయిన శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావుగారికి 10 పెట్టెల డెటొనేటర్లు, ఫ్యూజ్ కాయిల్సు జూన్ 13 తేది గుమ్మడిపూడిలో బుక్ చేశారు. ఎన్నో పెటిగ్రాములు, ఏన్నో ఫిర్యాదులు, పత్రికా ప్రకటనలు జరిగాకగాని అవి గూడూరుకు చేరలేదు. కడకు జూలై 23 తేది - అంటే గుమ్మడిపూడిలో బుక్ చేసిన 40 వ రోజు గూడూరుకు విజయం చేశాయన్నమాట!

ఇన్నిరోజులు అవి ఎక్కడ వుండినవో ఏమో ఎవరికీ తెలియదు. భూప్రదక్షిణ యాత్రలో వుండివుండవచ్చు. ఏమైతేనేమి రైల్వేశాఖ వారి చురుకుదనానికి ఇంతకంటే తార్కాణం పనిలేదు. ఇటువంటి అపాయకర పదార్థాలు కలశాఖలో నిత్యం ప్రమాదాలు జరగతాయంటే జరగవూ! అదీగాక, యిట్లాంటి అతిముఖ్యమైన ప్రేలుడు పదార్థాల రవాణాలోనే యింత అజాగ్రత్త అయితే ఎట్లా?

డెటొనేటర్లు లేనందువల్ల మైకామైనింగ పని దాదాపు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. పదివేలమంది కూలీలు నిరుద్యోగులయ్యే ప్రమాదం తటస్థించింది. మైకా కార్మికసంఘం కార్యదర్శి శ్రీ సి. సి. సుబ్బయ్యగారు కేంద్రకార్మికశాఖమీద తంతులవర్షం కురిపించడంకూడా జరిగింది. ఎట్లయితేనేమి గనులు మూతబడకముందే డెటొనేటర్లు చేరాయి. అందుకు రైల్వేశాఖకు ధన్యవాదములు చెప్పవలసిందే!



ఎస్. ఎస్. ఎల్. సి. లో గూడూరు గరల్స్ హైస్కూలులో ప్రథమ రాలుగావచ్చి రోటరీ బహూకృతి నందుకున్న

కుమారి సుంకర లత

తంతి ఇంజనీరింగుశాఖ

గూడూరు పెటిగ్రాఫ్ ఇంజనీరింగు శాఖోద్యోగుల (క్లాస్ 3) వార్షిక సమావేశం 14 తేది శ్రీ పి. గోపాలయ్య అధ్య

—తరువాత 16 వ పేజీలో

పగలు నీళ్లు తెచ్చుకోడానికి-
రాత్రి దొంగలకు కాపలాకాయడానికి-

వీటితో సరిపోతున్నది ఒంగోలు పౌరులకు!

ఒంగోలులో దొంగతనాలు ఎక్కువైపోయాయి. మరీ లాయర్‌పేటలో చోరీ జరుగనిరోజు లేదా అనిపిస్తుంది. అందులో పోలీస్ డిప్టీసూపరెంటు యింటి చుట్టూ ఇవి జరగడం గమనార్హమైన విశేషం. ఈ దొంగతనాలు యెంత నిర్భయంగా జరుగుతున్నవో దీనినిబట్టే తెలుసుకోవచ్చు.

ఇటీవల జరిగిన కొన్ని చోరీలు ఇవి—

రిటైర్డ్ తెలుగుపండితుడు శ్రీ భారతుల మార్కండేయశర్మ ఇంటికిటికీ తీసివేసి, రెండువేలు వందల విలువగల పాత్రలు తీసుకొనిపోయారు.

ఒంగుటూరు సత్యనారాయణగారి యింటిలో షుమారు రూ. 1500 ల విలువగల బంగారుగొలుసు యెత్తుకొనిపోయారు.

చల్లా కృష్ణమూర్తిగారింటిలో రు. 400 ఖరీదుచేసే నగలు దొంగతనమైనవి.


సానె వెంకయ్యగారింటిలోకూడా నాలుగయిదు వందల రూపాయల నగలు పోయినవి.

ప్రముఖ న్యాయవాది శ్రీ ఉప్పలపాటి సుబ్రహ్మణ్యంగారి భార్య మెడలోని బంగారుగొలుసు తెంపుకొనిపోయారు.

ఈ విధంగా నిత్యం ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరింట్లో దొంగతనం జరుగుతున్నది. ఒంగోలు పౌరులకు పగలంతా నీళ్లు తెచ్చుకొనుటలోను; రాత్రిపూట దొంగలతోనూ సరిపోతున్నది. దొంగలను పోలీస్ పట్టుకోవలసిందిపోయి, ప్రజలు పట్టుకొని పోలీస్‌కు అప్పగించవలసి వస్తున్నది. ఇది శోచనీయమైన పరిస్థితి.

దొంగతనాలకు శిక్షలు

ఇక దొంగతనాలకు విధింపబడిన శిక్షల వార్తావళి—



తనభార్య పెర్లిజాదీరెను దొంగిలించుకొని పోతుండగా న్యాయవాది శ్రీ మన్నె వెంకటసుబ్బయ్య, సయ్యద్ కరీముల్లాను పట్టుకొని పోలీస్‌కు అప్పగించగా; అతనిమీద కేసుపెట్టబడగా, అతనికి ఆరు మాసాల శిక్ష విధించబడింది. ఇది ఒంగోలు టౌనుకేసు.

ఇక అమ్మనబ్రోలు ప్రాథమికపాఠశాల గోడగడియారం దొంగిలించాడని మేడికొండ చిన్నవాడు అనేవ్యక్తికి ఒంగోలు జుడిషియల్ సెకండుక్లాస్ మేజస్ట్రేటు శ్రీ జి. మల్లికార్జునరావుగారు ఆరు నెలలశిక్ష విధించారు.

స్త్రీ ఆత్మాహుతి-
బలాత్కరించినవ్యక్తికి శిక్ష

ఒంగోలు టవున్ కట్టుబోయినపాళెం వాసిని గుంటి రమణమ్మను కట్టుబోయిన బాలయ్య అనువ్యక్తి బలాత్కరించగా, ఆ మానవతి కిరసనాయిల్ పోసుకొని కాల్చుకొనిఆత్మాహుతికాగా,సదరు బాలయ్యమీద కేసుపెట్టబడింది. జుడిషియల్ సెకండు క్లాస్ మేజస్ట్రేటు శ్రీ మల్లికార్జునరావుగారు విచారించి, ముద్దాయికి 2 మాసాల కఠిన శిక్ష; రూ 100 ల జరిమానా, అదిచెల్లించకుంటే మరొకనెల సాధారణశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషనుకు రెండవ ఎ. పి. పి. శ్రీ జె. బబ్‌; ముద్దాయితరపున శ్రీ కరవది వెంకటేశ్వర్లు వాదించారు.

త్రోసివేయబడిన కేసు

తాను ఊళ్లోలేనిసమయంలో తన భార్యను అక్రమసంబంధనిమిత్తం కరవది తీసుకొనిపోయాడని ముటుకుట్ల వుల్లయ్య కొత్తపాటి ఆదెన్నమీద కేసుపెట్టగా త్రోసివేయబడింది.

ప్రాసిక్యూషనుకు శ్రీ నాగిసెట్టి సింగయ్య; ముద్దాయితరపున శ్రీ దిమ్మిరి నరసింహారావు, శ్రీ మన్నె వెంకటసుబ్బయ్యగారలు వాదించారు.

పాటిమట్టి దొరకదనే
దిగులెందుకు?
భూమి సత్తువకు పాటిమట్టికి మించి
పనిచేసే మా
ఎముకల పొడి
వాడండి
ఎముకలపొడి వాడుటకు ఇది మంచి అదును.
ఆంధ్ర బోన్‌మిల్ కంపెనీ,
నెల్లూరు - 2.
ఫోన్ : 67.

నెల్లూరు వలువచ్చలు

విలేఖరులు

శ్రీ వి. సి.

మంత్రి శ్రీ వి. సి. నుబ్బారెడ్డిగారు శనివారం మదనపల్లెనుండి నెల్లూరుకు వస్తారు. తిరుగా రేపువుదయం ఐంగోలుకు పోతారు. అక్కడ నుండి తెనాలి, రేపల్లె, విజయవాడ; 1 వ తేది పశ్చిమ గోదావరి పర్యటన, రాత్రి హైదరాబాదు.

శ్రీ చెంచురామానాయుడు

మంత్రి శ్రీ ఎఱ్ఱా. చెంచురామానాయుడు గారు 27 వ తేది నెల్లూరుకు వచ్చారు. ఈరోజు మధ్యాహ్నం నుండి కందుకూరుకు పోతున్నారు. బహుశా ఒకటి రెండురోజు లక్కడుండి హైదరాబాదుకు చేరుతారు.

నాయుడుగారు కార్యక్రమానికి బందీ కాదు. స్వేచ్ఛగా తిరుగుతారు.

అన్నీ కట్టుకథలే!

చెంచురామానాయుడుగారు, వి. సి. కొండయ్య మధ్య విభేదాలొచ్చాయని, ఎడబాటయి పోయ్యారని ఈమధ్య ఒక ప్రచారం జరిగింది. అంతేకాదు, చెంచురామానాయుడుగారు బ్రహ్మానందరెడ్డిగారికి దూరమై, నంజీవరెడ్డిగారితో చేతులుకలిపాడనికూడా దుమారం లేవదీయబడింది.

ఇవంతా కట్టుకథలు; కాకమ్మ కబుర్లు; గొంతెమ్మ కోర్కెలు; నిరాధారమైన ప్రచారాలని తేలింది. నిలకడకు, నిజాయతీకి ప్రతిరూపం నాయుడుగారు. ప్రజాసాన్నిహిత్యం ఏ. సి. నాయకత్వానికి రాణింపు అయినప్పటికీ, ఈ విశిష్టగుణాలు నాయుడుగారి వ్యక్తిత్వానికి వూజ్యతను కల్గిస్తాయి. అందువల్ల నాయుడుగారిని గూర్చి పిచ్చి పిచ్చివూహాగానాలు చేయకుండడం బాగుంటుంది.

పి. సి. సి. సభ్యులు

జిల్లాలోని పి. సి. సి. సభ్యులు 22 మందిలో తమకు 9 రాగలవని ముఖ్యమంత్రి వర్గ ప్రతినిధి చెప్పినట్లు దినపత్రికల్లో వచ్చింది. ఇది నిజమైన అంచనాగానే కనబడుతుంది. ఇంకా ఒకటి రెండు ఎక్కువ రావచ్చుకాని, ఇంతకంటేతగ్గవని నేటి వార్తలనుబట్టి, వరిస్థితులనుబట్టి గట్టిగా చెప్పవచ్చు. ఇంకా ఒత్తిడిలు,బలవంతాలు, నిర్బంధాలు వగైరా స్థాయికి పోలేదు. అవ్వడు వరిస్థితి ఏ విధంగా వుండబోతుందో చూడాలె.

కందుకూరు కాలేజి

కందుకూరు కాలేజికి చిత్తూరు కాలేజి నుండి ఒకరిని ప్రిన్సిపాల్‌గా నియమించడం జరిగిందని; మరిద్దరు లెక్చరర్లు కూడా నియమించబడినారనితెలుస్తున్నది. పిల్లింకా రాలేదు; చార్జి తీసుకోలేదు.

కాలేజి, జి. వ. హైస్కూలు వ్రక్కనున్న కాలికల అప్పర్ ప్రయిమరీస్కూలు భవనంలో ఈ నంవత్సరం వని జేస్తుంది. బహుశా అగస్టు మధ్యకు తరగతులు ప్రారంభం కావచ్చు. ఇవ్వటికి 90 మంది విద్యార్థులు ప్రవేశాన్ని కోరుతూ దరఖాస్తులు వంపుకున్నట్లు తెలుస్తున్నది.

పి. యు. సి. తరగతితో కాలేజి ప్రారంభమవుతుంది. నాలుగు సెక్షన్ల వరకు-అంటే దాదాపు 300 మంది విద్యార్థులు-పెట్టుకునే అవకాశం కల్పించారు. పి. యు. సి. లో బాషలకు నంబంధించి ఇంగ్లీషు, తెలుగు, హిందీ; అప్షనల్ సబ్జక్టులలో-లెక్కలు,ఫిజిక్సు,కెమిస్ట్రి,బాటనీ, జువాలజీ, హిస్టరీ, ఎకనామిక్సు, తెలుగు, ఎలిమెంట్సు ఆఫ్ కామర్స్ అండ్ అకౌంటెన్సీ-వుంటాయి.

ఫర్నిచరు తదితర వరికరాలకు ధనం మంజూరుచేసినట్లుకూడా తెలుస్తున్నది.

గ్రామోద్యోగులు

జిల్లా గ్రామోద్యోగుల నంఘకార్యవర్గ నమావేశం 10-8-66 తేది మ. 3 గంటలకు గూడూరు శకుంతల భవనంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ పల్లారు దశరథరామయ్యగారి ప్రకటన.

దొంగనోటు-పోరబాటు

గతవారం ప్రకటించిన దొంగ వది రూపాయలనోటు వార్తలో ఒక పొరపాటు జరిగింది. కంపెనీవాళ్ళు స్టేట్ బ్యాంకులో కట్టిన రూ. 12,800 లలో ఎక్కువభాగం అంధ్రబ్యాంకినుండి డ్రాచేసిందని ప్రకటించాము కాని అంధ్రబ్యాంకులో డ్రాచేసింది రూ 2500 లని, అదికూడా 25 వందరూపాయల కాగితాలని, చిల్లరనోట్లు లేవనితెలిసింది. అంటే అంధ్రబ్యాంకినుండి డ్రాచేసిన మొత్తంలో పదిరూపాయల కాగితమేలేదన్నమాట. ఈ పొరపాటుకు దింతిస్తూ, దీన్ని గమనించవలసిందిగా పాఠకులను కోరుతున్నాము.

గతవారం వార్తలో మా వుద్దేశ్యంకూడా అ వదిరూపాయల కాగితం వలాసిరోట నుండి వచ్చిందని అపాదించడంకాదు; ఎక్కడనుండివచ్చిందో తెలుసుకునే అవకాశంలేదని నొక్కిచెప్పటం మాత్రమే.

మరణం

న్యాయవాది పి. మన్నారరావు నాయుడుగారి కుమార్తె, మద్రాసులో న్యాయవాద వృత్తిలో వుండిన కుమారి నర్వజ్ఞత 20 వ తేది మరణించిందట.

మన్నారరావునాయుడుగారు నీతినిజాయతీలుగల అధికారిగా పేరుపొందినవ్యక్తి. అందుకు వ్రతివలంకావాలు, వారి కుటుంబం ఈవిధంగా నామరూపాలు లేకుండా పోవడం!

నర్వజ్ఞత మేనమామకు, వారి కుటుంబీకులకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

ఉపన్యాసాలు

నెల్లూరు దివ్యజ్ఞాన నమాజం అధ్యర్యంలో, మూలాపేటలోని నమాజ భవనంలో కోయంబత్తూరు థియోసఫిస్టు శ్రీ ఎం.ఎ. రెహమాన్‌గారు ఆగస్టు 2 వ తేదినుండి 11 వ తేదివరకు వివిధ మత శాస్త్రాలను గూర్చి వుపన్యసిస్తారు. 7 వ తేది మాత్రం వీరి వుపన్యాసం బుచ్చిరెడ్డిపాళెంలో మేనకూరు వారి భవనంలో జరుగుతుంది ఉపన్యాసాలు రోజూ సా. 6-30 గంటలకు ప్రారంభమవుతాయి.

విలువైన వుపన్యాసాలు; దివ్యజ్ఞానులే కాదు, సామాన్య జ్ఞానులుకూడా తప్పక వినతగినవి.

రాజేలి డెకాయిటీ-అరెస్టులు లేదు

రాజేలి డెకాయిటీకి నంబంధించి ఇంతవరకు అరెస్టులేమీ జరగలేదు. రాజేలి, పార్థవల్లి డెకాయిటీలను చేసింది ఒకరని పోలీస్ నమ్మకం. అందువల్ల ఒకటి బయటపడితే రెండోదికూడా వెల్లడైనట్లే.

ఈ దోపిడిదార్లను వట్టుకోడానికి ఇంకెన్నోరోజులు పనిలేదని ఎస్. పి. శ్రీ శరణ్యాగారు అంటున్నారు. అమాకీ దొరికినట్లేవుంది.

గూడూరు ప్రమాదం

మస్తానమ్మ అనే 40 వింధ్ర స్త్రీ 28 వ తేది అర్ధరాత్రినమయంలో గూడూరు నార్తు క్యాబిన్‌వద్ద రైలుకమ్మలు దాటుతూ ప్రమాదవశాత్తు గూడ్సు క్రింద వడగా, రెండుకాళ్ళు మోకాళ్లవరకు తెగిపోయాయట; తలకుకూడా బలమైన దెబ్బలట. ప్రమాదస్థితిలో నెల్లూరు పెద్దాసువత్రికి తీసుకరాబడిందట.

అమరజీవి సమితి: కోరాడ ప్రదర్శనలు

న్వర్గస్థులైన నాయకులను స్మరించడానికే వోపికలేని రోజులివి. అట్టాంటి యీ రోజుల్లో 'అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకనిధి' పేరుతో హైదరాబాద్‌లో వొకనంస్థ వెలసి సేవా కార్యకలాపాలను నెరవుతున్నదంటే ఆశ్చర్యమే వేస్తుంది. ఈ రాష్ట్రస్థాయి స్మారకనమితి నిర్వాహకులు శ్రీ మోటూరు సత్యనారాయణగారు ప్రస్తుతం నెల్లూరులో వున్నారు. ఈ రాష్ట్ర నంస్థకు అనుబంధంగా నెల్లూరు జిల్లాలో కూడా వొక నమితిని యేర్పరిచి పొట్టి శ్రీరాముల పేరుతో వుచితవైద్యశాల మొదలైన సేవానంస్థలను నెలకొల్పాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి ఆలోచన. ఈ దనబోయినవారి విగ్రహాలనుదిద్దిబొమ్మలు మాదిరిగాచేసి కోర్డ కూడలిలో ఆదివ్యరించవలసేరంటే యీ సేవా నంస్థలు వారి పేరును ఆపాదించడం ఎంతో వుచితంగా వుంటుంది. అడ్వకేట్ డి. సి. రాఘవయ్య, ఎం. సుందరాచారి వ్రభృతులు యీ విషయమై కృషి చేస్తున్నారు. ఈరోజు సాయంత్రం రేకాల లక్ష్మినర్సారెడ్డిగారి యింటిలో నమావేశంకూడా యేర్పాటు చేశారు. అవ్వుడే వివ్వలవీరిలో వొకగుప్త దాత తనగృహాన్ని యీ వుదిత వైద్యశాలకిచ్చేందుకు అంగీకరించారట అగస్టు 9 వ తేది సాయంత్రం టౌన్‌హాల్లో 'కోరాడ నాట్య ప్రదర్శనలు' యేర్పాటుచేసి కొంత నిధిని వసూలు చేయాలనే యోచనకూడా వున్నట్లున్నది.

చిత్రకారుడు 'కౌతా'కు సన్మానం

జిల్లా విద్యాశాఖాధికారి అధ్వర్యంలో ప్రతిజిల్లాలో పరంవరగా కళాకారుల సన్మానం జరుగుతున్నది. నెల్లూరుజిల్లాలో అరవసన్మానంగా కావలి 'ఇవ్వర్ కారతి' చిత్రకళాదార్యులు శ్రీ కౌతా రామమోహన శాస్త్రిగారికి కావలిలో మొన్న ఆదివారం సన్మానం జరిగింది.

శ్రీ కౌతా పేరెన్నికగన్న ఆంధ్రకళాకారులు. దాలకాలం బ్రిటన్‌లో ప్రవంచ కళాకారుల సరసర మెలిగిన వ్యక్తి. ప్రత్యేకించి 'పోర్‌ట్రెయిట్' చిత్రకళలో వంచితులు. ప్రస్తుతం కావలి ఇవ్వర్ కారతి కళాశాలలో చిత్రకళాధ్యాపకులుగా వుంటున్నారు.

మొన్న 24 వ తేది కావలి ఎ. వి. ఎం. హైస్కూలుభవనంలో జరిగిన ఈసన్మాన సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. వి. భుజంగరాయశర్మగారు అధ్యక్షత వహించగా, శ్రీ కె. వి. రమణారెడ్డిగారు కౌతా వారి చిత్రకళా కౌశలాన్నిగూర్చి శ్లాఘిస్తూ ప్రసంగించారు. డి. ఇ. వో. శ్రీ బసవ రాజుగారు ప్రభుత్వపరంగా శ్రీ కౌతావారికి రు 116 లు నమర్పించి సన్మానించారు. డివ్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ సుందరరావు వందన సమర్పణ చేశారు.

కళాకారులకు జిల్లా, రాష్ట్ర, దేశ సరిహద్దులుండకూడదు. కౌతావారు నెల్లూరు వారు కాకపోయినా యివ్వుడీ నెల్లూరు జిల్లా సన్మానాన్ని బడసి ధన్యులయ్యారు.

ఎలక్ట్రిసిటీ డబ్బు 30 వేలు 'గుటకాయస్వాహా!

కావలి డివిజన్ విద్యుచ్ఛక్తి నర్కిల్‌కు చెందిన బుచ్చి ఆఫీసు బిల్లుకలెక్టరు అచుట్టువ్రక్కలగల గ్రామాలలోని కరెంటు వినియోగదారులకు దొంగ రశీదులిచ్చి దాదాపు 30 వేల రూపాయలు తోంచేసి ప్రస్తుతం వరారీలో వున్నాడట. ఈ మొత్తం 10-15 వేలేనంటున్నాడు మరి కొందరు. ఏమైతేనేం యిదొక విచిత్రమైన దొంగతనం. తమ బిల్లుల మొత్తం ముట్టినట్లుగా రెవిన్యూ స్టాంపువేసి విద్యుచ్ఛక్తిశాఖ ముద్రవుండే అచ్చురశీదులు వినియోగదారులకు యివ్వడం జరిగిందట గాని, ఈ మొత్తాలు ప్రభుత్వ ఖజానాకు అ నదరు బిల్లుకలెక్టరు జమకట్టలేదట. అ త ను మరోచోటికి బదలీచేయబడగానే యీ బండారమంతా బయటపడిందంటున్నారు. అచుట్టువ్రక్కల గ్రామస్థులనుండి అనామత్తుగాకూడా కొన్ని మొత్తాలు తీసుకొని అదికూడా జమచేయలేదట!

ఇదంతా బయట వడడంతో అబిల్లు కలెక్టరు ప్రస్తుతం వరారీలో వున్నాడని తెలుస్తున్నది. ఈ తతంగంలో మరొక అరడజనుమంది వుద్యోగస్తులుకూడా చేరి వున్నారంటున్నారు పాపం అ రశీదులు పొరపాటున పోగొట్టుకున్న వినియోగదారులు లబోదిబోమని మొత్తుకొంటున్నారు.

ఏమైనా యీ ఎలక్ట్రిసిటీ బిల్లుల విషయంలో దాలఅందరలు జరుగుతున్నాయి. బిల్లుకలెక్టర్లు, సూపర్‌వైజర్లు,అకౌంటెంట్లు,



డాక్టరు శ్రీనివాసులురెడ్డి

ప్రస్తుతం విశాఖపట్నంలో పనిజేస్తున్న డా.ఆల్తూరు శ్రీనివాసులురెడ్డిఎం.బి.,బి.ఎస్ చికాగోలోని బుకానీ హాస్పిటల్‌లో పనిజేయుటకు 24 వ తేది బయలుదేరి అమెరికాకు పోయారు. అక్కడ వారి అర్హులంతారంది నెలకు 325 డాలర్లు (రూ 2500 లు) వేతనం యిస్తారు. ఇది మిషన్ హాస్పిటల్. అంటే సేవాధ్యేయంతో పనిజేసే హాస్పిటలు.

డాక్టరు శ్రీనివాసులురెడ్డి మినగల్లు వాసి, అధ్యుదయ కర్షకుడు శ్రీ అల్తూరు కోటారెడ్డితమ్ముడు; ప్రముఖ కంట్రాక్టరు శ్రీ అల్తూరు రామారెడ్డి సోదరుని వుత్రుడు.

డివ్యూటీ డీఫ్ అకౌంటెంట్లు అని వున్నారుగాని నరికాయిన అజమాయిషీ వున్నట్లు లేదు. వూర్వం వ్రతిమెయిన్ దగ్గర వొక కార్డు పెట్టేవారు. వాడిన యూనిట్ల వివరాలు అ కార్డులో వ్రాసేది. ఇవ్వుడది తీసేశారు. వాళ్లివ్వం వచ్చినంత వేసేయవచ్చు.

ఈకర్మకాండ గురించి ఒక వున్నతాధికారి దర్యాప్తు చేస్తున్నారనీ, కొందరిని అవ్వుడే నస్పెన్షన్‌లోకూడా వుంచడం జరిగిందని అంటున్నారు. వ్రభుత్వం వెంటనే తగుచర్యలుతీసుకొని నేరస్తులను శిక్షించడం వరువుగావుంటుంది. ఈబిల్లు చెల్లింపుల విధానాన్ని క్రమబద్ధంచేయడం కూడా అవనరం.

బాలాజీ చిట్‌ఫండు

బాలాజీ చిట్‌ఫండు వార్షిక వార్షికోత్సవాన్ని వురస్కరించుకొని శ్రీ గడ్డం కృష్ణారెడ్డి 16 వ తేది మిత్రులను, శ్రేయోభిలాషులను అహ్వానించి వలవుష్పాలతో సత్కరించారు.

కృష్ణారెడ్డి సహృదయుడు. అందువల్ల వ్యాపారమూ నలక్షణంగా సాగుతుంది.

సీటిమట్టం

ఈ వారంలో పెన్నకి సీళ్ళు వచ్చాయి. నెల్లూరు ఆనకట్టవద్ద 12.8 అడుగులువచ్చి, ఈరోజు 10.8 అడుగులకు తగ్గింది. 29 వ తేది సీటిమట్టం-

నెల్లూరు ఆనకట్ట పైన		0.8 అ.
నంగం ఆనకట్ట పైన		1.5 అ.
కనిగిరి రిజర్వాయరు		17.6 అ.
సర్వేపల్లి	,,	5.7 అ.
నెల్లూరు చెరువు		10.8 అ.

నెల్లూరు బజారు

మొంగొలుబుల 8½ కే (వుట్ట)		460-00
కి వి.	,,	460-00
కేనర్లు	,,	360-00
ఈశ్వర్లు	,,	330-00
రాగులు	,,	600-00
జొన్నలు	,,	650-00
నల్లలు	,,	650-00
వేరుశెనగ	,,	620-00
ఉలవలు	మూము	38-50
పిల్లిపెనర్లు	,,	40-00
వచ్చపెనలు	,,	47-00
నల్లపెనలు	,,	50-00
కందులు	,,	50-00
మినుములు	,,	57-00
చేతమిర్చి	కిలో	5-00
చింతవండు	,,	1-50
బళారినూనె	,,	4-90
బెల్లం		0-70

కోవూరు పంచాయతీ పనులకు టెండరు నోటీసు

యీ క్రింది కనువరచిన వనులకు సీలువేసిన టెండర్లు 16-8-66 తేదిన మధ్యాహ్నము 3 గంటలకు కోవూరు పంచాయతీ యెక్జిక్యూటివ్ అఫీసరువారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని కోవూరు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. నదరు టెండరు అదేరోజున మధ్యాహ్నము 3 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల ముందు పరిశీలించబడును. టెండర్లు అంగీకరించబడినట్లు తెలిసిన మూడురోజుల లోపల అగ్రిమెంటు వ్రాసియిచ్చి, నదరు వనిని అగ్రిమెంటులో చూపబడిన కాలములో పూర్తిచేయవలయును. యితర విషయములు ఆఫీసు వనిచేయు కాలములో వచ్చి తెలుసుకొనవలయును.

పనిపేరు	టెండరు మొత్తము	ధరావతు కట్టవలసిన మొత్తము
(1) అత్తివల్లివారివీధిలో మెటల్ వేయుట	రు. 1100/-	రు. 55/-
(2) కోనేటి కయ్యాలలో వెంకటపలం యింటివద్ద నుండి డ్రయిను కట్టుటకు.	రు. 2000/-	రు. 100/-
(3) కోనేటి కయ్యాలలో దాను యింటికి పోవు దారిలో గుండ్లకాలువపై కల్వర్టు కట్టుట	రు. 1400/-	రు. 70/-
(4) కొత్తరోడ్డులో ఉత్తరవైపు మొదటివీధిలో మురికి కాలువ కట్టుట	రు. 750/-	రు. 40/-
(5) G. N. T. రోడ్డు మంది వల్లెపాశెమునకు మట్టిరోడ్డు వేయుట	రు. 1650/-	రు. 85/-
(6) ట్యాంకురోడ్డులో 113/3 భర్లాంగులో ఉండు బావికి రిపేర్లు చేయుట	రు. 750/-	రు. 40/-
(7) గాంధిపార్కు రిపేరు చేయుట	రు. 1300/-	రు. 65/-

—కె. రామిరెడ్డి,

ఎక్సిక్యూటివ్ అఫీసరు - కోవూరు పంచాయతీ - కోవూరు. నెల్లూరుజిల్లా.

జన్మదిన ప్రశంస

శ్రీ బ్రహ్మానందరెడ్డి

శ్రీ మరుపూరు కోదండరామ రెడ్డి

(ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి 58 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వ్రాసినది.)

* * *

ఆంధ్రామాత్యశేఖరా,
వినయవివేకభూషణా,
కాసు బ్రహ్మానంద రెడ్డీ–విజయీభవ!
గోనబుద్ధారెడ్డి రామకథామృతప్రోద్గత
ధవళకీర్తి!
కవిసార్వభౌమ శ్రీనాథపోషక
వీరభద్రారెడ్డి ధర్మదీక్ష!
కవితావధూటీ కల్యాణమండపస్థిత
వేమమహీపాల పాలనావటిమ!
షట్చక్రవర్తుల కథానిర్మాత మల్లారెడ్డి
రాజనీతిప్రతిభ!
విఠ్ఠల భూవిభు ఉత్తరరామగాథా వినిర్గత
కారుణ్యధార!
కాటయవేమయ్య విజయబాహాసిప్రతితో
విద్యుమందిన–కాళిదాసకవీంద్ర
నాటకత్రయ వ్యాఖ్యాన పాండితీగరిమ!
ప్రబంధపరమేశ్వర–ఎఱ్ఱనమిత్రుడు–
కొండవీటి కళాతపస్వి–కర్పూర రాయల
నాట్యశాస్త్ర వివరణ సాంద్రసారళంబు!
కవియోగి వేమన దేశికానుంగు కవిత్వ
నైతిక జ్యోతిర్లేఖ!
పల్నాటి వీరవనిత నాగమ్మనాయికా
క్షాత్రఖడ్గ నిశితధార!
ద్విపద భారత కీర్తికాంతనేలిన
బ్రహ్మపాటిరెడ్ల మహితయశము!
కవిరాజకోటికి దినవెచ్చమిచ్చిన
వంటమైలారవిభుని ఔదార్యవైభవంబు!
ఆధునికాంధ్రవాఙ్మయ ప్రశస్తికి
వరగల్లుగావరలిన గద్వాలసంస్థాన
గౌరవంబు!
నిశ్శంక దుర్గాధీశ–సాళ్వరెడ్డి
వీరవనితల నవాగమనఖ్యాతి!
గ్రామాధిదేవులై గ్రామసీమలనేలు
రెడ్డిపేరంటాండ్ర పాతివ్రత్యమహిమ!
కట్టమంచి మేధావి వాక్సుధామాధురీ
చకిత వాఙ్మయ విలసనంబు!
దైవసంపత్పూర్ణ ఓమండూరు
రామస్వామి రాజ్యపాలనా విశిష్టవిభూతి!
హిందూముస్లిం సమైక్యతామూర్తి
పింగళి కొత్యాలు దీనజనోద్ధరణ నిరతి!
లలితకళాలోల బెజవాడ గోపాలు
సాంస్కృతిక చారుశోభ!
ధర్మకవచమై మిమ్ము బ్రోచునెవుడు!
మీ పాలనాశక్తికి వదునుపెట్టు!
మీయశశ్చంద్రికలకు
అమృతత్వ మబ్బజేయు!
మీ పాలన ప్రతిష్టలకు
శాశ్వతత్వంబువొసగు!!

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాత)

గుంటూరు	24	8	20
నెల్లూరు	22	14	12
చిత్తూరు	19	14	10
అనంతపురం	15	13	5
కర్నూలు	21	16	11
హైదరాబాదుసిటీ	15	8	7
హైదరాబాదుజిల్లా	8	1	7
ఆదిలాబాదు	9	5	6
ఖమ్మం	9	5	6
కరీంనగర్	12	5	11
మెదక్	12	6	9
నిజామాబాదు	9	7	8
మహబూబునగర్	13	9	10
వరంగల్లు	11	6	6
నల్లగొండ	11	5	6
	308	185	203

పై పట్టిక ననుసరించి, పుళయవర్గాల అంచనాలు ఎలా వున్నాయో అర్థమవుతుంది. ఇందులో ఎవరిలెక్కలు కరెక్టో తెలియదు. కనీసం ముప్పయి సంక్షేమం ది అరువురికి మోసం చేస్తున్నారనటో వచ్చును.

ఆయా జిల్లానాయకులతో మాట్లాడగా తేలేదేమిటంటే తెలంగాణాలో వుళయ ఉభయవర్గాలకూ దాదాపు చెరిసగం బలముంటుంది. రాయలసీమ, నెల్లూరు, చిత్తూరులో సంజీవరెడ్డి వర్గానికున్న మెజారిటీకి, గుంటూరుజిల్లాలో బ్రహ్మానందరెడ్డిగారికి నిస్సందేహంగావున్న మెజారిటీ సరిపోతుంది. ఇక మిగిలేది కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు. వీటిలోకూడా కృష్ణా, పశ్చిమ గోదావరిలో బలాబలాలు దాదాపు సరిసమానంగా వుంటాయి. మిగిలేది శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరిజిల్లాలు. ఇక్కడే వుళయులూ పెద్దమెజారిటీని ఆశిస్తున్నారు. ఈ జిల్లాల్లోని మెజారిటీసభ్యుల వైఖరిపైనే భవిష్యదాంధ్ర రాజకీయాల స్వరూపం ఆధారపడివుంది.

అద్దంకిలో స్టేట్‌బ్యాంకు

మొదటిరోజునే రికార్డు డిపాజిట్

స్టేట్ బ్యాంకువారు గ్రామసీమల్లోకూడా తమ బ్రాంచీలనుయేర్పరచి మారుమూల ప్రాంతాలకుకూడా బ్యాంకింగ్ వసతులను విస్తరింపచేస్తున్నారు. హైద్రాబాద్ సర్కిల్‌లో యిప్పుడీ అద్దంకి స్టేట్‌బ్యాంకు బ్రాంచి 87 వది అవుతుంది. 26 తేది ఉదయం అద్దంకిలో స్టేట్ బ్యాంకు ప్రారంభోత్సవం సందడిగా, వేడుకగా జరిగింది. ఒంగోలుతాలూకా పోలీస్‌అధికారి శ్రీ కోకా సుబ్బారావు బ్రాంచిని ప్రారంభించారు. హైదరాబాద్ స్టేట్ బ్యాంకుసర్కిల్ డిప్యూటీ కార్యదర్శి శ్రీ బి. కె. ముఖర్జీ బ్యాంకు స్మాల్ సేవింగ్స్‌పథకాన్ని ప్రారంభిస్తూ డిపాజిటర్లకు ప్రత్యేకబహుమతి వసతులతో ప్రారంభించేబ్రాంచిగా రాష్ట్రంలో యిది మూడవది అని పేర్కొన్నారు. పొదుపు ప్రాముఖ్యతనుగూర్చి, పొదుపు పథకాలనుగూర్చి ప్రసంగించారు.

బ్రాంచి ప్రారంభించిన మొదటిరోజునే 1 లక్ష 75 వేల మేరకు 272 డిపాజిట్ అకౌంట్లు రావడం ఆశ్చర్యకరమన్నారు. స్టేట్ బ్యాంకుబ్రాంచిలలో యిది మొదటి రికార్డని తెలుస్తున్నది.

ఒంగోలు స్టేట్ బ్యాంకుఏజంటు శ్రీ పి. రామమూర్తి పత్రికావిలేఖరులకు ప్రత్యేక వసతులు ఏర్పాటుచేసి, ఒంగోలు పత్రికా ప్రతినిధులను అద్దంకికి తీసుకొనిపోయారు. శ్రీ పి. రామమూర్తిగారు సభాప్రారంభంలో స్వాగతంచెప్పగా, అద్దంకి బ్యాంకిఏజంటు శ్రీ ఎస్. విజయరాఘవన్ వందనసమర్పణచేశారు.

బ్యాంకింగ్‌అలవాట్లలో అద్దంకి ప్రజలు చూపిన రికార్డు శ్లాఘనీయమైనది. ఇతోధికంగా ఈబ్రాంచి అభివృద్ధిచెందగలదని విశ్వసిస్తున్నాం. —మా ఒం. వి.

కోర్టుతీర్పులు

5 రూ. లకు 5 సం. ల కఠినశిక్ష

ఆశ్చర్యమేమిటి. ఆవేశం గ్రుద్దిన, 5 రూపాయలకోసం 5 సంవత్సరాల జైలుశిక్ష తెచ్చుకోవటమేమిటి? 11-4-66 తేది రాత్రి 9 గంటలకు కందుకూరు తాలూకా ఉలవపాడు గ్రామ హరిజనవాడలో రావినూతల కోటయ్య తీసుకున్న 5 రూపాయల అప్పు యివ్వలేదన్న కోపావేశంతో రావిపాటి బాలయ్యను బియ్యం దంచుకొనే రోకలితో కొట్టగా సదరు బాలయ్య 13 తేది గవర్నమెంటు పెద్దాసుపత్రిలో చనిపోయాడనే నేరంపై నెల్లూరు అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ టి. ఎన్. శాస్త్రిగారు విచారించి ముద్దాయికి 5 సంవత్సరాల కఠినశిక్ష విధిస్తూ ఈనెల 28 తేది తీర్పుచెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పరంగా అ. ప. ప్రా. శ్రీ కొండా రామచంద్రారెడ్డిగారు, ముద్దాయిపరంగా ప్రభుత్వనియమిత న్యాయవాది బి. నరసింహారావుగారు వాదించారు.



డాక్టరు శ్రీమతి రమణ

నెల్లూరుతాలూకా సౌత్ ఆమంచర్లవాసి డాక్టర్ ఎజ. రంగయ్య చౌదరి ఉన్నతవిద్యకై అమెరికాకు వెళ్లివున్నారు. ఇప్పుడు ఆయన సతీమణి డాక్టరు శ్రీమతి రమణకూడా అమెరికాకు పోయారు. డాక్టరు శ్రీమతి రమణ ఎం. బి. బి. ఎస్. లో ప్రథమురాలుగా వుత్తీర్ణులై స్వర్ణపతకాన్ని పొందారు. డి. జి. ఓ. లో కూడా మొదటివారుగా వచ్చి స్కాలర్‌షిప్పుపొందారు.

డాక్టరు రంగయ్యచౌదరి శ్రీ నంబూరు సుబ్బరామానాయుడు కుమారుడు.

భార్య చావనూ చచ్చింది-జైలు తప్పనూ తప్పింది!

కల్లు విషయంగా వచ్చిన తగాదా మూలంగా భార్య చచ్చింది. భార్య చచ్చిన విషాదంలో కేసు తప్పిపోయి జైలుశిక్ష తప్పిందనే సంతోషం ఏపాటిది? 13-4-66 తేది రాత్రి 9 గంటలకు రాపూరు తాలూకా కట్టుబడివల్లె గాండ్లపాలెంవాసి కల్లు గీసుకొనే బడుగు వెంకయ్య కల్లుతెచ్చి యింటిలో పెట్టగా భార్య అదెమ్మ భర్తకు తెలియకుండా అమ్మివేసిందనే తగాదాలో కోపంవచ్చి వంగాలకర్రతో కొట్టగా సదరు అదెమ్మ మరరోజు చనిపోయిందన్న నేరంపై నెల్లూరు సెషన్సుజడ్జి శ్రీ బి. చంద్రశేఖరరెడ్డిగారు విచారించి ప్రాసిక్యూషన్ నరిలేదని కేసు కొట్టివేస్తూ తీర్పుచెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పరంగా శ్రీ పి. శ్రీనివాసులుగారు, ముద్దాయిపరంగా గూడూరు న్యాయవాది శ్రీ పి. సి. రెడ్డిగారు వాదించారు.

వ్యాసభాగవతము

వ్యాసుని సంస్కృత భాగవతానికి మన దదలవాడ జయరామశాస్త్రిగారు టీకాతాత్పర్యాలువ్రాస్తూ, పోతన పద్యాలు వుల్లేఖిస్తూ రచన సాగిస్తున్నారు. వ్యాస భాగవతంలో 18,000 శ్లోకాలున్నాయి; 12 స్కంధాలు.

శాస్త్రిగారి టీకా తాత్పర్య సహిత వ్యాస భాగవతంలో దశమస్కంధము అచ్చులో వున్నది. శాస్త్రిగారిఆకృషిపూర్తి కావాలని, అన్ని స్కంధాల అచ్చుకు దాతలు లభ్యమై ప్రజల మధ్యకు రావాలని మా ఆకాంక్ష.

సైకిల్ పోయింది

20-7-66 తేది సా॥ 5 గం॥కు నెల్లూరు నవాబుపేట తడికలబజారు ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్ ఆఫీసువద్ద నా సైకిల్ ఎవరో తీసుకపోయినారు. హెర్క్యులెస్‌బండి. హేండిల్‌మీద టి. వి. ఆర్. రెడ్డి మూలపేట - నెల్లూరు అని పేరు వున్నది. సైకిల్ నెం. E. R. 3794 రు. ఆచూకి తెలిపినవారికి మంచి బహుమానం ఇస్తాను.

తుమ్మల వెంకటరామిరెడ్డి,
రాజాగారివీధి మూలప్పేట - నెల్లూరు.

సెకండరీగ్రేడు లేడీటీచరు కావలెను

ఇనమడుగు S. W. పద్మావతి గరల్సు హాస్టల్లో మ్యాట్రనుగా పనిచేయుటకు సెకండరీగ్రేడ్ లేడీటీచరు అవసరము. రాగోరువారు యీ దిగువ చిరునామాకు అర్జీ పంపుకునేది.

పలగాటి రాఘవరెడ్డి,
ఇనమడుగు పోస్టు
కోవూరుతాలూకా, నెల్లూరుజిల్లా

ట్రాక్టరు అమ్మబడును

ఫోర్డుసన్‌మేజరు, 52 H.P, ట్రైలర్, కల్టివేటరు యింకను యితర సామానులతోటి మంచి అర్డరులో వున్న ట్రాక్టరు అమ్మబడును.

పి. బాలకృష్ణారెడ్డి,
(శ్రీ శుభోదయ చిట్ & పని నర్కులేషన్ కంపెనీ.)
12/230 మిద్దెమీద - చిన్నబజారు.
నెల్లూరు.

హుజూర్‌నగర్ మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

E. P. 35 of 64. O. S. 22 of 56
సాముల నాగిరెడ్డి —డిక్రీహోల్డరు.
తుమ్మా గోవిందు —జె. డెట్టారు.

పై ఇ. పి. లో ప్రతివాది తాలూకు ఈ క్రింద వివరించిన ఆస్తి 20-8-66 తేదిన పగలు 11 గంటల నుండి పై కోర్టువారి యెదుట డిక్రీమొత్తము మరియు ఖర్చులు వగైరా రు. 680-45 పైనబుక్కింద వేలం వేయబడును. కోర్టువారు నిర్ణయించినసదర రు. 500/- లు సదరుఆస్తి గవర్నమెంటువారి అబ్కారి బకాయి రు. 285-12 పై. గాను జప్తుచేయబడి యున్నది. పై గవర్నమెంటు బాకీకి లోబడి వేలము జరుగును.

ఆస్తివివరము:- నల్లగొండజిల్లా, హుజూరు నగర్ తాలూకా, హుజూరు నగర్ సబ్ రిజిష్టరీ ఇలాకా, మేళ్ళచెర్వు పంచాయతీ లిమిట్సులో యున్న పాత డోర్ నెం. 8/95 కు, కొత్త డోర్ నె 8/84 కు గల నివేశపు మట్టిమిద్దె మరియు ఖాళీ స్థలము కు హద్దులు:- [తూ] మామిడి లింగయ్య యిల్లు [ద] రాజవీధి [ప] బజారు [ఉ] తుమ్మా సైదులు యిల్లు.

—కాకర్ల శ్రీనివాసరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

Visvodaya Boys' High School, Kavali.

(Nellore Dist)

Applications are invited for the post of Grade II Telugu Pandit to reach the undersigned on or before 1—8—66 with a copy to the District Educational Officer, Nellore. Salary and D. A. as per Government rates.

(Sd.) D. Ramachandra Reddy
Correspondent.

దేవస్థానం భూములు కౌలుకు వేలం!

సవరణ

ఈ సంచిక 3-వ పేజీలో ప్రకటించిన అల్లూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవ స్వాములవారి భూములు కౌలుకు యీయాంములో యివ్వబడును అని వున్నది. సదరు యేలము భూమువద్దనే జరుగును అని భావించవలెను.

—ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

బర్రె పోయింది

రంగనాయకులపేటలో పెన్నపొర్లుకట్టమీద మేస్తుండిన నాబర్రె 26 తేది తప్పిపోయింది. సామాన్యమైన ఎత్తు, ఐంగ కొమ్ములు, కండ్లనుండినీరుకారుతుంటుంది; దానితోకూడా తోకతెగిన దూడకూడావుంటుంది. బర్రె-దూడను తెచ్చిఅప్పగించినా, పోపిడితెల్పినా బహుమతి ఇవ్వగలను.

సి. బి. గుప్త
(ప్రిన్సిపాల్-పాలిటెక్నిక్)
లంగరుకంపెనీ ఎదురు-గోపురంవీధి,
రంగనాయకులపేట-నెల్లూరు.

బెన్నీవారి అనేక సరికొత్త రకముల

బెడ్‌షీట్లు - బ్లాంకెట్లు

వచ్చియున్నవి.

D. C. M., మెట్టూరు డీలర్సు

మాడర్న్ స్టోర్సు

ట్రంకురోడ్డు – నెల్లూరు

ఫోన్ :: 421

త్వరపడండి

రు. 16 లకే రు. 290 విలువా
20 వాయిదాలు–నెలకు రు. 16

వివరాలకు:

రావు అండ్ గుప్తా

4- A. C బిల్డింగ్సు,
ట్రంకురోడ్డు – నెల్లూరు.

కోవూరు మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

So. No. 260 of 1966.
శేబూరు రాధాకృష్ణారెడ్డి —వాది.
యం. మునుస్వామి – దరిశి (సమితి ఆఫీసు క్లార్కు) —ప్రతివాది.

ప్రతివాదికి దావానోటీసు:-

వాది పై నెంబరున దావా చేసినందుకు దావా నోటీసు నిమిత్తము 8-8-66 తేదికి వాయిదా వేయబడినది. సదరు తేదిన పగలు 10 గంటలకు నీవు పై కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

—యం. రామచంద్రారెడ్డి,
వాది వకీలు.

భీమవరం ప్రిన్సిపల్ మునసబ్ మేజస్ట్రేటు కోర్టులో

S.O.S. 346 of 65.E.P. 264 of 66
కునాదరాజు చినవెంకటరాజు —వాది.
చింతలపాటి సత్యనారాయణరాజు
—ప్రతివాది.

ఈ నెంబరు ప్రతివాదికి లోగడ సేల్ నోటీసు పంపించినప్పటికిన్నీ, ప్రతివాది దురుద్దేశ్యముతో సేల్‌నోటీసు తీసుకొనక నిరాకరించియున్నాడు. ప్రతివాది కోర్టుకు హాజరై తనవాదనను తెలియజేసుకొనుటకు పై కోర్టువారు 11-8-66 తేదికి వాయిదా వేసియున్నారు. సదరు తేదీ పగలు 10 గంటల లగాయతు కోర్టుయెదుట హాజరై ప్రతివాది తనవాదన తెలియజేసుకునేది.

—యం. రామలింగరాజు,
డి. హో. అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు

డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

కర్నూలు డి॥ ము॥ కోర్టులో

So. No. 411 of 1963.

E. P. No. 430 of 1965.

కూరాకుల చంద్రమౌళీశ్వర శెట్టి అండ్ కంపెనీ — వాది.

(1) పాలగిరి శివారెడ్డి (2) ఆ. చంద్రశేఖర రెడ్డి (3) ఆ. వెంకటసుబ్బారెడ్డి తిరెడ్డి కొత్తపల్లె - ప్రొద్దుటూరు తాలూకా. —ప్రతివాదులు.

ఈ వాది ఈ డిక్రీ అమలు జరుపుచూ P. W. D. కంట్రాక్టు మొత్తము మీకు చెందవలసినది; జప్తీచేయించి ఈ కోర్టుకు తెప్పించకోరినారు. ప్రతివాదులకు అక్షేపణలు వున్నయెడల వాయిదా 10-8-66 తేదిన పగలు 10-30 గంటలకు ఈ కోర్టులో తెల్పుకోవలయును. లేకున్న యెక్సుపార్టీగా వుత్తర్వుకాబడును.

— కె. సి. నాగప్ప - వాదిఅడ్వకేటు.

పార్వతీపురం డి॥ ము॥ కోర్టులో

O.S. 147 of 64. E.P. 617 of 64

యర్ర కృష్ణమూర్తినాయుడు .... — డిక్రీహోల్డరు.

రెడ్డి జగన్నాధనాయుడు — జెడ్జిమెంటు డెట్టరు.

వేలము ప్రకటన:-

శ్రీకాకుళంజిల్లా, బొబ్బిలి తాలూకా, అడ్డుమండభరి వెంగవలస గ్రామములో యున్నటువంటిన్నీ జె. డి. కి పూర్తిఅయిన విక్రయపు హక్కు గలిగినటువంటిన్నీ జె. డి. స్వాధీనానుభవములలో వున్నటువంటిన్నీ, రాజమార్గమునకు దక్షిణశ్రేణి వెగువవీధిలో గల ముందు-వెనుకా ఖాళీ ఓపేశన సహితమైన యావదంగములతో కూడిన [తూ—ప] షుమారు ఆరుమూరలు [ఉ—ద] లకు నూరుమూరలున్నూ కొల్తలు గలిగిన పెంకుటియిల్లు పై కోర్టువారి యెదుట 16-8-66 తేదిన పగలు 11 గంటలు మొదలు, సాయంత్రం 5 గంటల వరకు యాలం కాబడును. గాన వలయువారు యాలములో పాడుకొనవచ్చునని యిందుమూలముగా ప్రచురపర్చడమైనది.

—సర్కారుపాట రూ. 1000/- లు.

రెడ్డి జోగినాయుడు ఇ. ఎ. 1234/65 నెంబరున దాఖలుచేసిన క్లయిం పిటిషను 30-5-66 తేదిన కొట్టివేస్తూ డి. హో. కు అతనివలన ఖర్చులు యిప్పించినారు.

—ద్వివేదుల సత్యనారాయణ, డిక్రీహోల్డరు అడ్వకేటు.

అనంతపురం
సబ్ జడ్జిగారి కోర్టులో

E. P. 128 of 65. O. S. 6 of 58.

యల్. చిన్నపరెడ్డి — డిక్రీహోల్డరు.

ఎం. వీరభద్రప్ప S/o శివప్ప, గొనహాళ్, చిక్కబయనూర్ పోష్టు - బళ్ళారిజిల్లా — జెడ్జిమెంటు డెట్టరు.

పై నెంబరులోని డిక్రీహోల్డరు O. S. నె. 6/58 రులోని డిక్రీని అమలు జరుపుటకు అర్జీని దాఖలు చేసుకున్నందున సదరు అమలు జరుపుటకు ఆక్షేపణలున్నయెడల జె. డెటారు పై కోర్టులో 20-8-66 తేదిన పగలు 11 గంటలకు హాజరై తెల్పుకొనవలెను. లేనియెడల అతని పరోక్షంలో అర్జీ విచారించబడునని యిందుమూలంగా తెలుపడమైనది.

— కె. శేషనారాయణ, డిక్రీహోల్డరు అడ్వకేటు.

కాలసర్పం కాటువేసింది

(4 వ తరువాయి)

పోలిస్తోందేమో? తన కన్నీళ్ళుచూసి అదీ కన్నీళ్లు కారుస్తోందేమో?

తలుపువైపు చూస్తోంది మాలచ్చి. డాక్టరును పిలుచుకొస్తానని నూకాలు వెళ్లి అరగంటయింది. ఇంకా అంతులేదు. తనకి ఆశలేదు. తనగుడిసెలో ఏం లాభం వుంటుందని వొస్తాడు డాక్టరు? పిల్లాడి గంజికి రాగిపైసాలేని తను అతనికే మిస్తుంది? ధర్మానుపత్రిలో రంగునీళ్లవల్ల పిల్లోడు మరీ చెయిదిక్కకుండాపోయాడు. అల్లకైనా లంచం యివ్వాలిగా! యెలాగైనా డాక్టరును పిలుచుకొస్తానని వెళ్ళింది నూకాలు.

పక్కగుడిసెలో ప్రసవవేదన పడుతున్న బక్క పేగులనుచూసి తండ్రి నవ్వుతుంటే ఆపేగుల్లోని పిండం బోరుమంటూ పిడుస్తోంది మరునాటిని తలుచుకొని.

మాలచ్చి కళ్లు వరదలుగట్టాయి.

చూరుకింద చేరిన గజ్జికుక్క చలికి వణుకుతూ మళ్లీ ఏడుపు మొదలెట్టింది. 'ఛీ! పాడుకుక్క' అనుకుంటూ మాలచ్చిమి దాన్ని తరిమింది.

రెండ్రోజులుగా మాలచ్చి పచ్చిమంచి నీళ్లు ముట్టలేదు నిద్రపోలేదు. గుండెల లోపల వగుళ్ళు క్రమంగా విచ్చుకుంటున్నయ్. రెండేళ్లకిందట లేని యీ పిల్లాడిని గురించి తనకీ ఆవేదన యెందుకు? తనలోని 'తల్లి' వల్లనే!

పిల్లాడు కదల్లేనిస్థితిలో పడుకున్నాడు. మాలచ్చి ఆపుకోలేక ఏడుస్తూ వణికేచేతులు వాడిమీద తేలిగ్గావేసి రెప్పార్చకుండా చూస్తోంది.

గుడిసె తలుపు నెట్టుకొని నూకాలు లోపలికొచ్చింది. మాలచ్చి పిడుపుమాని కన్నీళ్ళు తుడుచుకుంది.

నూకాలు వెనకనే డాక్టరొచ్చాడు. ఆమె అతనికేలాగ చూపిందో అర్థంకాలేదు.

డాక్టరు గొడుగుమడిచి లోపలికవచ్చి మంచంపక్కకెళ్లాడు. పిల్లాడి సన్నని చేతులందుకుని నాడిచూశాడు. గుండెలు వీపు పరీక్షచేసి కళ్లుచూసాడు. పెదాలువిప్పి నాలుకచూసాడు. చివరికి నిట్టూరుస్తూ వాకిట్లోకివెళ్లాడు.

మాలచ్చిమిగుండెలు తహతహలాడుతున్నె.

నూకాలు డాక్టరువెంటనేవెళ్లింది. అతను వెళ్లిపోయాడు. ఒకకాగితం పట్టుకొని లోపలికొచ్చింది నూకాలు.

మాలచ్చిమి ఆమెదగ్గరికి పరిగెత్తింది. తడిపొడిగావున్న అమెబుజాలు పట్టుకవూపుతూ "నూకాలా! డాకిటేరు ఏం సెప్పాడే" అడిగింది ఆత్రంగా.

"రోగం తానాముదిరిందంట"

మాలచ్చి నూకాలు బుజాలువదిలి వీపు చుట్టూచేతులువేసి కావలించుక పిడుస్తోంది "అయ్యో! నాకొడుకే" —అరుస్తోంది.

"ఒసేయ్ మాలచ్చి! వూరుకో యే కష్టాలు మనుసులకేగంద వొచ్చేది" ఓదార్చింది నూకాలు.

మాలచ్చిమి గుండెల్లో ఏదో రగులుకుంటున్నట్టు మంట చేతుల్తో గుండెలు పట్టుక పిడుస్తోంది. తలంతా చింపిరిబుట్టలావుంది. ఒకప్పటి 'నక్కనిక్కు' ఇప్పుడు చినుగుల బట్టల్లో శోకదేవతలావుంది. ఇన్నాళ్లలాగో ఈదుకొస్తున్న సుడిగుండంలో ఇప్పుడు మునుగుతున్నట్టుంది. కొనవూపిరితోవున్న ఆ పచోడు తనకి పుత్రభిక్ష. అక్కరకూడా వూడిపోబోతుంది.

ఇంక తనకి బతుకులేదు.

నూకాలు మాలచ్చిని పొదివిపట్టుకొని ఓదార్చింది. మందుటీటీ ఆమెచేతిలో పెట్టింది

"మాలచ్చీ! డాక్టేరు యింకాత్త ఆశ వుందంటాడు. ఈమందులు కొనుకొత్తే పాణాలు కానుకోవచ్చన్నాడు" అంది.

మాలచ్చిలో ఆశ పువ్వెత్తున లేచింది. నూకాలుమాటలు తియ్యగా వినిపించాయి.

"పెఁటి నువ్వంటుండాది? బుల్లోడు బతుకుతాడా?"

"అవునే! కానీ ఈమందుకి కొనా డబ్బు అవుతుందిట."

"డబ్బులా?" కుప్పకూలిపోయింది మాలచ్చి. తనదగ్గర పైసాలేదు. చీటీఐతే రాసిచ్చాడుకాని డబ్బులిస్తాడా డాక్టరు? ...డబ్బు! డబ్బు!... డబ్బులేకే తన మావ పేణం పోతుంటే నూస్తూవూరుకుంది. ఇప్పుడు ఈదిని కాపాడుకోలేకపోతుంది.

"నూకాలా! వాగలెట్టాగే?" పిడుస్తోంది మాలచ్చిమి.

నూకాలు ఆలోచిస్తోంది. వున్నట్టుండి లేచి వెలుపలికెళ్లింది పదినిమిషాల్లో తిరిగి వచ్చింది, పినుక్కొంటూ.

"ఉహూం. ఒహానచ్చినోడూ పైసాఇవ్వాలేదు. పిల్లాడికిలా ఉందిరా అంటే లేదు పొమ్మన్నారంతా. ఏంసూసి అప్పిస్తారే మనకి?" విదారంగా అంది నూకాలు.

మాలచ్చిమిలేచి నుంచుంది "నేనడిగొత్తానుండు. ఏళ్లయినా దయదలసరో? నువ్వు పిల్లగాడ్ని కానుకునుండు." గబగబా పరిగెత్తింది అంత నీరసంతోనూ.

లోకం బాగాతెలుసు మాలచ్చిమికి ప్రతిఫలంలేందే ఎవ్వరూ ఏమీ చెయ్యరు. తనాక్కేమిస్తుంది? అప్పటికీ 'కూలీనాలీచేసి తీరుస్తాను డబ్బు ఇవ్వ'మంది ఇరుగు పొరుగు వాళ్లనంతా. అంతా రిక్షావాళ్ళే. వాళ్ళ పొట్టగడవటమే కష్టంమరి. ఆమెకీ తెలుసు.

ఉత్తచేతుల్తో గుడిసెకి తిరిగివచ్చింది. మొహం కందిపోయింది అలసటతో. వాన బొట్లకి వొళ్లు చల్లబడినా మనసు వుడికిపోతూనేవుంది.

గుడిసెలో అడుగుపెడుతూనే మాలచ్చి తను చిక్కుకున్న సుడిగుండం వేగం ఎక్కువయిందనీ ఇక తను తప్పుకునే అవకాశం లేదని అనుకొంది. నాలుగు పక్కలా నీళ్ల చక్రాల్లా తిరుగుతూ తనని లోపలికి లాగుతున్నాయి. ముందు తన పిల్లాడు, వెనకనే తను అందులో మునిగి పోతున్నారు. తమ ఇద్దరి పొడెలు సాగిపోతున్నాయి. చితులు మండు తున్నాయి.

నూకాలు చేతిని అందుకుని అడిగింది. "నూకాలా! డబ్బుండే మారాజెవ్వడు లేడా? మనకెవరూ తోడురారా?"

నూకాలు తీవ్రంగా ఆలోచించింది. 'డబ్బు గలోళ్ళు శానామందుండారు. ఇచ్చే సామేలేడు. వూరికే అనలివ్వరు. మన రిక్షా ఆసామికాడ దండిగా రూపాయలుండాయంట. ఆయనిత్తే పరవాలేదు." అంది చివరికి.

మాలచ్చిమి నూకాలు మాటలు వింది. గుడ్డలు తొలగించి నగ్నంగావున్న వొంటిమీద కొరడా కొనతో కొట్టినట్టు బాధపడింది. రాజయ్య విషపుచూపులు ఆమె కళ్లముందు తాండవించాయి.

మనసులో అనుకొంది మాలచ్చిమి. "అడిదగ్గరుంటే ఏం లాభం? పాము పడిగలో మాణిక్యం వున్న శ్రేగంగా? అ డబ్బు రాకితే యినం ఎక్కదూ?"

నూకాలు ఆమె మనసులోని సంకోచం పసిగట్టింది. పైకిలంది. "అడుత్త పొగరుమోతు యెదవ....అయినా"

"ఛీ ఆడి సంగతి ఎత్తాకు"

మాలచ్చిమి కొడుకు పక్కనకూచుంది దిగులుగా. వాడు ఒన్నపాయంగా పడుకొని సన్నగా మూలుగుతున్నాడు. తల్లిచెయ్యి తగలగానే బలహీనంగా కళ్ళుతెరిచి పిచ్చిచూపులు చూసాడు. "అమ్మా! నన్ను కాపాడు" అన్నట్టున్న ఆచూపులామె గుండెల్లో గుచ్చుకున్నాయి. తన పక్కచేతుల్లో వాడామె చేతినిని గట్టిగా పట్టుకున్నాడు. తమ అనుబంధం గుర్తుచేస్తున్నట్టు. మనసు బావురుమంది మాలచ్చికి. విదారంగా నూకాలును చూసింది.

"పోనీ అణ్ణి అడిగిరాయే! గబగబ మళ్ళీ ఒుత్తాడేమో" అంది నూకాలు.

"అవును! అణ్ణేఅడుగుతా. నాకొడుకుకోసం యేపైనాసరే, అడిగొత్తాను" అనుకుంది మనసులో మాలచ్చి. అలా అనుకోగానే మనసు వణికిపోయింది. చీకట్లో కామంతో మండుతున్న రాజయ్య ఎర్రటి కళ్ళు తన గుండెల్ని కాలుస్తున్న కొలిమి నిప్పుల్లా శరీరంలోని ప్రతి అణువును మసిచేస్తున్నట్టు తోస్తోంది. తను పదేళ్ల పిల్లప్పట్నించి అడు కన్నేసివున్నాడు. ఎన్ని మాట్లో మాటుపెట్టి కాజేయబోయాడు. మావ పోయిన్నాట్నించి వాడివ్యవహారం శ్రుతిమించింది.

"అడు నన్నొదలడు. నామీద యినం కక్కుతాడు. నా నరనరాల్లోకి యినం కక్కుతాడు" అనుకొని కొడుకువేపు చూసింది. "అయ్యో! నాకొడుకు. నా పేగులు పంచుకొని పుట్టినోడు" అనుకుంది. డాక్టరిచ్చిన మందుచీటీ చెయ్యిజారి గాల్లో ఎగిరింది. ఆమె తటాల్న కదిలి దాన్నందుకుంది. గుప్పిలి బిగించింది. మందుచీటి నలిగి ముద్దయింది.

వెలుపల ప్రకృతి మెరుపుల్లో వురుముల్లో తలకు పోసుకుంటోంది.

మాలచ్చి తడికనెట్టి వాకిట్లోకి పరిగెత్తింది. తుమ్మతోపులో దయ్యం పరిగెత్తుతున్నట్టు పరిగెత్తింది. వేకువజామున రాలిపోతున్న చుక్కలా పరిగెత్తింది.

వీధికొననవున్న టీకొట్టు చీకట్లోమనకమనకగావుంది సన్నగా వెలుగుతూన్న దీపంవెలుగు తడిక సందుల్లోంచి తీగల్లా వెలుపలికి వస్తోంది.

ఒక్కవూపులో తడికనునెట్టి లోపల వసారామధ్యలో నిల్చింది మాలచ్చిమి. మనసూ తనువూ శిథిలమైన మనిషిలా చచ్చినశవాన్ని వొదలనినీడలానిలుచుంది

సగం మూతపడిన కళ్లతో కలలు కంటున్న రాజయ్య వులిక్కిపడి కళ్లు పెద్దవి చేసిచూసాడు. ఎగిరి కూచున్నాడు.

"నువ్వేనా మాలచ్చి! ఇన్నాళ్ళకి దయ నూపావా?

అతని కళ్లలోని సెగలుచూచి కళ్ళు మూసుకుంది మాలచ్చి. అవతల దేహం ఒద్దని పోబోతున్న కొడుకు, ఇక్కడ దేహం కావాలని రాబోతున్న రాజయ్య వొక్కసారిగా కదిలారామెమనస్సులో.

నిలవలేకపోయిందామె. రాజయ్య చటుక్కునలేచి అమెబుజాలు పట్టుకున్నాడు అమె విడిపించుకోటానికి పూనుకోలేదు. ఏదో మాట్లాడపోయింది. ఆ మాటలు పెదవిదాటి రాలేదు. చివరికి చేతిలోనిచీటీ అతనిచేతిలో వుంచింది. చీటి చూసాడు రాజయ్య.

"తెప్పించేనా?" అన్నాడు వెంటనే. తలావింది మాలచ్చిమి అతను మళ్లీ "సరేనా?" అని కన్నుగిలికాడు.

కాళ్లకింద నేల కదలిపోతున్నట్లుబాధ. మనసులో మెదలిన మావకి మనసులోనే మొక్కింది. గట్టిగా తలావి మొహం చేతుల్తో కప్పుకుంది. అతని చేతుల్లోంచి టారి నేలమీదపడి దొర్లింది.

ఒకుర్రాణ్ణి కేకేసాడు రాజయ్య. టార్చిలైటు గొడుగుచ్చి డబ్బుయిచ్చి పంపించాడు. మాలచ్చిమి లేచి అతనికెదురుగా నిలుచునుంది. దీపం పెద్దదిచేసాడతను. అతనికలలు నిజంఅవుతున్నయ్. అతని గుండెల్లో సుడిగుద్చిన కోరికల గాలివటాలు తాళ్ళుతెగి ఎగరడం మొదలెట్టాయి.

మాలచ్చిమి శరీరం వణుకుతోంది. అతనిమావులు తనని మింగేస్తున్నాయని తెలుసామెకి.

అవమానంతో ఎగిరిపడుతూ నీళ్లలో నానిన బట్టలతో వణుకుతున్న ఆమెవక్షం అతన్ని మత్తెక్కిస్తోంది. ఆగుండెల వెనక దాగివున్న తల్లిహృదయం కొడుక్కోసం ఆమెని బలికమ్మంటోంది

రాజయ్య పంపిన పిల్లాడు తిరిగి వచ్చాడు మందులన్నీ బల్లమీద పెట్టి చిల్లర రాజయ్యకిచ్చి వెళ్లిపోయాడు.

మందులు చూడగానే మాలచ్చిమి మనసు పరవళ్లు తొక్కింది. ఎంతోబలం వచ్చినట్టుంది. బల్లదగ్గరికి పరిగెత్తింది. మందు లందుకోబోయింది.

రాజయ్య వొక్కాదుటుతో బల్లకి అడ్డం నిల్చున్నాడు.

, , ,

పాముల్లా చుట్టివున్న చేతుల్ని నెట్టుకుని నిస్పృహతో నీరసంతో తూలుతున్న వొంటితో మందుల్ని గుండెలకు అనించుకొని చీకట్లో పరిగెత్తింది మాలచ్చిమి.

"మాలచ్చీ! ఆగు. నేనూ వత్తున్నా" అని అరుస్తున్న రాజయ్యమాటలు వినిపించుకోకుండా పరిగెత్తుతోందామె.

తనెవరో తనేంచేస్తుందో తెలీనిస్థితిలో పిచ్చిదాన్లా పరిగెత్తింది. తడబడుతున్న కాళ్లను బలవంతంగా ముందుకు నడుపుతోంది. రెక్కలు విరిగిన పిట్టలా కొట్టుకుంటున్నగుండె చేతుల్తో గట్టిగా పట్టుకుని పరిగెత్తుతోంది. తనేం పోగొట్టుకుందో అనే ఆలోచనమాని తనకేం మిగుల్తుందో అన్న ఆశతో ముందుకు సాగింది.

తడికనెట్టి గుడిసెలోకి పరిగెత్తింది. ఎదురొచ్చిన నూకాలు చేతిలో మందులంచి తూలి కిందపడింది. కలుక్కుమని గుండెల్లో ఏదో పట్టుకున్నట్టుతోచి అబ్బాయని మూలిగింది. చిన్నగా నేలమీదే జరుగుతూ మంచం దగ్గరికెళ్ళింది. తన చల్లనిచేతులు కొడుకు వెచ్చని వొంటిమీద వెయ్యాలని వాణ్ణి దగ్గరికి తీసుకోవాలని తాపత్రయపడింది. మా కాళ్ళమీదికిలేచి చెయ్యి చాచింది.

తన బ్రతుకుభాండం పగిలిపోయింది. గుండెల్లో దీపం ఆరిపోయింది. చల్లగా మంచుగడ్డ చేతికి తగిలింది.

"అయ్యో! నాశనం. అంతానాశనం!" మూలిగిందామె.

గుడిసెదగ్గరికి వచ్చిన రాజయ్య నూకాలుని చూసాడు. కళ్లనీళ్ళ కరువుతోపిచ్చే అవసరం తీరిపోయినట్టు నిశ్చలంగావున్న మాలచ్చిమిని చూసాడు. మంచుగడ్డలావున్న పిల్లాడివొళ్ళు తాకి అదిరిపోయాడు.

తనలోని పిశాచం తల విరబోసుక నిల్చుని వెక్కిరిస్తున్నట్టు బాధపడ్డాడు రాజయ్య.

"లచ్చీ! దిగులుపడొద్దే, నిన్ను దేవతలా చూసుకుంటాను" ఓదార్చాలని ప్రయత్నించాడు.

"నీకోసం ఎంత నాటకం ఆడాను. మాలచ్చిని నీదగ్గరికి పంపించాను. మరిపోయేవ్" అంటున్న నూకాలును కసురుకున్నాడు.

మాలచ్చి వికటంగా నవ్వింది. చేతికందినవాటిని వాళ్ళమీదికి విసిరివేసి మళ్ళీ బాధతో మూలిగింది.

నిశ్చేష్టపోయి నిల్చున్నాడు రాజయ్య

పిల్లాడిమీదికి విరుచుకపడింది మాలచ్చిమి. సుడిగుండంచూసి జడుసుకుని కాలసర్పం కాటుకు లొంగిపోయిన తనువు వాలిపోయింది.

బయట హోరుగాలి. టపటపచినుకులు.

చూరుకింద గజ్జికుక్క కుయిమంటోంది.

గుడిసెలో దీపం కొడిగట్టి ఆరిపోయింది.

ప్రకృతి సంక్షోభించింది.

— —

జమీన్ రైతు

సంవత్సరం చందా ... రు. 12-00

6 మాసములకు ,, 7-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

చిత్రసమీక్ష

ఈ ఏడాది ఇంతవరకువచ్చిన చిత్రాలలో మంచిచిత్రం-చెత్త మినహాయిస్తే!

కన్నెమనసులు

నూరురోజులపాటు అన్నిథియేటర్లలోను ఆడి, వందుగచేసుకోవడమే చిత్రవిజయం అయితే, అదే కొలబద్దఅయితే అదుర్తి సుబ్బారావుగారి వినూత్నచిత్రం కన్నెమనసులు విజయవంతమైనచిత్రమే. మంచి చిత్రానికి కొలబద్ద నూరురోజుల మీటరు కాదు, కాకూడదుకూడా. బాబూమూవీస్ వారి ప్రథమలక్ష్యం చిత్రవిజయం, ధనార్జన. కాని అదుర్తి సుబ్బారావుకు దాన్ని మించిన మరోలక్ష్యంవుంది-అది చిత్రంలో 'అదుర్తి' ముద్ర. మొత్తంమీద 1966 జనవరి లగాయితు ఈనాటివరకూ విడుదలైన చిత్రాలలో మేటిచిత్రం ఈ కన్నెమనసుల.

కన్నెమనసులనాడు కొత్తవారైనా, ఈనాడు నటీనటులందరూ పాతవారే. దాలా మందికిది రెండవచిత్రమేకావచ్చు. కానీ విడియంతిరి విగి నంతరించుకోవలసిన అవకాశం, అవసరంవుందికదా. ఇంకా కొత్త తీరని రామ్మోహన, కృష్ణ, సుకన్య, నంద్య, కె. వెంకటేశ్వరరావు, చలపతిరావు, జయశ్రీ, వుప్పుకుమారి, రాధాకుమారి, కె. వి. చలం, సి. హెచ్. కృష్ణమూర్తి కాక శ్రీ గుమ్మడి, సూర్యకాంతం, మల్లాది నటించినచిత్రం ఇది.

ప్రమాణాలతోలికిపోకుండా, జనరంజకత్వమే ప్రధానంగా పరిశీలిస్తే, కన్నెమనసులు ప్రజల్ని ఆకర్షిస్తుంది, సంతృప్తి నిస్తుంది, చూచినతర్వాత డబ్బు దండగైందనుకోరు.

కథాకమామిషు

పే....ద్ద....కథకుడుగా, ఏదో విరగబొడుస్తాడు అనుకున్న శ్రీ ముళ్లపూడి వెంకటరమణచేసిన కథానృష్టి 'గాజులమ్మ కథ'. గాజులమ్మ, బతకమ్మ, అవ్వలమ్మ కథలు తెలుగుదేశంనిండాకొల్లలు. బెంగాలీ చిత్రాలనుసైతం విమర్శించి వ్యంగీకరించిన కలం ప్రాయవలసినకథ కాదు. అయితే కథలో మరీ నేలతనం, పేలతనం లేకుండా అదుర్తి జాగ్రత్తవహ్డారు. కథ కొంతవరకులాగితే ఆ మిగిలింది సంభాషణలు పూర్తిచేశాయి. సంభాషణలుప్రాసిన ఎన్. ఆర్. నంది కిది తొలిచిత్రమేఅంటా కొమ్ములుత్రిప్పుతున్న సినీరచయితలకు



అదుర్తి చిరునవ్వుల్లో కొత్తకాంతులు సంతరించుకున్న కన్నెమనసులు
కృష్ణ — సుకన్య

తగ్గకుండా, చాలామందికన్న మిన్నగా సంభాషణలు నడిపించారు.

అనగనగా ఒకకాలంలో దారిద్రోపిడీలు, దొంగతనాలు అదవుల్లోజరిగే రోజుల్లో శేఖరం అనే 'ఖరం' దుర్గ అనే ఓ దిన్నదాన్ని పెళ్లాడి, నవారిబండ్లలో తరలివస్తుండగా శివయ్య దొంగలముఠా అడవిలో అడ్డగిం ది, సొమ్ముదోచుకుం టుంది. అయితే దొంగిలించినకనకంకన్న 'కాంత' విలువైదిగనక శివయ్య డబ్బు మూటయిచ్చి అమ్మాయిని వైవశం చేసుకున్నాడు. ఆ 'దుర్గ' పరమపతివ్రతగనుక ఆతను బలవంతంనేసి అనుభవించబోగా లాంతరుతగిలిపగ్గలుపోతాయి. అదేక్షణంలో ఆతనిభార్య సీత ఓవిద్యమనకనిక్కను మూస్తుంది. శివయ్యకు కళ్లుపోవడంతో జ్ఞాననేత్రం తెరుచుకుంది. దుర్గ పారిపోయి భర్తయింటికిచేరగా అక్కడ శే'ఖరం' రెండోపెళ్లి చేసుకుంటుంటాడు. తాను గర్భవతినన్నా వినక వెళ్లగొట్టేస్తారు 'ఖరం', అక్క గంగాబాయి. అన్ని సినిమాల్లోలాగా ఆ మహోపతివ్రత కొండశిఖరంయొక్క నదిలోదూకుతుంది. ఇంతవరకు జరిగినకథ అనవసరంగా పావుగంటజరిగిందీ అనవసరమేఅని దర్శకుసికీ తెలుసు. కాని జనం కోప్పడతారని పెట్టారు.

ఆతర్వాత ఇరవైపెళ్లికాకథ ప్రారంభమవుతుంది. నదిలోవడ్డదుర్గను ఓచెన్రవాడు కొడుకును సాకిన అనాదశరణాలయం మేనేజరు శర్మ సాయంతో వ్యాపారంచేసి పెద్దమిందారైపోతాడు. పిం వ్యాపారమో మనకుతెలీదు. ఆ పెరిగిన దినకాయికర్లు కృష్ణసైనవడతాయి. ఎంతఅందంగా వున్నా ప్రక్కఅమ్మాయిపైపడవు.

దినకాయిపెళ్లి నంధ్యతో జరపాలని శర్మ, శివయ్య ప్రయత్నించినా, నంధ్య గర్వం, అహంకారం ఆతన్ని అవమానిస్తాయి. అవమానానికి ప్రతీకారమే కథ. చివరకు శివయ్య వాత్సల్యంతో అగ్నిలో కాలిపోవడం, దినకాయి మోహన్‌కృష్ణ సుకన్యను, గంగులుకృష్ణ నంధ్యను పెళ్లాడంతో కథ ముగుస్తుంది. దుర్గను బలవంతంచేయబోయినరాత్రి తారిపోయిన గాజులు-అవే శివయ్యకు దైవనమాలు. వాటికే గుడికట్టింది వూళ్లిస్తాడు. అదే గాజులమ్మ దుర్గ.

ఎటు తిరిగిప్రతిఒక్కరూ చూడదగిన చిత్రమేకనుక కథ పూర్తిగాచెప్పడం మాదిదివాదు. అలాఅలాజరిగినకథలో మంచి చెడ్డంచేరీజూవేద్దాం. గొప్పదైరెక్టరు, గొప్ప నంస్థ తయారుచేసిందిగదామరి!

మంచికి మంచి, చెడుకు చెడు

కథ సుమారి 75 పాళ్లు వినుగువుట్టించదు. వినుగువుట్టించేదాగాలు మొదటి 15 నిమిషాల పూర్వకథ, చివరి గుడికాలిపోయేటప్పుడు శివయ్య (గుమ్మడి) బోరింగ్‌ప్రసంగం, నాలుగైదుపాటల చిత్రీకరణకైనకాలం. అంటే నాలుగైదువేల అడుగులచిత్రం అనవసరం. మొదటి పూర్వకథలేకుండాచేసి, నన్నాయిబొంగు మిదిపాటుతో చిత్రం ప్రారంభంకాకుండా, దాకిరేవులో సుకన్య, జయశ్రీ పాటతో ప్రారంభిస్తేపోనీ?

సుకన్య తొలి చిరవంపాటు, దయ్యం పట్టినదాన్లా జుట్టు విరబోసుకున్నమట్టం, నంధ్య వెకిలిపాటలు, రామ్మోహన అదే పాటను తిప్పిపాడినపాట మోరమేకదా!

పోతే కె. వి. చలం, సి. హెచ్. కృష్ణమూర్తి, బిజయసారధి, కారు డ్రైవరు, గభాసావహిల్వాణ, ఇట్కా సాయి ఐదు పాత్రలు శృతిమించి రాగాసపడ్డాయి. టూ మచ్. మూడు వుద్ధదండుగపాత్రలు. వాటిని మలిచిన విధానంలో అతిశయం.

తేనెమనసులుచిత్రంలో రామ్మోహన రంటే ఈసారి కొంచెం నమ్మవుతేలాడు

—కొరవ 10 వ పేజీలో

జమీన్‌రైతు

సంవత్సరం చందా ... రు. 12-00
6 మాసములకు ,, 7-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

పబ్లికు నోటీసు

వుదయగిరి తాలూకా రామానాయుడివల్లె గ్రామంలో వుండే నా అల్లుడైన కలంకూరి అదెయ్య దురునడతలుకలోనై తన భార్యను హింసిస్తూవచ్చి యిందినుంది వారంరోజుల క్రిందట తరిమివేయగా ఆమెకున్న, బిడ్డకున్ను క్షేమమైన శరణము ఏర్పాటుచేసి అతని తాలూకు యిందినిన్ని - భూముల నున్ను దార్లిగా వుండవలసినదిగా కోరుచూ, లాయరునోటీసు యిచ్చివున్నది. కాబట్టి సదరు అదెయ్య తాలూకు ఆస్తి, భూములను గురించి యెట్టి వ్యాతలుగాని, పత్యముఁగాని వ్యాయించిపెట్టినను నా కూతురియొక్క – మనమడియొక్క శరణము హక్కులను యెంతమాత్రము బద్ధ పర్చబాలవని యిందుమూలకముగా యావన్మందికి తెలవడమైనది.

పంగులూరి నారయ్య,
రామానాయుడివల్లె – వుదయగిరి తాలూ

కందుకూరు మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

E. P. No. 51 of 1966.

Kanigiri: O. S. No. 306 of 55 (2) పొట్టిపెద్ద అంకమ్మ —పిటిషనరు. చల్లా యల్లమందవగైరా—రెస్పాండెంట్లు.

పై నెంబరున ఈ క్రింది షెడ్యూలు దాఖలా అస్తి 29-8-66 తేదిన పైకోర్టు వారి ఎదుట వేలము వేయబడును. కావలసినవారు పాట పెట్టుకొనవలెను.

— షెడ్యూలు —

కందుకూరు తాలూకా, వెన్నూరు గ్రామంలో నె. 667 రు వట్టా దాఖలా సర్వే నె. 246 రు, యు 2-91 ట్టులో యు 1-45 శెంట్లు, నె. 198 రు వట్టా దాఖలా సర్వే నె. 245 రు, యు 10-10 ట్టులో యు 0-83 శెంట్లు. కుల్లుఃు- యు 2-28 ట్టు మెట్టభూమికి హద్దులుఃు-[తూ] కామినేని పెదరామయ్యలు వగైరాల గరప తోట [ద] మల్లవరపు వెంకటసుబ్బారెడ్డి భూమి [ప] చెరువు పోరంబోకు[వు]మోటుపల్లి వెంకటస్వామి, పోకూరి నారాయణ వగైరాల భూమి.

వాది కక్షయం. అమీనా కక్షయం.
రూ. 500/- రూ. 1500/-

—కె. సుబ్బరాయుడు,
2-వ పిటిషనరు అడ్వకేటు.

కావలి సబు కోర్టులో

S. C. No. 432 of 1965.

గుంటూరి లక్ష్మయ్య —వాది
పాటోలు అల్లూరయ్య —ప్రతివాది.

ఈ నెంబరున ప్రతివాది వ్యాసియిచ్చిన పోనోటును బట్టి వాది దావాచేయగా, ప్రతివాదికి నోటీసు నిమిత్తం 27-8-66 తేదికి వాయిదా వేసినారు. వాయిదానాడు పై కోర్టుకు హాజరై అక్షేపణలు తెలుపుకొనని యెడల వరోక్షమందు తీర్మానించబడును.

—పి. శోభేశ్వరరావు-అడ్వకేటు.

కుప్పు-బొల్లి

సర్వమేహపొడలకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
బ్రాంచి:
ట్రంకురోడ్డు—నెల్లూరు.
వేలుమొదలియార్ చమ్మకావుప్రక్కన

కె. ఎం. రాజా సూళ్లూరుపేట

ప్రః శ్రీకృష్ణ పాండవీయంలో కె. ఆర్. విజయదేవ 8 లేక 9 డైలాగులు చెప్పిందారు. ఆమెకు తెలుగురాదనా?

జః తొమ్మిదిచెప్పిందావా అబ్బా! గులేబకావళి కథలో హీరోయిజ గులేబకావళి గదా! ఆనాడు రత్నకు ఎన్నిడైలాగులున్నాయి. అది రామారావు డైరెక్షన్ రహస్యం. బయటకుచెప్పకూడదు.

పి. ప్రకాశరావు బుచ్చి


ప్రః జన్మలలోకెల్లా మానవజన్మ ఉత్తమం దానిలో వురుషజన్మ ఇంకా గొప్పదంటారు. అటువంటి వురుషుడే స్త్రీకి లొంగిపోతాడెందువల్ల!

జః వురుషజన్మే గొప్పదన్నవాడు వురుషుడు. మానవజన్మ ఉత్తమమన్నవాడు మానవుడు. అంతటాస్వార్థమే. స్వాత్కర్షే. వురుషుడికి జన్మయిచ్చింది స్త్రీ. కనక అదిశక్తత స్త్రీలే.

గమనిక

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకు పంపండి:
'యామినీదేవి'
12 వ. సుబ్బారెడ్డి స్ట్రీటు,
వెస్టు మాంబళం,
మద్రాసు-33



వి. వి. నరసయ్య కురిచేడు

ప్రః ప్రభుత్వం, అధికారులు సకాలంలో సమాధానాలివ్వను. అంధ్రా యూనివర్సిటీకూడా అలాగే తయారైంది?

జః ఎన్నిరష్టాలు, ఇబ్బందులు కలిగించినా ప్రజలు సహిస్తారని ప్రజా ప్రభుత్వ ఉద్దేశం. సహనం గాంధీగారు నేర్పారు; కష్టాలు కాంగ్రెసు ప్రభుత్వం ఉగ్గుపాలతోపోసి, పోషిస్తోంది. కడుపు దించుకుంటే కాళ్లమీదపడుతుంది. ప్రభుత్వాన్ని కూసించే ప్రజాబలం ఏదీ?

శ్రీరాములు కలువాయి

ప్రః 1933 నుండి 66 వరకు అగ్గిపరాజాకు ఒకవారంలోవచ్చినడబ్బు ఇరవై చిత్రానికిరాలేదని తెలిసినది. అది యింతమాత్రం నిజం?

జః ప్రజల్ని ఆకర్షించడానికి అనేక ప్రచారసాధనాలు. హాల్సు కెపాసిటి మించిరాదుగదా!

రామారావు వెంకటపాళెం

ప్రః పద్మశ్రీ నాగయ్యగారిని వుట్టపర్తి సాయిబాబా స్వాములవారు ఐ. ఏ. ఏసినారనిచదివాము. నిజమేనా?

జః పద్మశ్రీ నాగయ్యగారు భక్తుడు. అతడికి కొంతకాలంగా సాయిబాబా పరంగా వ్యక్తంచేశారు. వారిఅనుగ్రహం వల్లనే పద్మశ్రీ వచ్చిందని, 'రామదాసు' విడుదలఅయిందని వారి నమ్మిక.

మహమ్మద్‌బాషా వాకాడు

ప్రః సినిమాలలోలాగా నిజజీవితంలో యువతీయువకులు బలాత్కారంలో ప్రేమించుకుంటే, అప్పుడు మనదేశం యొక్క తయారవుతుంది?

జః అప్పుడు సినిమాయువతీయువకులవలెనే వివరంబానాన అవస్థలుపడకతప్పదు. వివరసినులోనేగదా సుఖాంతం.

సి. రాజేశ్వరరావు కావలి

ప్రః కనకరింది కటాక్షించవలసిన దేవుడే నాలాంటివాళ్లను దిన్న చూవుచూస్తే జీవితంలో విజయం నంభవిస్తుందా?

జః నిజంగా మీకు దేవునిమీద నమ్మకం వుంటే, అయనద్యాజీ మనం చెప్పనక్కరలేదు. కష్టాల్లో దేవున్నితిట్టి, సుఖాల్లో మరచిపోవడం మనకలవాటే.

సి. రాజశ్రీ కావలి

ప్రః స్త్రీఅంటే శక్తిస్వరూపిణి అంటారు. అదిశక్తిలోకూడా అందముంటుందా?

జః మనల్నికన్నఅమ్మ స్త్రీ. అమ్మలో అందంవుండదా! ఆ అందం మనకన్నుల్ని కప్పివేయదు. అదిశక్తిలో వీమున్నదని ప్రశ్నించేపాటి విజ్ఞత మనలోవున్నదా!

ఇ. టి. రామారావు కావలి

ప్రః ఆత్మగౌరవం నిర్మాణంలో నాగేశ్వరరావు, కాంచన, రాజశ్రీలలో మనస్పర్థలువచ్చాయని, వారిద్దరూ నాగేశ్వరరావుతో కలిసి నటించరని ఒక వ్యక్తిచెప్పాసింది. నిజమేనా?

జః పద్మనాభనిజమే అయివా కలిసి నటించమని మదికట్టుకోవడంమాత్రం జరగదు.

కె. రమణకుమార్ కావలి

ప్రః మీరుమాదిన తెలుగుచిత్రాలనమీక్షలుకూడా ప్రసరిస్తే బావుంటుందనుకుంటాను.

జః లోగడ అగ్గిపరాజాపై విమర్శప్రాయం. ఇదేనందికళో కన్నెమనసులపై విమర్శవుంది. 'నమీక్ష'కాదు విమర్శ.

—కొరవ 10 వ పేజీలో

జనవాణి

(6 వ పేజీ తరువాయి)

దానికీకూడా పైవారినుండి ఆదేశాలు లేవన్నారు.

అందుపై నేను పైనవుండే డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షనువారికి వ్రాస్తే, 8 వ తరగతి తప్పిపోయిన విద్యార్థిని కొత్త 8 వ తరగతిలో చేర్చుకోడానికి వీలులేదు అనివారు తెలిపిద్దారు. కాని ఆ విద్యార్థిని ఏతరగతిలో చేర్చాల్నో, 8 వ తరగతి పబ్లిక్ పరీక్షలో తప్పినవారిగతి యేమిచేయనున్నారో తెల్పలేదు

2 మాసాలు గడిచిపోయాయి. ఉత్తర్వులు వచ్చేదెప్పుడు? ఈ విద్యార్థులు చేరి చదివేదెప్పుడు? చదివి వంటబట్టించుకొనే దెప్పుడు?

8 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎత్తివేసి స్కూల్సు లేవిల్సు మార్చిపారేయాలను కొన్నప్పుడు ఆ తప్పిపోయిన విద్యార్థుల్ని యేంచేయాలనే విషయం మన విద్యామంత్రి గారికిగాని, విద్యాశాఖ డైరెక్టరుగారికిగాని తోచలేదా? ప్రభుత్వం యే కొత్త ఆర్డరు పాసుచేసినా దానివల్ల బాధపడేవారు వుండాల్సిందేనా? గత వారంలో యేవో ఉత్తర్వులు వచ్చాయన్నారుకాని యింత ఆలస్యంగానా వచ్చేది? అందుకనే అంటున్నాను కుష్ఠురోగికైనా స్థానముంది గాని, హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులో 8 వ తరగతి తప్పిపోయిన విద్యార్థికి పాఠశాలల్లో స్థానంలేకుండా చేసిన ఈ విద్యాశాఖవారిని ఏపేరుతో పిలవాలి?

వాకిలి —గంగా కొండయ్య.

☘

జి. ప. జిగేల్

మొన్నీమధ్య ఉపాధ్యాయ సమావేశాల సందర్భంగా జిల్లాపరిషత్ మీటింగ్‌హాలుకు వెళ్ళడం జరిగింది. అంతా వొకసారి పరకాయించిచూశాను. హాలులో వరసగా నెల్లూరు జిల్లా నాయకులమొదలు రాష్ట్ర నాయకులవరకు రంగురంగుల తైలవర్ణ చిత్రాలు జిగేల్‌మంటున్నాయి. పిల్లనాయకుల బొమ్మలుకూడా తగిలించివున్నారు వాటిమధ్య వెలవెలబోతున్నట్లు మన జాతిపితలైన గాంధీ, నెహ్రూ చిత్రపటాలు అమర్చివున్నాయి. వాటిని చూడగానే మనస్సు యెందుకో చివుక్కుమన్నది ప్రతి కుండేనాయకులకు భుజకీర్తులు తగిలింది, చచ్చిపోయి మనమధ్య లేనివారికిమాత్రం ఏవిధమైన గౌరవం యిస్తేనేం అనుకొన్నారా?

నెల్లూరు. —వాశిరా

☘

జమీన్‌రైతు ఏ. సి. వ్యతిరేకా? ఎవరు ఎవరివారు?

'జమీన్ రైతు' ఏ. సి. వ్యతిరేకియని, కానువారిని ప్రత్యేకించి బలపరుస్తున్నదనే అభిప్రాయం వచ్చేటట్లుగా కొందరు మాట్లాడుతున్నారు. కాని యిట్లా పత్రికను దేనికా కక్షకి ప్రయత్నం చేయడం సమంజసం కాబోలదు.

ఎంతగానో గతచరిత్ర కలిగిన 'జమీన్ రైతు' పివ్యక్తి ఆరాధనకైనా అంకితమైపోయిందని నేననుకోను. అస్థితి 'జమీన్‌రైతు'కు ఎప్పుడూ పట్టదని, పట్టకూడదని నాకోర్కె.

పత్రికలలో ప్రచురింపబడే విషయాలు, వ్యాఖ్యానాలపై సంపాదకుల, వ్యాసకర్తల, విలేఖరుల, పాఠకుల అభిప్రాయాల ప్రభావం కనపడుతుంది. శీర్షికలు చదవడంతో తృప్తిపడక పత్రికను పూర్తిగా చదివే పాఠకులకు 'జమీన్‌రైతు' వ్యక్తిగతంగా ఏ.సి వ్యతిరేకికాదని, 'కాను'వారికి దాసోహం అనేపత్రిక అంతకంటే కాదని స్పష్టంకాగలదు. ఆవిషయం దాని స్వతంత్ర నిష్పాక్షిక రచనలే చెప్తాయి. అదిచేస్తున్న పనల్లా ఉబీవల శరవేగంతో సూర్యులు చెందుతున్న ఆంధ్రకాంగ్రెస్ రాజకీయ వాతావరణాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు ఆసక్తికరంగా అందజేయడమే.

ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో "ఎవరు, ఎవరివారు" అనే విషయం అసలు నాయకులకుకూడా తెలియదేమో! ఎవరి గొడవలు వారివి, ఎవరి ఆశలు వారివి. 1967 ఎన్నికలతర్వాతగాని అసలు రంగులు బయటపడవు. మొత్తంమీద యిప్పుడు కాంగ్రెస్‌లో జరిగే యీ అంతర్యుద్ధం కాంగ్రెస్‌ను బలపర్చేదికాదు. వీధినబడిన ఈ ముఠా పెరుగుదు పోటీలు పరోక్షంగా ప్రజల్లో కొన్ని రాజకీయ చైతన్యాన్ని కలిగించడం వొకవిధంగా మంచి పరిణామమేగదా!

వెంకటగిరి —ఒక ఎం. ఏ.

☘

మంత్రి పదవులు ఎందుకోసం? ఎవరికోసం?

మనరాష్ట్ర ముఖ్యమంత్రి యితర మంత్రుల పదవులను కొన్ని తగ్గించివేసినందువల్ల రాష్ట్రంలో తీవ్రపరిణామాలు కలుగగలవని లోటుపడిన మంత్రులు కాంగ్రెస్ అధ్యక్షులకు, ప్రధానికి తెలియజేసారని వినికిడిగావుంది. అంటే ఇందుకు ప్రతిచర్యగా వచ్చే ఎన్నికల్లో వీరంతా కాంగ్రెస్‌కు అపచారం తలపెడ్తారా? కాంగ్రెస్‌పార్టీమీద వీరికుండేవిశ్వాసంగాని, వీరి పరిపాలనా లక్ష్యంగాని వీరి పదవులమీదే ఆధారపడివున్నాయి అని అభిప్రాయపడేందుకు అవకాశం లేకపోలేదు.

ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు కాంగ్రెస్‌వారికి అపకారం చేయడం కొత్తేమీ కాదు. అందువల్ల కాంగ్రెస్ పార్టీకి అట్టే నష్టమూ జరగడంలేదు. కాంగ్రెస్ అభ్యర్థి వోడిపోతే గెల్చిన అభ్యర్థినే కాంగ్రెస్‌లో చేర్చేసుకొంటారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చేసిన యీ కట్టడివల్ల వీరికి కాంగ్రెస్‌మీద విరక్తి కలిగి వేరేపార్టీలో చేరరుగదా! వీరు చేరేపార్టీ ప్రభుత్వాన్ని చేపట్టేపార్టీగా వుండాలిగా. పార్టీని కోల్పోయినా పదవిని కోల్పోరాదుగదా! పదవివుంటే లక్ష్మి వుంది. లక్ష్మివుంటే తిరిగి పదవివున్నది. ఈ లంకె పోషించుకోవడమేగదా పదవీ వ్యామోహంలోవుండే రహస్యం.

—శ్రీకొలను దశరథరామిరెడ్డి

☘

హిందీ పండితులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 1966 జులై 7 తేది జి. వో. లో ప్రభుత్వేతర సంపూర్ణ వున్నత పాఠశాల లన్నిటిలోను I & II గ్రేడ్ల హిందీ పండితుల నియామకాన్ని మంజూరుచేసినందుకు సంతోషాన్ని వెలిబుస్తూ జిల్లాలోని హిందీ వుపాధ్యాయ, వుపాధ్యాయునులను తమతమ యోగ్యతలు, తొలిసారిగా క్వాలిఫైడు హిందీ టీచరుగా నియమింపబడిన తేది, చిరునామా వగైరా వివరాలను కార్యదర్శి శ్రీ టి. కపిలదేవ్ గారికి వెంటనే చేర్పించవల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను

గూడూరు —సుంకర చంగయ్య (జిల్లా ప్రచారకమండలి అధ్యక్షుడు)

గూడూరు వార్తలు

(5-వ పేజీ తరువాయి)

క్షతన జరిగి; నూత్న సంవత్సరానికి శ్రీ పి. ఆర్. రామానుజం అధ్యక్షుడుగ; శ్రీ పి. గోపాలయ్య కార్యదర్శిగ; శ్రీ జె. మునిరత్నం కోశాధికారిగా ఎన్నుకోబడినారు.

మునిసిపల్ హైస్కూలు

మాళవ్యానగర్‌లో గత పదమూడేళ్ళుగా వుంటుండిన మునిసిపల్ మిడిల్ స్కూలు హైస్కూలుగా మార్చబడి, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎజ. జనవరాజ గారిచే ప్రారంభోత్సవం జరుపబడింది. హెడ్‌మాస్టరు శ్రీ ఎం. ఎం. డి. హనీఫ్ నివేదిక చదివారు, రిటైర్డు హెడ్మాస్టరు శ్రీ ఎస్. రామచంద్రరావు ఈప్రాంతంలో హైస్కూలు నెలకొల్పడం ఎంతో సముచితమన్నారు. మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు టి. వి. శేషయ్య, చిట్టేటి చెంగయ్య, వై. వి. పున్నయ్యగారలుకూడా ప్రసంగించారు. అందరూ పాఠశాలాభివృద్ధికి దోహదమివ్వవలసిందిగా పౌరులకు విజ్ఞప్తి చేశారు.

13 ఏండ్లపాటు మిడిల్‌స్కూలు హెడ్మాస్టరుగావుండి దానిని హైస్కూలు దశకు తీసుకొనివచ్చిన శ్రీ హనీఫ్ ఈ సందర్భంలో మక్కిలి అభినందనీయుడు.

ప్రిన్సిపాల్‌కు వీడ్కోలు

శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వ కళాశాల ప్రథమ ప్రిన్సిపాల్ డాక్టరు టి. ఎస్. పాలస్ మాచర్ల కళాశాలకు బదలీ చేయబడిన సందర్భంలో, శ్రీ నెలబల్లి సుబ్బారెడ్డి వగైరాలతోకూడిన అతిథ్య సంఘం ఘనమైన వీడ్కోలు సన్మానం జరిపింది. శ్రీ వి. కృష్ణస్వామి అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీయుతులు డి. ఎస్. రెడ్డి, డాక్టరు కెప్టన్ ఎస్. రామచంద్రరావు, జి. డి. రెడ్డి, ఎజ. సుబ్బారెడ్డి, కె. ఎం. కె. రెడ్డి గారలు విద్యావేత్త అయిన శ్రీ పాలస్ ప్రతిభావ్యుత్పత్తులను, పాలనా దక్షతలను ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ కె. గోపాలకృష్ణారెడ్డి వందన సమర్పణం చేశారు.

శ్రీ పాలస్, కాలేజి ఆంధ్రభాషోపన్యాసకుడు శ్రీ అవ్వటోడు వెంకటసుబ్బయ్య గారికి చార్జి యిచ్చిపోయారు.

రోటరీ పదవీస్వీకారం

రోటరీక్లబ్ వార్షికసభ, నూత్న కార్యవర్గ పదవీ స్వీకారోత్సవం 7 తేది కాస్మాపాలిటన్ క్లబ్బు ప్రాంగణంలో విందు వేడుకలతో, వుపన్యాస వినోదాలతో ఆనందంగా జరిగింది. రంగురంగు విద్యుత్కాంతులతో సభాస్థలి ప్రకాసించింది. గూడూరు సభ్యులేగాక, నెల్లూరు రొటేరియన్ ప్రముఖులుకూడా విచ్చేశారు.

పాత అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పూడి వీరరాఘవయ్య – శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి గారలు పదవీ విరమణచేయగా; క్రొత్తకార్యవర్గీయులైన అధ్యక్షుడు డాక్టరు వి. కృష్ణస్వామి, వైస్‌ప్రెసిడెంటు డాక్టరు రామచంద్రరావు, సెక్రెటరీ శ్రీ కోడూరు సుబ్బరామరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ పొన్నలూరు చెంగారెడ్డి, డైరెక్టర్లు–కొండూరు వెంకటరెడ్డి, పి. వి. సుబ్బారెడ్డి, జి. దశరథరామరెడ్డి, నెలబల్లి సుబ్బారెడ్డి, కోశాధికారి శ్రీ బి. వి. కృష్ణారెడ్డిగారలు పదవీ స్వీకారం చేశారు.

జి. ప. హైస్కూలు 7 వ ఫారంలో ప్రథముడుగా వుత్తీర్ణుడైన కె. వి. వరప్రసాదరావుకు శ్రీ పూడి వీరరాఘవయ్య; ఎస్. ఎం. గరల్స్ హైస్కూలు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో మొదటి విద్యార్థినిగా వచ్చిన కుమారి సుంకర లతా రామచంద్రరావుకు శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి యిచ్చిన బంగారు పతకాలను, నెల్లూరు రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ గునుపాటి బాలకృష్ణారెడ్డి బహూకరించారు, గూడూరు కాలేజి పి. యు. సి. పరీక్షలో అగ్రస్థానం పొందిన బి. శేషాద్రి రెడ్డికి శ్రీ వీరరాఘవయ్య స్వర్ణపతకం వాగ్దానంచేశారు. ప్రథముడుగావచ్చే విద్యార్థికి ప్రతిసంవత్సరము గోల్డుమెడలు యివ్వగలననికూడా శ్రీ వీరరాఘవయ్య ప్రకటించారు.

నెల్లూరు క్లబ్ మాజీఅధ్యక్షుడు డాక్టరు కె. మోహనరావు ప్రసంగిస్తూ, వుచిత రాత్రి వైద్యాలయంద్వారా సంవత్సరానికి పదివేలమందికి ఆరోగ్యం ప్రసాదిస్తున్న డాక్టరు రామచంద్రరావు నిస్వార్థనిరుపమాన సేవను శ్లాఘించారు. శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి కూడా తన వేదికలో రామచంద్రరావుగారి సేవను ప్రత్యేకంగా వుదహరించారు, ప్రశంసించారు.

గూడూరు క్లబ్బు సంస్థాపకాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి, డాక్టరు బి. కృష్ణస్వామి, మిస్ జ. ఫ్లాల్, టి. అలెగ్జాండరు, ప్రిన్సిపాల్ డాక్టరు పాలస్‌గారలు కూడా మాట్లాడారు శ్రీ కె. ఎం. కె. రెడ్డి ధన్యవాదములు చెప్పారు.

రిక్షా లేబర్ యూనియన్

10 తేది జరిగిన రిక్షా కార్మికుల సమావేశంలో యూనియన్‌ను స్థాపిస్తూ కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ కోసూరు వెంకయ్య–అధ్యక్షుడు, శ్రీ కమ్మిటి వెంకట సుబ్బయ్య–ఉపాధ్యక్షుడు, శ్రీ వగ్రి అది శేషయ్య – కార్యదర్శి, శ్రీ కొల్లు వెంకట సుబ్బయ్య కోశాధికారి.

రిక్షా స్టాండులు వెంటనే ఏర్పాటుచేయవలసిందిగామునిసిపాలిటీని, రోజుబాడుగ రెండురూపాలుగా నిర్ణయించాలని యజమానులను కోరుతూ తీర్మానాలు గావించబడినవి.

—

చిత్రసమీక్ష

(5 వ పేజీ తరువాయి)

హీరో రామ్మోహన్. కాని గూని పోలేదు. ముద్దబంతిపువ్వులా మొహంవున్నా, ఎక్స్‌ప్రెషన్ శూన్యం. ఎక్స్‌ప్రెషన్‌కోసం డైరెక్టరు కృషిచేయలేదో, చేసినా రాలేదో! కృష్ణ అనాడు ఈనాడు బెటర్ ఆర్టిస్టే. ఈసారి మరీ అతికినట్లు అమాయకంగా, చక్కగా నటించాడు. డైరెక్టర్ అవసరం కొద్దీ తననుతాను మలుచుకోగలనటుడు. పాతే సుకన్య– ఈఅమ్మాయి రంగుల్లో వున్నగ్లామర్, బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించలేదు. అయితే రసిక్ పాత్రలో బావుంది. నల్లపిల్ల వరువం, సంగనాది వలపుగల వయ్యారాలచిలకగా నటించింది. మూగమనసుల జమున (గారి) దాయల్లో ఈమెను తీర్చిదిద్దారు. కానీ ఆ స్థాయికి రాలేకపోయినా బాగానేచేసింది. డైరెక్టర్ గారు మరికొంచెం కృషిచేస్తే 'మార్కు' అందుకొనేదే సుకన్య. ఏమైనా ఆదుర్తి కొత్తటీంలో బెస్ట్‌మార్కులు, ఫస్టు మార్కులు కొట్టగలిగింది సుకన్యఒక్కతే.

హీరోయిన్‌స్థాయినుండి సెకండ్ హీరోయిన్‌స్థాయికి దిగజారిన సంధ్యారాణి అన్‌ఫిట్. మార్కులు సున్నా. సినిమాలకు బొత్తిగా పనికిరానిమొహం, శరీరం అని నిరూపించుకుంది. ఈ వచ్చిన రెండు చిత్రాలు తేనెమనసులు, కన్నెమనసులు ఆ చిత్రజీవితానికి రెండు వుదాహరణలు.

సినిమారంగంనుండి తప్పుకుని టాలెంటువున్నవారికే అవకాశం కల్పిస్తే మేలు. యోగ్యత లేనిదే యోగంపడితే ఇలాగేఅవుతుంది. సంధ్యపాత్రకు జయశ్రీని తీసుకుంటే బావుండేదనిపించింది. మిగిలినవాళ్లలో శేఖరంపాత్రధారి వెంకటేశ్వరరావు బావున్నాడు.

పుష్పకుమారి, వెంకటేశ్వరరావు ఇరవై ఏళ్ల క్రితం పెళ్ళిపీటలమీద ఎలావున్నారో ఇరవైఏళ్లతర్వాత తమ కూతుర్ల పెళ్లిళ్లచేసే సమయానికి అలానేవున్నారు. సినిమా అమృతంతాగి వయస్సు దయిందారోఏమో పాపం!

మొత్తంమీద ఎక్కువమార్కులు సంపాదించింది చిత్రంలో సుకన్య, వైట రచయిత సంది. ఊటీలో, మదనపల్లి ప్రాంతంలో చిత్రీకరణబావుంది. పాటలలో సాహిత్యం సున్నా. సంగీతం బావున్నా, పాటలు చప్పగా, సారహీనంగావుండడం, వాటి బాణీలు కథారంగావుండడంతో సంగీతం రాణింపుకు రాలేదు. ఒక్క దాశరథి పాట, క్లయిమాక్సు బుర్రకథ మినహా. చిత్రం అంత జరిగినా గాజులపాలెంగానీ, దాకలివాడగానీ కనిపించకపోవడం ఆశ్చర్యం. ఏమైనా ఆదుర్తి అసాధ్యుడు. ప్రేక్షకుల్ని ఎలా మెప్పించాలో బాగా తెలిసినవాడు. సుకన్యపై కెమెరాను బాగాత్రిప్పి, సర్కారుప్రేక్షకుల్ని మురిపించారు. కొన్ని చోట్ల ఆ అమ్మాయి పొంకం, పొగ, అంగకంగిపులుచూస్తే అసలు సినిమా చూడకయేంచేస్తారు అనిపిస్తుంది. యువకతరం దర్శకుడు ఆదుర్తి మరి!

చివరికి ఇది గాజులమ్మకథఅని తెలిశాక 'లక్ష్మమ్మకథ'చూసిన అనంతృప్తి కాస్త కలుక్కుమన్నా, సుకన్య కళ్ళలో కనిపించి 'పిండి ఇలో చిత్తన్నావ్ గోంగూరమామా' అన్నట్లే గిలిగింత కలుగుతుంది. ఇది ఆదుర్తిచిత్రం. ఈ ఏడాది ఇంతవరకూవచ్చిన చిత్రాలలో మంచిచిత్రం–చెత్త మినహాయిస్తే.

—శార్వరి.

—

ప్రశ్నోత్తరావళి

(9-వ పేజీతరువాయి)

ఎజ. శాంత నెల్లూరు

ప్ర: అలనాటి తార అమ్మాజీ ఈనాటి నటి రాజశ్రీయా?

జ: కాదే! అమ్మాజీ పొన్నలూరువారి చిత్రాల్లో జయశ్రీ అయింది. ఈనాడు ఆదుర్తి సంపాదించిన జయశ్రీ రావడంలో, అమ్మాజీ పేరు మర్చిపోవచ్చు. ఏం అమ్మాజీని స్మరించారు?

కుమారి ఎం. సరళ నెల్లూరు

ప్ర: సంగీతలక్ష్మి సినిమా కెళ్ళి నగం సినిమాలో నిద్రపోయాను. ఆ ప్రతిభ సినిమా దర్శకునిదని నా అభిప్రాయం?

జ: మొన్న కన్నెమనసుల 'ప్రివ్యూ'లో కనిపించి శ్రీ గిడుతూరి సూర్యం తన 'సంగీతలక్ష్మి' ఇంట రెక్కువల్స్‌ను, రిక్షావాళ్లను బాగా ఆకర్షించిందన్నారు. మీరు ఆరెండు వర్గాల్లో వారు కారన్నమాట.

డి. బాలకృష్ణారెడ్డి నెల్లూరు

ప్ర: నేను, నా స్నేహితుడు విడవపారం చదువుతున్నాం. మాకు స్టుడియోలో చేరాలనివుంది. ఉద్యోగం దొరుకుతుందా?

జ: పనివాళ్ళు, పనికొర్కెలు. చదువు పూర్తి చేసుకొండిముందు మీరు పెద్దయ్యేక ఆలోచించండి. ఏమో మీరూ గొప్పనటులు కావచ్చుగా!

సి. మిత్ర నిడిగుంటపాలెం

ప్ర: శ్రీ నాగేశ్వరరావు శాసనసభకు నిలబడితే రామారావు నాగేశ్వరరావుతో పోటీచేస్తారు?

జ: మొదటిది జరిగినా జరక్కపోయినా, రెండవపోటీ ఎప్పుడూ వున్నదే. శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి పోటీ లేదా? అంతే.

—

పంచాంగం

జులై 30 తేది పైగా ఆగస్టు 16 తేది లోగా, పుబాచలన, పురశ్చుక్ర. ఇట్టి రేశ లేదవృష్టి యుండును.

ఆశ్రేషకార్తె

ఆగస్టు 3 తేది పగలు 10–30 లకు ఆశ్రేషకార్తె ప్రవేశం, వృష్టి ప్రదం.

జులై తిథులు

30 శని	త్రయోదశి	మ. 11–48 గం. వ
31 ఆది	చతుర్దశి	మ. 12–24 గం. వ

ఆగస్టు తిథులు

1 సోమ	పూర్ణిమ	మ. 1–28 గం. వ
2 మంగళ	బ.పాడ్యమి	మ. 2–58 గం. వ
3 బుధ	విదియ	సా. 4–32 గం. వ
4 గురు	తదియ	సా. 6–19 గం. వ
5 శుక్ర	చవితి	రా. 8–06 గం. వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.



(5 వ పేజీ తరువాయి)

రూపాయల్లో జూలై ఆఖరుకు 1 లక్షా 95 వేలు వసూలైంది. అంటే నూటికి 92 వంతులు.

ఈ 15 గ్రామాల్లో 7 గ్రామాలు—బోగోలు, బిట్రగుంట, తాళ్ళూరు, గౌరవరం, కోవూరుపల్లి, శిద్దవరపు వెంకటేశపాళెం, ఉమామహేశ్వరపురంలలో శిస్తు బాకీ పూర్తిగా వసూలుకాబడి చేబాకీ అయింది. ఈ గ్రామాధికార్లకు మొన్న జమాబందిలో కలెక్టరు రెడ్ ఎం త్రీ యిచ్చారు. ఈ శిస్తువసూళ్లలో యెక్కువ శ్రద్ధవహించి ముఖ్యకారకులైన రివెన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ దువ్వూరు బాలకృష్ణారెడ్డి అభినందనీయుడు. రైతులను నొప్పించకుండా అసాధారణమైన లౌకికంతో వ్యవహరించారు. —కె. గోపాలరెడ్డి

కందుకూరు ఎల్. ఎం. బి.

కందుకూరు భూమితనఖా బ్యాంకుకు ఈ క్రిందివారు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు—

బి. పట్టాభిరామస్వామిచౌదరి, గరికపాటి సీతారామయ్య, మిట్టపల్లి రాధాకృష్ణయ్య, దాగంటి రోశయ్యనాయుడు, గుర్రం చెంచయ్య, కామినేని బాలరామయ్య చౌదరి, పూనూరు వెంకారెడ్డి, పిన్నంరాజు నరసింహరావు.

వీరిలో శ్రీ పట్టాభి అధ్యక్షుడుగా, శ్రీ సీతారామయ్య కార్యదర్శిగా, శ్రీ రాధాకృష్ణయ్య కోశాధికారిగా ఎన్నుకోబడినారు.

రాపూరు బియ్యం

రాపూరులో బియ్యం కొరతనుగూర్చి, దొంగరవాణానుగూర్చి ఇదివరకొకసారి వ్రాశాను. అప్పటికి ఇప్పటికి పరిస్థితిలో మార్పేమీలేదు.

ప్రతిరోజూ కడపజిల్లాకు 50 బస్తాల బియ్యం దొంగదాటుగా పోతూనేవున్నవి. టవునులోని రెండు రేషను షాపులకు పదిరోజులకు వందబస్తాల బియ్యంవస్తే, అవి మూడుదినాలకే అయిపోతున్నవి. రేషను షాపులలో కిలో 83 పైసలకు దొరికితే; అక్కడ అయిపోయినవన్న తర్వాత, రూ 1-25 లు పెడితే ఎన్ని కిలోలైనా దొరుకుతవి. బ్లాకుమార్కెట్‌కు మాత్రం ఎక్కడనుండి వస్తున్నవో ఆశ్చర్యం. రూ 1-25 లు పెట్టి కిలో బియ్యం కొని తినాలంటే పేద మధ్యతరగతి ప్రజలకు సాధ్యమయ్యేవనా? దస్తున్నారంటే నమ్మండి.

జిల్లా అధికార్లు మా బియ్యం సరఫరా, పంపకం మున్నగు విషయాలను పరిశీలించి, దొంగరవాణాను అరికట్టి, మాకు కొరతలేకుండా చేయవలసిందిగా కోరుతున్నాము. —గ్రామస్తుడు.

ముంగమూరు పంచాయతీ

పంచాయతీ చెరువులో చేపలు వేలం వేస్తే ఇదివరకు రూ 100 లు మాత్రం వచ్చేది. ఈ సంవత్సరం మా పంచాయతీ అధ్యక్షుడు సమితి-మత్స్యశాఖాధికార్ల ప్రోత్సాహంతో క్రొత్తరకం చేపపిల్లలను చెరువులోవేసి పెంచగా, రూ 1810 లు వచ్చింది. ప్రతిపంచాయతీ ఈ విధంగా తన ఆదాయాన్ని ఎంతగానో పెంచుకోవచ్చు.

పంచాయతీ ఆదాయాన్ని పెంచిన మా అధ్యక్షుణ్ణి అభినందిస్తున్నాను. —గ్రామస్తుడు.

కోవూరు పిర్యాదు

శనగపప్పు కొల్లశేర్లలో, బిల్లు కిలోలలో వున్నందువల్ల, కిలోకు 50-60 గ్రాముల నష్టం ఏర్పడుతున్నదని ఒక కొనుగోలుదారు పిర్యాదు. తిరిపాలుశెట్టిగారూ! కొల్త, బిల్లు ఒకేవిధంగావుంటే సరిపోదా!

ఈ కిలోల తికమకతో చాలామంది నష్టపోతున్నట్లేవుంది.

తూర్పుకంభంపాడు

హైస్కూలు ఎస్. పి. ఎల్.గా కొమ్మినేనిలక్ష్మయ్యనాయుడు;ఎ.ఎస్.పి.ఎల్.గా తలపనేని సుందరరామయ్యనాయుడు;సారస్వత సంఘ కార్యదర్శిగా కె. బి. రాజరత్నం; గేమ్సు జనరల్ కెప్టెనుగా కె. ఎల్. నాయుడు ఎన్నుకోబడినారు. హెడ్మాష్టరు శ్రీ బి గోపాలరెడ్డి ఈఎన్నికలను పోటీలేకుండా నిర్వహించారు.

చిరికూరపాడు హరికథ

శ్రీ బి. గి. రమణాచార్యులుగారు "శ్రీకృష్ణ తులాభారం" హరికథ చెప్పారు. తానే హార్మోనియం వాయించుకుంటూ, అభినయిస్తూ, కథ చెప్పడం శ్రోతలను అత్యంతంగా ఆకర్షించింది. ఆ మూడుగంటలసేపు హరికథ విన్నట్లులేదు, నాటకం చూచినట్లుండినది. శ్రీ రమణాచార్యులుగారి ప్రతిభ కొనియాడదగినది. గ్రామస్థులకు ఈ అవకాశం కల్గించిన శ్రీ బి. బి. సుబ్రహ్మణ్యంగారికి మా ధన్యవాదములు. —ఒక శ్రోత

కె. బిట్రగుంట పంచాయతీ

పాత పంచాయతీ అధ్యక్షుడు చేయవలసిన రోడ్డుబ్రిడ్జి, అరుగు నిర్మాణం ఈనాటికీ పూర్తికాలేదు. బ్రిడ్జికోసం రెండు నెలలనాడు గుంటలు త్రవ్వి, అందులోపడి ఒక బాలుడుకూడా ప్రాణాలు కోల్పోయాడు. రాళ్ళుగుట్టలు,మట్టిదిబ్బలు అట్లనే వున్నవి. అరుగు నిర్మాణం గతి కూడా ఇంతే. వానాకాలం వస్తున్నది. బ్రిడ్జి నిర్మాణం పూర్తిగాకుంటే, గ్రామానికి దారివుండదు. పంచాయతీ తోపులను బహిరంగ వేలంద్వారా అమ్మితే పంచాయతీకి ఎంతో ఆదాయం వస్తుంది. బంధువులకు, స్నేహితులకు ఇచ్చుకుంటే వారికి లాభం కలుగవచ్చు, ఇచ్చినవారికి మొగమోటం ఏర్పడవచ్చు. కాని గ్రామానికి మాత్రం నష్టం. క్రొత్త అధ్యక్షుడొచ్చి రెండేళ్ళయితే వీటిలో ఏ ఒక్కపనీ కాకపోవడం శోచనీయం. పంచాయతీ వున్నతాధికార్లయినా కాస్త విచారించడం అవసరం. —గ్రామస్తుడు

చెన్నూరు నాటకపోటీలు

గూడూరు తాలూకా చెన్నూరు కళానికేతనవారు తాలూకా స్థాయిలో నాటక పోటీలు నిర్వహించారు.

బహుమతి పొందినవారు వీరు:—

ఉత్తమ నాటిక: ప్రథమబహుమతి గూడూరువారి 'చీకటి తెరలు'; ద్వితీయ బహుమతి చెన్నూరు వీరభద్ర ఆర్ట్ థియేటర్సువారి 'దిష్టిబొమ్మలు'.

ఉత్తమనటుడు: చీకటి తెరలలోని చంద్రయ్య-శ్రీ నార్ల నాగయ్య; ఉత్తమ హాస్యనటుడు: దిష్టిబొమ్మలలో న్యాయపతి-వై. శ్రీనివాసులురెడ్డి; ఉత్తమ నటి: చీకటి తెరల నటి కుమారి ఇంద్రాణి (నెల్లూరు).

విజేతలకు సర్పంచ్ శ్రీ చేవూరు రాఘవరెడ్డిగారు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా శ్రీయుతులు కొండేటి సుబ్రహ్మణ్యం, ఎ. భువనేశ్వరరావు, జి. పెంచలయ్యగారలు వ్యవహరించారు. ఈ సందర్భంలో శ్రీ కొండేటి ప్రదర్శనాలలోని లోటుపాట్లను యెత్తిచూపుతూ, వాటిని ఎలా సవరించుకోవాలో సూచిస్తూ వుపన్యసించారు. కార్యదర్శి శ్రీ చదలవాడ రామమూర్తి ధన్యవాదములతో కార్యక్రమం పరిసమాప్తమైంది. —సి. వి. శేషయ్య.

సూళ్లూరుపేట వార్తలు

సంకరజాతి సజ్జ, జొన్న, తైచుంగ్ నేటివ్-1 సాగు పద్ధతులలో గ్రామసేవకులకై బి. డి. ఓ. శ్రీ రంగాచారిగారు ఒక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఎం. నరసింహరావుగారు మాట్లాడుతూ గత పంటకాలంలో సూళ్లూరుపేట తాలూకాలో 7½ ఎకరాలు సంకరజొన్నలు, 8 ఎకరాలలో మాత్రం తైచుంగ్ సాగు చేయడం జరిగిందని చెప్తూ, ఈ పంట కాలంలో ఆ విస్తీర్ణాన్ని పెంచవలసిందిగా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. రసాయనిక ఎరువుల కొరతకు మార్గం పచ్చిఆకు ఎరువులేనని వుపాయం చెప్పారు. —మా. వి.

మల్లాం ప్రారంభోత్సవాలు

హైస్కూలు ఎస్.ఎస్.ఎల్.సి. క్లాసుకు, సారస్వత సంఘానికి, విద్యార్థి సంఘానికి- 22 తేది జ్యోతి వెలిగించి, టెంకాయ కొట్టుటద్వారా ప్రారంభోత్సవం జరిపారు గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి. వూరికి, స్కూలుకు కీర్తి తేవలసిందిగా ఈ స్కూలులో ప్రథమంగా స్కూల్‌ఫైనల్ పరీక్షకు పోబోతున్న విద్యార్థులను శ్రీ కుమారస్వామిరెడ్డి ప్రత్యేకంగా కోరారు. సర్పంచ్ శ్రీ దువ్వూరు హనుమంతరెడ్డి సభకు అధ్యక్షతవహిస్తూ, మల్లాంకు శ్రీ కుమారస్వామిరెడ్డి చేస్తున్న సేవలను శ్లాఘించారు. హెడ్మాష్టరు శ్రీ ఆర్. బి. జి. కృష్ణమూర్తి అహూతులకు స్వాగతం చెప్పగా, ఉపాధ్యాయుడు శ్రీ కె. సి సుబ్బయ్య వుపన్యసించగా; విద్యార్థులు బి. వరంధామరెడ్డి, ఎస్. సుబ్బారెడ్డి వందన సమర్పణం చేశారు. ఉపాధ్యాయసంఘం అల్పాహారవిందు చేసింది. —ఓ. బి.

అనుమసముద్రంపేట

పంచాయతీ ధన దుర్వినియోగాన్నిగూర్చి పత్రాలుగారు చేసిన ఆరోపణలు అసత్యమని, స్వార్థప్రేరితమని పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ చిన్నాబత్తిన వెంకటసుబ్బయ్యగారు వ్రాస్తున్నారు.

ఈ ఆరోపణ సత్యాసత్యాలను తేల్చవలసింది పత్రికా ప్రకటనలుకాదు; పంచాయతీశాఖ. వారేపైనా విచారించి యథార్థం తెలుస్తారో లేదో చూడాలి.

జి. ప. ఉపాధ్యాయ సంఘ సమావేశం

(3 వ పేజీ తరువాయి)

గత సంవత్సరంనుంచి యీ రకంగా చేస్తున్నారక్కడ. ఇప్పటివరకు యీ ఫండ్‌కు 20 వేలదాక జమ అయినట్లున్నది. దీనిమీద సంవత్సరానికి వడ్డీ వెయ్యి రూపాయలదాక వస్తుంది.

గత సంవత్సరాంతంలో ఒక అధ్యాపకుడు గుండెజబ్బుతో హఠాత్తుగా మరణించారు. ఆయనకుటుంబానికి ఏ ఆధారమూ లేకుండాపోయింది. అప్పుడు ఆ టీచర్సు వెల్‌ఫేర్‌ఫండునుంచి నెలకు రూ 200 లు చొప్పున ఆయనకుటుంబానికియిస్తున్నారు. ఆయనపిల్లలు యెదిగినచ్చేవరకు అంటే వచ్చే పదిసంవత్సరాలదాక యీ రెండు వందలరూపాయలచొప్పున యివ్వాలని తాటోలు తీర్మానించుకున్నట్లున్నారు. 1970 సంవత్సరాంతానికల్లా ఈ టీచర్సు వెల్‌ఫేర్‌ఫండులో లక్షరూపాయల నిధి ఏర్పడుతుందని వారి విశ్వాసం. అప్పుడు ఈ లక్షరూపాయల నిధిమీద సంవత్సరానికి 6 వేలరూపాయలు వడ్డీవస్తుంది. ఈడబ్బుతో వారేంచేసుకోకూడదు? వారి సంక్షేమానికి సంబంధించి ఎన్నిపనులు, ఎన్నికార్యక్రమాల చేసుకోకూడదు? ఈ విధంగానే తమ [illegible] తామే అధ్యాపకులు రిటైరైనప్పుడు పెన్షను సౌకర్యం వంటిది కూడా యిందులోనుంచే కల్గించేవిషయమై ఒక ఇన్సూరెన్సు సంస్థతో సంప్రతింపులు జరుపుతున్నారు. ఇట్లా అక్కడవారు తమకైతాము ఎవర్నీ దేబిరించనక్కరలేకుండానే తమ సమష్టిసంక్షేమపథకాలను రచించుకొంటున్నారు. ఎంత ఆదర్శంగా వున్నదో చూడండి!

జిల్లాపరిషత్‌లో యిప్పుడు 2 వేలకుమించి వుపాధ్యాయులున్నారు. తమ జీతాల్లోంచి తలా అర్ధరూపాయచొప్పున వేసుకొని ఈ రకంగా ఒకఫండ్ యేర్పరచుకుంటే నెలకు వెయ్యిరూపాయలు, సంవత్సరానికి 12 వేలు, పదిసంవత్సరాలకు వడ్డీతోకలిపి లక్షాయాభైవేలు వస్తుంది. ఇట్లా శాశ్వతంగా జరిగిపోతుండేటట్లు ఏర్పాటుచేసుకుంటే కొన్ని లక్షలరూపాయలు కూడుతుంది. దానితోఎన్నిపనులైనా చేసుకోవచ్చు, ఎన్నికార్యక్రమాలైనా నిర్వహించుకోవచ్చు. ఒకర్నిఅడక్కుండా, ఒకరికే ఇంత పారేసే స్థితిలో వుండవచ్చు. ఒకర్ని దేబిరించనక్కరలేకుండా దశాఇంచేస్థాయికి చేరుకోవచ్చు. ఇప్పుడు తాము యెదుర్కొనే సమస్యలను యెన్నిటినో పరిష్కరించుకోవచ్చును. జిల్లా పరిషత్ వుపాధ్యాయులు మాత్రం యిట్లా ఎందుకు చేయకూడదు? ఊరికే సంఘాలని, సమావేశాలని సందడిచేసి అది కావాలని, ఇది కావాలని తీర్మానాలు చేసుకొని తర్వాత కొండూరుజంగాల్లాగా యెవరిపాటికివారు సర్దుకొని పోయేదానికన్నా యిట్లా తమ సమష్టి ప్రయోజనానికి తాముగానే వొక స్పష్టమైన కార్యక్రమాన్ని ఎందుకు చేపట్టకూడదు? యిట్లాంటివి తమకైతాము చేసుకున్నప్పుడేవుపాధ్యాయవృత్తిగౌరవప్రదంగా వుంటుంది, ఆదర్శవంతంగాను వుంటుంది. ఈ రోజుల్లో తీర్మానాల మంత్రాలకు చింతకాయలు రాలవు.

> "ఉసురోమని మనుషులుంటే
> దేశమేగతి బాగుపడునోయి?
> వట్టిగొప్పలు చెప్పకోకోయి;
> పూనియేదైనాను వొక మేల్
> కూర్చి జనులకు చూపవోయి!"

అన్నాడు ఒక మహాకవి.

కొత్తగా ఎన్నికైన టీచర్సు కార్యవర్గంవారు యీ విషయంలో గట్టికృషి చేయగలరని విశ్వసిస్తున్నాము. శ్రీ సి. రామస్వామిరావు అధ్యక్షులుగాను, శ్రీ కె. రాధాకృష్ణారెడ్డి వుపాధ్యక్షులుగాను, సి.బి. కృష్ణారావుగారు కార్యదర్శిగాను, శ్రీ సి. శ్రీరామమూర్తి కోశాధికారిగాను, శ్రీ ఆర్. సత్యనారాయణ సహాయ కార్యదర్శిగాను కొత్తగా ఎన్నికయ్యారు.

ఈ సమావేశంలో మొత్తం 26 తీర్మానాలు ఆమోదించారు. అన్నీ వుపాధ్యాయ సమస్యలకు సంబంధించిన తీర్మానాలే. లీవ్ రూల్సుకు, ప్రావిడెంట్‌ఫండ్ ఏర్పాటుకు సంబంధించి, యింకా సర్వీస్ రెగ్యులరైజేషనుకు సంబంధించి అనేక తీర్మానాలు గావింపబడ్డాయి. టీచర్లకు నెల్లూరులో ఇండ్ల స్థలాలు మంజూరుచేయాలనీ, వచ్చే అగస్టులోగానేమంజూరుచేస్తే సెప్టెంబరు 5 తేది వుపాధ్యాయదినంనాటికి ఆరోజు శంకుస్థాపన చేయించవచ్చుననీ, యీ కాలనీకి 'రాధాకృష్ణనగర్' అని నామకరణం చేయాలని కలెక్టరును కోరుతూ మరొక తీర్మానం గావించబడింది.

1964 మే లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో టీచర్లుచేసిన యెన్నికల డ్యూటీ పీరియడ్ యింకా అనందిగ్ధంగా వుంచడం భావ్యంకాదని, ఆకాలాన్ని తమ సెలవు లెక్కకు జమచేయాలని మరో తీర్మానం.

బ్యాంకు రేటుతో సమానంగా తమ ప్రావిడెంట్‌ఫండ్ మొత్తానికి వడ్డీరేటు చెల్లించాలనికోరుతూ మరో తీర్మానం. ఇవన్నీసబబైన తీర్మానాలే. బాధ్యంలేకుండా వీటన్నిటినీ ఆమోదించి ప్రభుత్వం తగు వుత్తర్వులు చేయగలదనే ఆశిద్దాం.

ఈ సందర్భంలోనే అత్యధిక శాతం పరీక్షాఫలితాలు సాధించిన స్కూలు హెడ్మాష్టర్లను, అత్యధిక మార్కులతో వుత్తీర్ణులైన విద్యార్థులను కలెక్టరు మురళీధరరావుగారు సన్మానించారు. 6 వేలరూపాయల నిధిని ఫిక్సెడ్ డిపాజిట్‌లోవుంచి దానిమీదవచ్చే వడ్డీ యీ సన్మాన కార్యక్రమాలకు వినియోగింపబడుతుందని కలెక్టరు చెప్పారు. చాలమంచి ఆలోచన.

నాయిస్ న్యూసెన్స్

(3 వ పేజీ తరువాయి)

లోనే వున్నట్లులేదా? ఈ అనాగరికమైన నాయిస్ న్యూసెన్సును అరికట్టే అధికారి అంతకంటేలేదా?

ఈ రకమయిన "ఆర్కెస్ట్రా సహిత నాయిస్ న్యూసెన్సు" ఇంకే నగరంలోను వున్నట్లులేదు, వొక్క మన నెల్లూరులో మినహా. ఇట్లా యీ బండ్లు రోజూ నగరవీధుల్లో తిరుగుతూ మైకుల్లో గోలచేయడానికి మునిసిపాలిటీవారుగానీ, లేక పోలీస్‌వారుగాని అనుమతించి వున్నారా? అట్లా అనుమతించివుంటే ఆ అనుమతిని రద్దుచేసి నగరవాసులకు నాయిస్ న్యూసెన్సు నుండి రక్షణ కల్పించడం అవసరం.

నెల్లూరు నడిరోడ్డుమీద ఫలానా మోటారువారు అదేపనిగా శబ్దంచేస్తూ వెళ్ళినందువల్ల నా ఏకాంతతకు భంగం కలిగిందనిగాని, రైలుబండి అదేపనిగా పెద్దకూతవేస్తూ 'గీ' పెడ్తూ పోయినందువల్ల మాయింట్లో పిల్లలు జడుసుకొని మంచంపట్టారనిగానిపిర్యాదులుచేసుకుంటే వాటిని విచారించేవాళ్లు వుండరు, నిజమే. కాని యిట్లా రోజూ బండ్లు కట్టుకొని మైకుల్లో గోలచేస్తూ వెళ్తుంటే ఈ అనాగరికమైన విధానానికి స్వస్తిచెప్పించడం కోరితే పట్టించుకొనే అధికారులు లేకుంటే ఎట్లా?

ఈ నాయిస్‌పట్ల నాగరికమైన నగరాల్లో జరుగుతున్న ఆందోళనలు చూడండి: అమెరికాలోని వొక నగరంలో వొక మిలిటరీ విమానం మరీ తక్కువ ఎత్తులో, అంటే తన పొలంలోని యింటికి 70 అడుగుల ఎత్తున వెళ్ళినందువల్ల ఆ శబ్దానికి ఆపొలం యింటిలోవుండిన కోళ్ళు బెల్లా చెదరైపోయి ప్రహరీ గోడలకు గుద్దుకొంచచ్చాయి కనుక, తనకు 375 డాలర్లు నష్టపరిహారం కట్టిమ్మని ఆ రైతు కోర్టులో కేసుపెడ్తే ఆ కోర్టువారు విచారించి ఆ ప్రభుత్వ విమానసంస్థవారు ఆ రైతుకు ఆ డబ్బు చెల్లించి తీరాలని తీర్పు చెప్పారు. ఇట్లా ప్రబలిపోతున్న 'నాయిస్' పట్ల నగరజీవితంలో యేర్పడుతున్న ఆధునికమైన అవగాహన అటువంటిది.

ఆమధ్య 'హిందూ' పత్రిక కూడా సంపాదకీయం వ్రాస్తూ 'నాయిస్ న్యూసెన్సు'ను గూర్చి యీ నాలుగు మాటలు వ్రాసింది: "The noise which comes to the citizen through the loudspeakers over the air gets in the way of his thoughts, persues him in his avocations and, if he is ill and in need of quiet can offset a lot of painfully built-up progress. He has a right to the even enjoyment of life and this thing interferes with it. Noise can hurt as much in its way, as a physical blow... ...".

ఈ మాటలను మన అధికారులు దృష్టిలో వుంచుకొని ఈ నాయిస్ న్యూసెన్సును అరికట్టే ఆలోచనలు చేయలేరా? నెల్లూరులో అనాగరికంగా సాగిపోతున్న యీ సినిమాబళ్ళ నాయిస్ న్యూసెన్సును తగ్గించలేరా? శబ్దం చేయకుండా పూటకో రోడ్డుమ్మట సినిమాబొమ్మల్ని ప్రదర్శిస్తూ కొంటూ పోవచ్చుంటే సావరికి ఆమేరకు అంతగా వుండదు.

శివారెడ్డి పద్యాలు

కన్నెమనసులు

కన్నెమనసులందు చిన్నదెవ్వరొగాని
కొమ్మపైనయెక్కి కూర్చునుండి,
పడితెకాలుజారి పచ్చడైపోతావు
చెయ్యిబట్టుకుంట చెట్టుదిగవె.

ఇందిరాగాంధి

వియ్యత్నా అమెరికాలకు
కయ్యమువాళ్ళతొ చూస్తు కరగావుంటె
పొయ్యేది, ఇందిరమలోయి
చెయ్యిగలిపె,తానునన్నుదిందులుద్రొక్కెన్.

కోరవచ్చు మనము క్రొత్తసంబంధమ్ము
చెయ్యవచ్చు పొత్తు చెడ్డగాదు
పాతచుట్టములతొ పగదెచ్చుకోరాదు
రెచ్చగొట్టరాదు రచ్చకీడ్చి.

మధ్య ఇండియాకు మనకెందుకొచ్చింది
యింతదురద? తల్లి ఇందిరమ్మ!
వయిన్నకిందబడ్డ వరవాల నరిబంట్లు
వాళ్ళువాళ్ళు పీడవద్దుమనకు!

కమ్యునిస్టు చైన కాల్దువ్వి అమధ్య
దండయాత్రజేస్తె యిండియాపై
అమెరికన్లువచ్చి అండగానిల్చారు
పరువునిలిపినారు ప్రాకులాడి!

కష్టకాలమొస్తె కనిపెట్టివుంటుంది,
అదుకుంటదొచ్చి ఆపదొస్తే,
యిండియాకు గొప్పయిలువేల్పు కల్పభూ
రుహము దీనికెదె రుజువులక్ష!

పాకిస్తాను మనకు పగదాయె యీనాడు,
కాదుమనకు చైనకందగాదు,
మూడుగుంటె సంక్షుభిత్పటగుంటుంది
గిల్లి అమెరికాను గిచ్చిలేవు!

నెల్లూరు అప్పడం

అప్పడమ్ము వొకటి యైదుపైసాలంట
మిద్దెమీదమిద్దె పెద్దహోట్లు!
ఆశకైనకొంత హద్దుపద్దుండాలె
అందగించబోదు అతికి బోతె!

నాటుపురమువాళ్ళ, నావంటిపిచ్చోళ్ళ
క్రొత్తనిచ్చగాళ్ళ కొనురుతారు,
అందువలనధరలు ముందువద్దివాని
చీలగొట్టి గోడకేలగట్టు!

కోవూరు అభ్యర్థి

అన్నలార! మీరువిన్నార యీవార్త?
సుత్తికత్తివాల సుందరయ్య
క్రొత్తఎన్నికల్లో కోవూరుఅభ్యర్థి!
చిత్రమైనన్యాయ! చెడ్డగ్యాను!

వకటిరెండుసార్లు వచ్చారుకోవూర్లొ
నిలిచిపోటిజేసి నెగ్గినారు
అంతవఱకెధాన్ను, యింకలాభంలేదు
సుందరన్న! వేరుచోటనిలువు!

హెల్తుదెబ్బతింది ఎందుకొచ్చినబాధ?
తతవతదవ, యింకతవ్యకోని
రాజకీయములకు రాజినామాగోకి
కృష్ణ! రామ! అనుకొ కుదురుగుండు!

ఆక్షేపణ–సమాధానము

ఒద్దరేలమీరుగడతారు కవిగారు?
ఒద్దరేసెవాళ్ళ కత్తెరోళ్ళు.
కత్తెరోళ్ళ కొద్దఒద్దరుగడతార?
నాయమనిషి! పిల్లనైతెదవ్వ!

—

ఈ వారం విశేషాలు

(2వ పేజీ తరువాయి)

తుంది. ప్రణాళికా రచనలోనే సమూలమైన మార్పు రావల్సివుంది. సూచనలు, ఆలోచనలు బాగానేవున్నాయి. కానీ వీటి అమలులో ఎంతో క్రమశిక్షణ, నిగ్రహం, కట్టు బాట్లు చూపాలగదా! అక్కడేగదా మన ప్రభుత్వాలు పప్పులో కాలువేస్తున్నది, రుగ్మతలను కల్గిస్తున్నది!

, , ,

మన ప్రతిపక్షాలన్నీ ఎవరికివారే యమునాతీరే అనే బాపతులో వున్నారు! అందరూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గద్దెదింపాలనే! అందుకు ఎవరిమార్గం వారిది! అందరూ ఏకమార్గాన, ఏకత్రాటిన నడవలేరు, ఏడుగురు రాజకుమారులు 7 త్రోవలుపట్టి 7 చేపలు తెచ్చుకున్న కథలో మాదిరిగా. పి. ఎస్. పి. వారు వచ్చే ఎన్నికల్లో మరీ మడిగట్టుకొని యే పార్టీ వారితోను కలియకూడదని నిర్ణయించుకున్నారు. ధైర్యవంతమైన నిర్ణయం కావచ్చుగాని లౌకికమనేది బొత్తిగాలేని నిర్ణయంగా కనపడుతుంది. ఇందుకు నిరసనగా ఆపార్టీ మనుడు శ్రీ హెచ్. వి. కామత్ పార్టీ కార్యవర్గానికి, పార్టీ పార్లమెంటరీబోర్డుకు రాజీనామానమర్పించేశారు. ఇట్లావున్నయి వాళ్ళ గొడవలు!

ఇక నం. సో. పా., ని. సో. పా., అతివాద క. పా., మితవాద క. పా., జనతా పరిషత్, ఫార్వర్డ్‌బ్లాక్ ఇత్యాదిగా వున్న నానావిధ పార్టీలవారంతా మొన్న ఢిల్లీలో కల్సి ఎన్నికల సర్దుబాట్లుచేసుకోవాలనుకున్నారు, అందుకు స్పష్టమైన కార్యక్రమమేదీ రూపొందించుకోలేక పోయారు. చూస్తాం యీ కలగూరగంప ఆతుకుల పోరాటం యెట్లా వుంటుందో?

, , ,

1964 జూన్ నుండి యిప్పటివరకు దేశంలో 66 రైల్వేప్రమాదాలు జరిగాయి. అంటే ప్రతి 11 రోజులకు వొక రైల్వే ప్రమాదమన్నమాట! సగటున రోజుకు 1 మనిషికంటే యింకా ఎక్కువ మరణాలట; రోజుకు యిద్దరకుగాయాలట. దూరారా రైల్వేవారు జనతా తగ్గింపుకు ఎంత ఘోరమైన ద్రోహం చేస్తున్నారో?

అనధికారికంగా తెలుస్తున్నదేమిటంటే యిప్పుడు తిరుగుతున్న లోకోమోటివ్‌లు, ర్యాక్‌లు, యితరరైల్వే యంత్రాల్లో 30 శాతందాకా బాగా పాతబడిపోయినవేనట! రైల్వే విస్తరణాభివృద్ధి పేరుతో నక్రమమైన 'మెయిన్‌టెనెన్స్' లేకపోవడం యీ ఘోరమైన రైల్వే ప్రమాదాలకు వొక ముఖ్యకారణం కావచ్చునని అలిండియా రైల్వేమెన్స్ సంఘంవారిమాట!

, , ,

రామరాజుగారు హాయిగా రష్యాలో తిరుగుతున్నారు మద్రాసు రాష్ట్రమంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్‌తో సహా! ప్రభుత్వంలోలేని రామరాజుకు ఈ రాజలాంఛనాలేంటీ అంటారు రాజాజీ.

, , ,

"బ్రాహ్మణులు సమాజాన్ని మోసంచేసే లక్షణాలను, సంకేతాలను విడనాడాలి" ఇది ద్రవిడ మున్నేత్రకజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామినాయకర్‌గారు చెప్పినవాక్యం. ఇది మదుర మునిసిపల్ హైస్కూలులో 4, 5 తరగతులవారికి వుండే తమిళ వ్యాకరణపుస్తకంలోని వాక్యం! చూడండి, ఎంత తుంటరిగావుందో పాఠ్యభాగం. ఆ పుస్తకంలోనేవున్న మరో వాక్యం: 'జయప్రకాశ్ నారాయణ్‌గారు ఇండియాకు కాబోయే ప్రధాన మంత్రి'. పాపం శమించుగాక! ఇట్లాంటి పాఠాలను పసితనంనుండే మన పిల్లల బుర్రలలోకి ఎక్కిస్తున్నారన్నమాట! ఎంత సలక్షణంగావున్నాయి మన పాఠశాలల్లోని పాఠ్యపుస్తకాలు!

, , ,

ఇంకా ప్రసవవేదన అనుభవిస్తున్న 4 వ ప్రణాళిక ముసాయిదా వచ్చే ఆగస్టు 20 తేదిన జాతీయఅభివృద్ధిమండలి ఆమోదాన్నిపొంది ఆ తర్వాత పార్లమెంటు ముందుకు వస్తుందని అశోకమెహతాగారి వువాచ!

, , ,

ఇనుము, ఉక్కు మంత్రిత్వశాఖలో కార్యదర్శిగా పనిచేసిన శ్రీ భూతలింగంగారిమీద పబ్లిక్ అకౌంట్సు కమిటీ కొన్ని తీవ్రమైన ఆరోపణలను చేసింది. విదేశమారక ద్రవ్యార్జనలో నష్టంరావడానికి బాధ్యులుగా పేర్కొంటూ ఆయన ప్రవర్తనవల్ల ఆరోపణలుచేస్తూ పబ్లిక్ అకౌంట్సు కమిటీవారు తమనివేదికలోతెల్పితే, దానిని మూలకునెట్టి విదేశాంగశాఖలో వొకపదవినిచ్చి ఆయనను బ్రస్సెల్స్‌కు పంపడం యేమి సబబని పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులు గొల్లుమన్నారు. దానిమీద ట రాజ్యసభాధ్యక్షులు శ్రీ జాకిర్ హుస్సేన్ కలుగజేసుకొని యీ వ్యవహారం తేలిందాకా ఆయనను యేపదవిలోను నియమించరాదని రూలింగ్ యివ్వడం జరిగింది. ప్రధానికూడా ఆ విషయాన్ని స్పష్టీకరించవల్సి వచ్చింది.

, , ,

కేంద్ర మాజీ వుపమంత్రి శ్రీ రామస్వామిగారు కాలధర్మం చెందారు.

—

కూనిరాగాలు

(3 వ పేజీతరువాయి)

త్సరంఅంతా ఎట్లనో గడిపారు. కొంతమంది అక్కడ, మరికొంతమంది ఇక్కడా, ఇంకా మరికొందరు నెల్లూరులోను కాపురాలుపెట్టి యెట్లనో చదువులు చెప్పారు. ఈ సంవత్సరంకూడా యిదే ఇబ్బందేనా? ఈ తిప్పట మేమెక్కడపడగలం? అని వీళ్లంతా బదిలీలుకోరుకొంటూ అర్జీలు పంపుకున్నారు.

రూపాయ డీ వాల్యుయేషనుకు శనగపప్పు ధరపెరగడానికి సంబంధం వుండకూడదు నిజానికి. కాని మనవ్యాపారస్తులు సామాన్యులా? ఆ రెంటికీ సంబంధాన్ని కల్గించారుమరి! అట్లనే విడవలూరులో కాలేజి వెలయడానికీ, ఆవూర్లో ఇళ్లబాడుగలు పెరగడానికి సంబంధం వుండకూడదుమరి. కాని మనగ్రామస్తులు సామాన్యులా? 'లెక్చరర్లట, లెక్చరర్లు. ఏం అయితే! వీళ్లు మనఇళ్లలో గిల్లోగాక యెక్కడవుంటారోచూస్తాం' అని అంచనాలువేసుకుని ఇళ్లబాడుగలు పెంచేసి కూర్చున్నారు. పశువులకొట్టాలు, ధాన్యంకొట్లు అద్దెగించేసి యివి బాడుగిళ్లు అని చెప్పి బాడుగలు 50, 60 రూపాయలు పలికిస్తున్నారు.

ఒకలెక్చరర్‌గారు మొన్నతనబాధ వెళ్ళబుచ్చుకొన్నాడు – "ఆవూర్లో నాకొక చిన్న కిస్కాయింటికి రు. 75 లు బాడుగిచ్చి వుంటున్నాను. నెల్లూరులో అట్లాంటి యిల్లు హాయిగామంటే 50కి వస్తుంది. ఇట్లావుంది అక్కడి గ్రామస్తుల ఆశ! ఇదే అదనుగా వారు దోచుకోవాలని చూస్తున్నారు. ఇల్లు వంటి దొకటి దొరికిందిగదా అని మరో దిలులేక మేము వాటిల్లో తలదాచుకొంటున్నాము. ఇదీ మాఅవస్థ"–అని తనగోడు వెళ్లబుచ్చుకొన్నాడు. గోడుపడే వాళ్ళమేగాని అర్చేవాళ్ళమూకాము, తీర్చేవాళ్లమూ కాముగదా మనం!

మనవూర్లో కాలేజి వచ్చింది యిన్నాళ్లకు. ఆ కాలేజికి తలావొక చేయివేసి మనం సైతం సాయపడదాం అనే దృష్టి ఆ గ్రామస్తుల్లో లేదుగదా! నర్‌పంచ్‌లు, గిర్‌పంచ్‌లు వుంటారుగాని వాళ్ళగొడవలు వాళ్ళవి పోనీ, ఒక పదిళ్ళు కాళీచేయించి ఎట్లనో యీ లెక్చరర్లకు సర్ది న్యాయమైన బాడుగ తీసుకోండాంఅనే బాధ్యగుణం ఎందరిలో వుంటుంది? ఈ పనులకు నాయకత్వం వహించే నాథులెక్కడ వుంటారు? అందుకే మనదేశం యిట్లా తగలబడి పోతున్నది.

లెక్చరర్ల పరిస్థితి అట్లావుంటే, పాపం స్టూడెంటు పిలకాయల అవస్థ అంతా యింతాకాదు. లెక్చరర్లకే యిళ్లు దొరక్కుంటే వీళ్ళకు రూము లెక్కడ దొరుకుతాయి? హాస్టలు వసతిలేదు గనుక వీళ్ళ అవస్థ వీళ్ళేపడాలి. పోనీ భోజనంపెట్టే హోటళ్ళయినా ఆవూర్లో వున్నాయాఅంటే అవీలేవు. పేరుకు కొన్ని అరానుహోటళ్లున్నాయికానీ అందులో మన స్టూడెంటు పిలకాయలు భోజనం చేసేంత స్టాండర్డు యెక్కడ వుంటుంది?

విడవలూరులో యిన్నిబాధలు, యితిబాధలున్నాయి. గూడూరు ప్రభుత్వ కాలేజిలో యే బాధ లూ లే వు; ఎందువల్లనంటే అక్కడ యేవసతులూలేవని డిగ్రీ కోర్సులే ప్రారంభింపలేదుగదా!

ఈ ప్రభుత్వ కాలేజీలకంటె వాకాడు కాలేజివారే ఎంతో కార్యశూరులతంగా కాలేజికి కావలసిన అన్నిహంగులూ, వసతులు ఏర్పరచుకోగలుగుతున్నారు. విద్యానగర్ పల్లెసీమ అయినా లెక్చరర్లకు క్వార్టర్సు నిర్మించారు, విద్యార్థులకు హాస్టల్సు కట్టారు, తరగతులకు మంచి గదులు నిర్మించుకొన్నారు. ఆదీపనిఅంటే! వాళ్లనుచూసైనా యీ ప్రభుత్వ కాలేజీలు తెలివితెచ్చుకొని వ్యవహరించేదెప్పుడు?

ఈసందర్భంలో దొడ్ల సుబ్బారెడ్డిగారి కృషి పేర్కొనదగినదికదా! ఆయన వూర్లో హైస్కూలు పెట్టించారు, బహు చక్కని కూరిశవనాలు నిర్మించియిచ్చారు, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యమూ కల్గించారు. ఇప్పుడు టీచర్లకు యిళ్లసౌకర్యం, క్వార్టర్సుకూడా కట్టించే యేర్పాటులో వున్నారట. నెల్లూరు వుమన్సు కాలేజికి స్థలాన్ని, భవనాన్ని సంపాదించారు; సుందరంగా నిర్మిస్తున్నారు. ఇట్లా ఎంతమంది సంస్థలపట్ల శ్రద్ధచూపి పెంచి పోషించగలుగుతారు? ఈ శ్రద్ధానక్తులు లేందే పూరకే కాలేజీలనీ, హైస్కూళ్లనీ ఆగంచేస్తే లాభమేమిటి?

రేపు కందుకూరు కొత్తకాలేజికి యీ ఈతిబాధలేవీ వుండవనే ఆశించవద్దా?

—

గుంటూరు సబ్ కోర్టులో

O. S. No. 54 of 1949. E. P. No. 206 of 1959.

కొల్లి సుబ్బమ్మ (died) వారసు అరుమళ్ళ పెదవెంకటరెడ్డి — డి. హో. కొల్లి వెంకటరెడ్డి (వరవ్) చినవెంకటరెడ్డి వగైరాలు —జెడ్జిమెంటుడెట్టర్సు.

గుంటూరు డి॥ గుంటూరు తాలూకా, నెక్కల్లు గ్రామము తాలూకు ప్రతివాదులకు సంపూర్ణ హక్కు భుక్తములు గల యీలము కావలసిన ఆస్తివివరము:-

(1) డి. నెం. 131 రు, రూ. 25-25 లు శిస్తు గల య 11-85 ట్లు మింజామలె య 2-96 సెంట్లులో య 1-48 సెంట్లు, నెం. 48 రు పట్టా డి॥ నెం. 132 రు, రూ. 22-94 లు శిస్తు గల య 10-75 సెంట్లు మింజామలె య 0-68 ట్లులో సగం య 0-34 ట్లు. వివరః:- రెండునెంబర్లు కలసి ఏకఖండంగా వున్నందున య 1-82 ట్లుకు హద్దులు:- [తూ] పోరంబోకు [ద] కొల్లి సుబ్బమ్మ [ప] కొల్లి తాతిరెడ్డి [వు] 1-వ జె. డెట్టరు. యీమధ్య య 1-82 సెంట్లు శేరీమెరక. డిక్రీహోల్డరు వాల్యు రూ. 400/- లు. కోర్టువారు నిర్ణయించిన ధర రూ. 2000/- లు.

(2) నెం. 640 రు పట్టా డి. నెం. 131 రు, రూ. 25-25 లు శిస్తుగల య 11-85 ట్లు మింజామలె య 2-96 సెంట్లులో సగం య 1-48 ట్లు, నెం. 48 రు పట్టా డి॥ నెం. 132 రు, రూ. 22-94 లు శిస్తుగల య 10-75 సెంట్లు మింజామలె య 0-68 ట్లులో సగం య 0-34 సెంట్లు. వివరః:- య 1-82 ట్లు ఏకఖండంగా వున్నందున హద్దులు:- [తూ] డొంక-పోరంబోకు [ద] కొల్లి సుబ్బారెడ్డి [ప] కరెకల రామవరెడ్డి [వు] అవ్వారు వెంకటేశ్వర్లు వగైరా. యీమధ్య య 1-82 ట్లు శేరీమెరక. డిక్రీహోల్డరువాల్యు రూ. 400/- లు. కోర్టువారు నిర్ణయించిన ధర రూ. 2000/- లు.

(3) నెం. 640 రు పట్టా డి. నెం. 131 రు, రూ. 25-25 లు శిస్తుగల య 11-85 ట్లు మింజామలె య 2-96 ట్లులో [తూ] డిక్రీహోల్డరు తాలూకు భూమి [ద] డొంక [ప] కొల్లి తాతిరెడ్డి [వు] కొల్లి సుబ్బారెడ్డి. యీమధ్య య 1-00 ట్లు శేరీమెరక. వాదికిమ్మతు రూ. 150/- లు.

గుంటూరు డి॥ తాడికొండ సబ్ డి॥ పెదపర్ల గ్రామములో:-

(1) డి॥ నెం. 180/1 రు, రూ. 18-1-0 లు శిస్తుగల య 9-64 ట్లు మింజామలె య 1-15 ట్లుకు హద్దులు:- [తూ] కొల్లి పెదవెంకటరెడ్డి [ద] బొబ్బా నాగిరెడ్డి [ప] గుదిబండ్ల కోటిరెడ్డి [వు] కొల్లి సుబ్బారెడ్డి. యీమధ్య య 1-15 సెంట్లు శేరీమెరక. డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 300/- లు. కోర్టువారు నిర్ణయించిన ధర రూ. 1300/- లు.

(2) డి॥ నెం. 180 రు, రూ. 18-1-0 లు శిస్తుగల య 9-64 ట్లు మింజామలె య 1-15 ట్లుకు హద్దులు:- [తూ] కొల్లి మంగమ్మ [ద] 1-వ జె. డెట్టర్ [ప] గుదిబండ్ల కోటిరెడ్డి [వు] అవ్వారు సుబ్బారాయుడు. యీమధ్య య 1-15 సెంట్లు శేరీమెరక. వాదికిమ్మతు రూ. 300/- లు. కోర్టువారు నిర్ణయించిన ధర రూ. 1300/- లు.

(3) డి॥ నెం. 27 రు, 2-వ వెటరు రూ. 8-30 లు శిస్తుగల య 4-36 సెంట్లు మింజామలె య 1-33 ట్లుకు హద్దులు:- [తూ] అక్కల వెంకటరెడ్డి [ద] ముప్పా కోటిరెడ్డి [ప] చల్లా బలమారెడ్డి [వు] కొల్లి చినరామిరెడ్డి. యీమధ్య య 1-33 ట్లు శేరీమెరక. వాది కిమ్మతు రూ. 300/- లు. కోర్టువారు నిర్ణయించిన ధర రూ. 1300/- లు.

పై తెలిపిన ఆస్తిని 8-8-66 తేదిన పై కోర్టువారి వలన పగలు 11 గంటలు లగాయతు యీలము జరుపబడును.

—కొమ్మారెడ్డి వెంకటరెడ్డి - డి. హో. అడ్వకేటు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipprajuvari Street Nellore (A. P.)